ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

Thirty Fourth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday the 30th September, 1969

The House met at Nine of the Clock
(Mr Speaker in the Chair)

RESOLUTION

re HOMAGE TO MAHATMA GANDHIJI

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి) —అధ్యక్షా, నేనీతీర్మానమును ప్రతిపాదిస్తున్నాను

మహాత్ముడు శాంతిదూత, భారతీయ స్వాతంత్ర్య సమరనేత, కర్మవీరుడు, రాజనీతి మర్మజ్ఞుడు, త్రికరణ సాధకుడు, మనోబలశాలి, పూర్ణపురుషుడు అయిన జాతి పిత పూజ్య బాపూజీకి శత జయంత్యుత్సవ శుభ సమయంలో ఆంధ్రప్రదేశ్ విధాన సభ వినమ్ర భావంతో జోహారులర్పిస్తున్నది

ఈమ, ప్రేమ, ఇంద్రియ నిగ్రహం అనే సాధనాలతో శత్రువులను మిత్రులుగా, దుండగులను సజ్జనులుగా, అజ్ఞులను విజ్ఞులుగా, మట్టిముద్దలను మహా వీరులుగా మార్చి, ఏకత్వసాధనకు అనేకత్వాన్ని రూపుమాపడంకాక అనేకత్వంలోనే ఏకత్వాన్ని సహితపరచి చూపిన బుద్ధభగవానుడు, క్రీస్తు మున్నగువారి పరంపరకు చెందిన మహాత్ముడు శ్రీ బాపూజీ.

అధికారాన్ని తృణీకరించి, సర్వదా దరిద్రనారాయణులమధ్య చలించుచు, వనఖాలీ మొదలగు కల్లోలిత ప్రాంతాలలో పాదయాత్రలద్వారా పర్యటించి, వికలమనస్కులైన జనానీకానికి మనశ్శాంతి, సాంత్వన కలిగించి, యుగ యుగాల భారతీయ సంస్కృతికి ప్రతిరూపమై, ప్రపంచానికి బోసినవ్వులలో విశ్వమానవ ప్రేమను పెదవిల్లిన శాంతిదూత శ్రీ బాపూజీ.

పరాధీన భారత దేశ స్వాతంత్ర్య వాయువుల కోసం ఉక్కిరి బిక్కిరి అవుతున్న తరుణంలో, భారతీయులు విదేశ సామ్రాజ్య శోషణ క్రింద నలిగి పోతున్న క్లిష్ట సమయంలో ముందంజవేసి, ప్రజానీకాన్ని సమ్మోహితంచేసి, ఏక ముఖంగా నడిపించిన భారతీయ స్వాతంత్ర్య సమరనేత శ్రీ బాపూజీ

వివిధ మతమతాంతరాల మధ్య సౌహార్దం కలిగించి, కులమత వర్గవైమన స్యాలను రూపుమాపడానికి నిరంతరం కృషి చల్పి, అందకోసమే ఆత్మార్పణం చేసిన కర్మవీరుడు శ్రీ బాపూజీ

రాజకీయాలకు, ఆధ్యాత్మిక తత్వాలకు సమన్వయం సాధించి, రామరాజ్య స్థాపనకై పాటుపడిన రాజనీతి మర్మజ్ఞుడు శ్రీ బాపూజీ

హిందూ జాతికి కళంకంగా పరిణమించిన అంటరానితనం నిర్మూలనకై అస్పృశ్యులనబడేవారిని హరిజనులుగా వెలయించి, తాను హరిజనవాడలలో నివసించి, ఆచరణద్వారా సాంఘిక సమైక్యతా ప్రబోధం కావించిన త్రికరణ సాధకుడు శ్రీ బాపూజీ.

హరిజనోద్ధరణతోపాటు యుగయుగాల నుండి సాంఘికముగా ఆర్థికముగా వైజ్ఞానికముగా ఉపేక్షింపబడి హీనస్థితిలో నున్న కోటానుకోట్ల బడుగు తరగతులంతా స్వయంపోషక శక్తి సంపాదించుకొని సమాజములో సమాన ప్రతిపత్తిగల మానవత్వ సమాజ నిర్మాణానికై నిస్వార్థంగా కృషిచేసిన పుణ్యమూర్తి శ్రీ బాపూజీ

సత్యం, అహింస అనే ఆయుధాలతో, ఖాదీ, కుటీర పరిశ్రమలు అనే సాధన సంపత్తితో అతిపూర్వం వరకు రవి అస్తమించని ఆంగ్ల సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న మనోబలశాలి శ్రీ బాపూజీ

చేపట్టిన ఉద్యమాన్ని విజయవంతం కావించి, దేశ స్వాతంత్ర్యాన్ని భారతీయులకు తానే ప్రసాదించిన పూర్ణ పురుషుడు శ్రీ బాపూజీ

శ్రీ బాపూజీ ఆశించినది కేవలం రాజకీయ స్వాతంత్ర్యంమాత్రమే కాదు. ఆయన లక్ష్యము శ్రేయోరాజ్య వ్యవస్థాపనము ఈ శ్రేయోరాజ్య వ్యవస్థాపనకై, దోషరహితమైన సర్వోదయాను ప్రాణిత పవనమాజావతరణమునకై అచంచల దీక్షతో కృషిచేస్తామని, ఆయన సందేశాలను ఆచరణద్వారా భావి తరాలవారికి అందజేస్తామని శత జయంత్యుత్సవ శుభ సమయంలో ఈ విధాన సభా సదస్సులు ప్రతిజ్ఞ తీసుకొంటున్నారు.

బాపూజీ పవిత్ర సంస్కృతి మన జీవంలో జీవమై సర్వదా ధర్మపథాన మనలను నడిపించునుగాక

Mr Speaker —Resolution moved.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అధ్యక్షా, ఈ తీర్మానంలో అన్ని విషయాలు మహాత్ముని దివ్యస్మృతి సందర్భంగా చెప్పబడ్డాయి మహాత్ముని గురించి నా

లాంటివాడు చెప్పి ఆయనకు న్యాయం చేకూర్చగలనని, అయన స్మృతికి న్యాయం చేకూర్చగలనని విశ్వాసం నాకు లేదు కాని మాలో కొంతమందికి ఆయనను దర్శించి ఆయన చెప్పే మాటలు ముఖాముఖిగా విని కొంతవరకు ఆయన చెప్పిన మాదిరిగా భారత దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనే పదవకాశం కలిగింది. గర్వపడుతున్నాం ఆ మహానీయుని కాలంలోనే మాకు కొంతవరకైనా ఆయనను చూచి ఆయన ప్రబోధాలను విని కొంతవరకైనా ఉత్తేజం కలిగించినందుకు గర్వపడుతున్నాం అన్ని విషయాలు సమగ్రంగా దేశంలో ఉన్న ప్రజలకు తెలుసు నేను ముఖ్యంగా మనం ఏదో యిటువంటి హోమేజిని మనం వే చేసి యిటువంటి జోహార్లు అర్పించి ఏదో రిప్లెక్టెడ్ గ్లోరీ సంపాదించుకోడానికి ఈ అవకాశం దొరికిందనుకోవడం పొరపాటు అవుతుంది మనం గత కొన్ని మాసాలుగా రాష్ట్రంలో అయితేనేం ఇటీవల అహమ్మదాబాదులోనైతెనేం యిటీవల యితరచోట్ల జరిగినటువంటి సంఘర్షణలను కనుక మనం చూసినట్లయితే మహాత్మా గాంధీ మనవాడేనా మన దేశంలో పుట్టి పెరిగి ఈ జాతిని ఉత్తేజపరిచినటువంటి మహానీయుడేనా అనేటటువంటి అనుమానం వస్తున్నది నిజంగా మహాత్మాగాంధీ పుట్టి వంద సంవత్సరాలైనదా, చనిపోయి వంద సంవత్సరాలయిందా అనే అనుమానం కూడా కలుగుతుందని మనవి చేస్తున్నాను నిజమే మహాత్మా గాంధీ ఆయన కాలంలోనే ఒక సోషల్ చేంజ్‌కు పదయితే సంఘంలో ఉన్నటువంటి దురలవాట్లకు గాని లేకపోతే సంఘంలో వున్నటువంటి అనేక రకాలుగా ఎకనామిక్‌గా, పొలిటికల్‌గా, సోషల్‌గా మార్పు రావాలని ఆయన కోరినాడు. అసలు ఏ యివా ఒక సంఘంలో ఒక టర్మాయిల్ అనేది వస్తే అది తప్పు అనేటటువంటివాడు కాడు అసలు నిజంగా ఆ టర్మాయిల్‌కు కొన్ని సార్లు ఆయనే ఆర్కిటెక్ట్ కాని ఏ టర్మాయిల్ అయినా ఏ సోషల్ చేంజ్ అయినా సంఘంలో రావలసిన దానికి వివిధముగా సాధించాలనేది ముఖ్యమైన విషయం సత్యాగ్రహం అనే ఆయుధాన్ని ఆయన నిర్మాణం చేసినాడు. ఇతరుల మనస్సులను మార్చి కాను కష్టించి, కాను శ్రమపడ లేకపోతే కానే కాదలకు గురి అయి యితరుల యొక్క మనస్సును మార్చే పద్ధతికి మనకు ప్రబోధం చేసారు కాని దురదృష్ట వశాత్తు అది తప్పు దారిని పట్టి వికృత స్వరూపం దాల్చి మహాత్మా గాంధి పేరు చెప్పుకొనడానికి మనకు అర్హత ఉందా లేదా అనే ప్రశ్నకు కావు యిస్తున్నది. అది విగ్గుపడవలసిన విషయం సర్, మహాత్మాగాంధి ఉపయోగించినటువంటి ఆయుధాలు సోషల్ చేంజ్ అయితేనేం, పొలిటికల్ చేంజ్ అయితేనేం, సంఘంలో మార్పులు అయితేనేం, దేనికయితేనేం, అటువంటివి ఇతర దేశాలు ఈ రోజులలో ఎక్కువగా నాటి యొక్క ప్రభావం వారికి కలిగి తద్వారానే శాంతియుతమైన మార్పులకు అవకాశం ఉంది తప్ప యింకో విధముగా లేదని వారు అనుకుంటున్నప్పుడు మనం మన దేశంలో మన జాతి పిత అనుకుంటూ మనకుపూజ్యుడు స్వాతంత్ర్య వాయువులను పీల్చే అవకాశం కల్పించిన పూజ్యుడు అని అనుకుంటూ యిటువంటి దురదృష్టకరమైనటువంటి పద్ధతులకు లోబడడం కొంచెం సిగ్గుగానే వుంది ఆధ్యక్షా. దేశంలో వివిధ మతాల మధ్య కమ్యూనల్ అమ్మిటీ ఉండాలని జీవితాంతం వరకు ప్రయత్నం చేసినారు, ఆఖరుకు దాని

కారణంగానే కూడా బలి అయిపోయినారు ఏదో ఇది కేవలం రెండు మతాల వారు వారియొక్క భావ సమైక్యంగా ఉండి నేషనల్ యింటిగ్రేషన్ అనేటటువంటి మాట కాదు, ఏదో శాశ్వతంగానే కాదు ముఖ్యంగా ఒక యూనివర్సల్ పవర్ ఉన్నది The source and fabric of all creations This deep and abiding faith that all religions lead to that same ultimate goal అందు నిమిటీవల అహ్మదాబాదులో జరిగినటువంటి దుర్ఘంఘటన చూస్తే నిజంగా చాలా కష్టపడవలసి వస్తున్నది సర్ దరిద్ర నారాయణ అనేటటువంటి కాన్సెప్ట్‌లో ఆయనను ఐడెంటిఫై చేసుకుని విత్ ది పూర్‌స్ట్ ఆఫ్ ది సొసైటీ ఆయన ఐడెంటిఫై చేసుకుని వారి మధ్యలో నివశించి నిజంగా ఈ దేశంలో బాధితులైనవారికి ఎంతో మనశ్శాంతిని కలిగించి, వారికి ఒక ఆశను కల్పించి ఎక్స్‌ప్లాయిటింగ్ క్లాస్ లొంతవరకైనా కళ్ళు తెరచి సంఘంలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి ఎంతో ప్రయత్నం చేసినారు సర్ పూజ్య మహాత్మా గాంధీగారి జీవిత చరిత్ర ఈ నాటికి కాదు, దేశం, ప్రపంచం ఎంతకాలం అయితే ఉంటుందో అంతకాలం వారి వాల్యూస్ పర్మనెంటుగా ఉండేటటువంటిది ఏదో శాశ్వతికంగా ఒక యుగానికి లేకపోతే ఒక సెంచరీకో యింకొక చానికో అన్వయించేటటువంటిది కాదు ఇది యుగయుగాలకు శ్రీరామ దూత అని మనవి చేస్తున్నాను ఇప్పుడే తీర్మానంలో పేర్కొనబడినట్లు ఏదయితే బుద్ధభగవానుడు, క్రీస్తు యిలాంటి వరంపరకు చెందిన మహనీయుడని ఎట్లా అయితే పేర్కొన్నా ఇది మనం యిప్పుడు జ్ఞాపకం పెట్టుకుని కొంతవరకైనా సాధ్యమైనంతవరకు మనం అంతా వుయ్ ఆర్ నాట్ యిన్‌ఫ్యాలిబిల్, సర్, మనం అనేక రకాలైన తప్పులు దుర్మార్గాలు చేస్తూనే ఉంటాము సంఘంలో, అయినప్పటికి ఆయిన మూలంగానైనా ఎరే అప్పుడప్పుడు మనకు కొంతవరకు మంచిదారిలో నడవడానికి మంచి అవకాశం కల్పించినది ఉంటే అంతకంటె ఎక్కువ మనం కోరగలిగింది ఏమీ లేదు అధ్యక్షా, ఆంధ్ర దేశానికి సంబంధించినంతవరకు నాకు తెలుసును మహాత్ముడు ఆంధ్ర ప్రజలను ఎంతో ఆదరంగా చూసేవాడు, ఎంతో ప్రేమించేవాడు ఆ విషయం నిజంగా చూసినటువంటి వారు చెప్పవలసినదే తప్ప నా లాంటివారు చెప్పడం కష్టం ఎందుకంటె రెండు మూడు అవకాశాలు మాత్రమే వాళ్ళు దొరికినాయి నాకు తెలుసును అధ్యక్షా, ఆంధ్ర దేశంలో ఎన్నో గ్రామాలకు అమహనీయుడు పోయివాడు బహుశా ఆయనపుట్టినట్టి గుజరాతురాష్ట్రంలో కూడా అన్ని గ్రామాలకు పోలేదంటే అతిశయోక్తికాదు నేను నిన్నఢిల్లీ వెళ్ళినప్పుడు గాంధీదర్శన్ ఏదయితే వీర్పాటు చేసినవారో అది చూసిరావడంతటస్థించింది. మన రాష్ట్రపతి ప్రభుత్వం తరపున పెట్టిన పెవిలియన్‌ను చూడడము తటస్థించినది. అక్కడ పెట్టిన ఆంధ్రజాతిని గురించి గాంధీజీ చెప్పిన మాటలు చదివితే ఒళ్ళు పులకరిస్తుంది అమితముగా వారు ఆంధ్రజాతిని ప్రేమించారు భారత స్వాతంత్ర్య పోరాటములో ఆంధ్రజాతి నిర్వహించిన పాత్రను వారు శ్లాఘించారు ఆంధ్ర జాతిపైన వారు పెట్టుకొన్న ఆశలు ప్రకారము ఆంధ్ర జాతి శక్తివంచన లేకుండా భారత స్వాతంత్ర్య పోరాటములో పాల్గొని కృషి సల్పారని మనవి చేస్తున్నాను 1920-21 ప్రాంతములో బెజవాడకు వారు

వచ్చారు లక్షలాది ప్రజలు ఎడ్లబండ్లు కట్టుకొని వారి దర్శనానికి రావడము జరిగినది ఆ తరువాత వారు అనేకసార్లు ఆంధ్ర దేశ పర్యటన చేయడము నాకు తెలుసు వారికి ఈనాడు మనము జోహార్లు అర్పించడమే కాకుండా వారి సలహాలను కొంతవరకైనా పాటించినట్లయితే దేశము పురోభివృద్ధి చెందటానికి, అందులోనూ వెనుకబడిన వర్గాలు హరిజనులు, గిరిజనులవంటి ఎక్స్‌ప్లాయిటెడ్ హ్యూమానిటీకి కొంతవరకైనా సేవ చేసినవారమవుతామని ఎనవిచేస్తూ ఈ తీర్మానమును సభయొక్క ఏకగ్రీవ ఆమోదానికి ప్రతిపాదిస్తున్నాను

శ్రీ జి లచ్చన్న (సోంపేట) —అధ్యక్షా, ఈ తీర్మానమును నేను మా పార్టీ తరపున హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను అంతర్జాతీయంగా వారు గొప్పవారు ఒక యుగపురుషుడుగా గుర్తింపబడిన సందర్భమును మనం ప్రక్కకళ్ళారా చూస్తున్నాము ఆయన గొప్పవారు కాదని చెప్పుకోడానికి చేసుచలసిన సందర్భముగా ఈనాడు గాంధీజీ శతజయంతి ఉత్సవాలు చేసుకొంటున్నామనే భావము వారికి లేదు గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు సూత్రాలను మానవజాతి యావత్తు సంస్మరించుకొని జాతి భవిష్యత్తును ఎంత వరకు ఆచరణలో పెట్టగలుగుతామనేది పరిశీలించుకొని కృతనిశ్చయంతో ఒకముందైనా మానవ సమాజ ఉద్ధరణకు మానవజాతి సృష్టి చేయాలనే సంకల్పముతోనే జాతీయ నాయకుని శతజయంతి ఉత్సవాలు ఏర్పాటు చేశారని నేను నమ్ముతున్నాను స్వాతంత్ర్యము వచ్చినతరువాత గత 22 సంవత్సరాలలో ఎన్నడూ జరగని అనేక అరాచక కృత్యాలు దేశమునలుమూలలలోనూ గాంధీజీ శతజయంతి సంవత్సరం జరగడము నిజంగా సందర్భములో తీరని కళంకమని మనవి చేస్తున్నాను గాంధీజీ ప్రేమాతిశయాలను గురించి సభానాయకులు చెప్పారు ఎవ్వరూ వర్ణించశక్యమునివి నాకు వున్న కొద్దిపాటి పరిచయమువల్ల వారు ఎంతటి ప్రేమమూర్తో, ఎంతటి ప్రేమశీలురాలపరుడో చెప్పగలను కర్తవ్య నిర్వహణలో క్రమశిక్షణతో వుండగలిగిన మనిషి మరొకరు వుండరేమో అని నా అభిప్రాయము మనకు స్వాతంత్ర్యము వచ్చే సందర్భములో ఏర్పడిన హిందు—మహమ్మదీయ సంఘర్షణలో నౌఖాళీలో జరిగిన రక్తపాతము సందర్భములో గాంధీజీ పాదయాత్ర సాగించి, మగించుకొని పూరి జగన్నాధానికి చేరారు అక్కడనుంచి నుంచి మద్రాసులో దక్షిణభారత హిందీ ప్రచారసభ మహాసభను ప్రారంభించడానికి గాను పూరినుంచి మద్రాసుకు వెడుతున్న సమయము నేను మా జిల్లా కాంగ్రెసు అధ్యక్షునిగా వుండే సందర్భము, ఆంధ్ర ప్రాంతపు కాంగ్రెస అధ్యక్షులైన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు, ప్రధాన కార్యదర్శి అయిన కళా వెంకటరావుగారు బరంపురము వచ్చి గాంధీజీని రిసీవ్ చేసుకొనడానికి ప్రతిబంధకము కలిగినందువల్ల ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస వారికి మీదు వెళ్ళి ఆంధ్ర కాంగ్రెసు తరపున స్వాగతము చెప్పాలని ఒక ఆదేశము పంపించిన దానిని పురస్కరించుకొని, నేను బరంపురం వెళ్ళి వారికి స్వాగతము చెప్పి ప్రయాణము చేస్తున్న సందర్భములో విశాఖపట్టణములో ఒక

విచిత్రమైన సంఘటన జరిగింది విశాఖపట్టణము ప్లాటుఫారమ్‌లో ఒక బహిరంగసభను ఏర్పాటుచేశారు అక్కడికు వచ్చిన లక్షలాది జనాన్ని నిర్వహించడము పోలీసులకు, కాంగ్రెసు కార్యకర్తలకు సాధ్యము కాకపోయి నందువల్ల సభ అయిపోయిన తరువాత బాపూజీని వేదికనుంచి రైలులోకి తీసుకొనిపెళ్లడానికి 15, 20 నిముషాలు పట్టినది మూకలు త్రోసుకులాడు కొంటూ, వారి పాదాలపైన పడుతూవుండడము, గాంధీజీ విసుగెత్తిపోవడము, ఎట్లాగో వారిని తీసుకొని వచ్చి రైలుపెట్టెలో కూర్చోపెట్టడము జరిగింది వారితో వున్న ప్యారేలాల్, డాక్టరు, యితరులకు కొనములో స్నేహితులు, బంధువులు వుండడము, వారి ఇంటివారు భోజనాలకు అంగీకరించి భోజనాలు చేసే సమయములో రైలు బయలుదేరు రైలుకు రాలేకపోవడము జరిగింది రైలు బయలుదేరకుండా వుంటే గాంధీజీ ఉద్రేకముతో డ్రైవరుదగ్గరకు వచ్చి కోచ్ గాడి సహా చల్తీ అని ఆడగడము, గాంధీజీ పైరవీలు సెక్రటరీ, డాక్టరు వారి గురించి చూస్తున్నామంటే వారితో వారికు నిమిత్తము లేదు ఎవరు సమయానికి రాకపోయినా బండి అగడానికి వీలులేదు, బండి కదవవలసినదే అని గర్జించి మాట్లాడడము నేను అంతవరకూ ఎప్పుడు ఎరగను బండిని స్టార్ట్ చేసి ప్రయాణము ముందుకు వెడుతున్నట్లు నటించి సింహాచలం నార్తుస్టేషనుదగ్గర తీసుకొనివచ్చి బండిని ఆపడము జరిగింది. సింహాచలం నార్తుస్టేషనువద్దర మరొక చిత్రమైన ఘటన జరిగింది సింహాచలం నార్తుస్టేషను 6 మైళ్ళ దూరములో వున్నది దూరముగా తీసుకొనివెళ్ళి బండిని ఆపేసరికి రైలువుండే చోటుకు చేరే అవకాశము లేక వారు అంతా పరుగెత్తుకొంటూ అక్కడకు చేరడము తటస్థించినది వారు బండిలోనే మానేజ్ చేయించుకొన్నారు మధ్యాహ్నము 3 గంటలు ప్రాంతములో వారు బండి ప్రక్కనే నీడలో పచార్లు చేస్తూ వుంటే గాంధీజీ స్పెషల్ ట్రైన్ వస్తుందని, వారు అక్కడ పచార్లు చేయడము చూసి యుద్ధి పందర్భముగా అక్కడ వున్న మిలిటరి వారు 7, 8 వేల మంది వరకు ఆ బండి చుట్టూ చేరారు అప్పుడు వెంటనే వారు మమ్మల్ని కేకవేసి లౌడ్‌స్పీకర్ లావ్ అని చెప్పి మీరందరూ దేశరక్షణకు వచ్చినవారు, ప్రాణాలు అర్పించటానికి వచ్చిన యోధులు, హరిజనోద్ధరణకు డబ్బు ఇస్తారా లేదా అని చేయిజాపి విశాలన చేయమంటే వారందరు ఒకరి ముఖాలు ఒకరు చూసుకొంటూ డబ్బు ఇస్తే ఏమి ప్రమాదమో అని భయపడుతుంటే వారి మానసిక తత్వాన్ని అర్థంచేసుకొని దేశాన్ని రక్షించటానికి ప్రాణాలు అర్పించటానికి వచ్చిన మహాయోధులు ఈ అభాగ్యునికి దమ్మిడి వ్వటానికి పిరికితనం వహిస్తున్నారా అని వారు రెండు మాటలు చెప్పే రికి ఎవరి జేబుల్లోవున్నది వారు భక్తిశ్రద్ధలతోసహా ఇవ్వటం జరిగింది వారి ప్రతి బహిరంగసభలోను కనీసం 10 నిమిషాలు ప్రార్థన జరగవలసిందే రఘుపతిరాఘవ రాజారాం పతితపావన సీతారాం అని 10 నిమిషాలు ప్రార్థన చేయగానే లక్షలాది జనం తన్మయత్వం చెందికే ఆవిధంగా వారి మనసులను ఆకట్టుకోటానికి ఒక ఆయుధంగా, ఒక సాధనంగా ఉపయోగించేవారని నేను వ్యక్తిగతంగా భావిస్తున్నాను. ఈ యుగానికి సంబంధించి ఆధ్యాత్మిక, రాజకీయ, సాంఘిక విప్లవాన్ని సమీకరణచేసి రాజకీయాలలో ఇమిడ్చి నడపగల్గిన

మహాపురుషుడు ఆయన అంటరానితనం వుందని చెప్పటానికి ఎవరూ సాహసించ లేనంతగా వీరు విజయం సాధించారంటే వారెంత గొప్పవారో వ్యక్తం అవు తుంది గాంధిగారి ఆశయాలను ఏకొద్ది ఆచరించినా వారి ఆత్మకు శాంతి కలుగుతుంది వారి ఆశయాలను కొద్దో గొప్పో మనం గౌరవించవలసిన బాధ్యత మనపై వుందని మనవిచేస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ టి. సత్యనారాయిణ (మహబూబాబాద్) —అధ్యక్షా, సభానాయ కులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కమ్యూనిస్టుపార్టీ హృదయపూర్వకంగా బల పరుస్తున్నది మొట్టమొదటిసారి గాంధీమహాత్ముని చూడటానికి ఇంగ్లండ ఉస్మా నియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం స్థాపించిన సందర్భంలో మేము నాగపూరు వెళ్ళాము ఆ సందర్భంలో వారిని సందర్శించే అవకాశం చిక్కింది సౌహార్ద్రాం యాత్రాస్థలంగా, రాజకీయ సెంటర్‌గా వుండేది అక్కడకు ఎన్నో వేలమంది రావటం, వారి కాళ్ళమీద పడటం అవతారపురుషుని వ్రేసు, గౌరవాలలో చూస్తుండేవారు, ఈ విధంగా మీరు కాళ్ళమీదపడితే నేను పారి పోవలసి వస్తుందని వారు అనేవారు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో వారి సానుభూతి వుంటూవుండేది వీరు ఉన్నతకుటుంబంలో జన్మించారు రాజుల వాతావరణంలో పెరిగినప్పుడు వారికి కొన్ని కొన్ని ప్రత్యేక విశేషాలు వచ్చాయి భౌతిక వాతావరణంలోకూడా వచ్చాయి బ్రిటిష్ ఎంపైర్‌లో వుండటంవల్ల వారికొక రాయల్టి వుండేది దక్షిణాఫ్రికాలో తెల్లదొరల దౌర్జన్యం చూసి ప్రతిఘటన చేశారు భారతదేశం వచ్చాక జలియన్‌వాలాబాగ్ ఘోర దురంతం, ప్రజలమీద మూకుమ్మడి మారణకాండ జరిగిన తర్వాత వారిలో బ్రహ్మాండమైన మార్పు వచ్చింది ప్రజానాయకులుగా ముందుకువచ్చి బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి సిద్ధమయ్యారు వారు ప్రజలనుండి నేర్చు కొన్నారు, ప్రజలకు నాయకత్వం వహించారు. 1857 విప్లవం తరువాత ప్రజ లకు నాయకత్వంవహించి సహాయనిరాకరణ, విదేశ వస్తుబహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం వాటిలో ప్రజలను ఉర్రూతలూగించి కదిలించిన మహా గొప్ప నాయకుడు ఈ సందర్భంలో వారికి జోహారులర్పించటం మనందరి విధి.

ఇటువంటి పద్ధతులలో పోరాటం జరిపేది వారికివారే సాటి అని చెప్పవచ్చు. 1920 లో 1930 లో 1941 లో 1946 లో నడిపిన ఉద్యమాలు భారతదేశ చరిత్రలో చెరిగిపోకుండా ఉన్నాయి ప్రజలు ముందుకువచ్చి వైఖరికి దిగేవరికి పోరాటం ఆపేది, నారిచార ఉదంతం అక్కడ ప్రజలను పోలీసులు చంపగానే వెంటనే ఆపేశారు 1940 లో సుభాష్‌బోస్ నాయకత్వాన అతివాద శక్తులు ముందుకు వస్తుంటే అప్పుడుకూడా వారు వ్యక్తి సత్యాగ్రహం చేయడం జరిగింది బ్రిటిషు ఇంపీరియలిజమ్‌కు వ్యతిరేకంగా పోరాటం సాగించారు. వారు ప్రజల నాడి అర్థంచేసుకునేవారు బ్రిటిషువారు మనదేశంలో డివైడ్ అండ్ రూల్ తెచ్చి హిందూ ముస్లిం కలహాలు పెట్టారు అలాగే వెనుకబడ్డ ప్రజలను హరిజనులని చెప్పి వారికి డిస్‌రప్షను తెచ్చి మనదేశం విడిపోయే దశకు తెచ్చారు. హిందు ముస్లిం కొట్లాటలు, నవఖాలి అమృతసర్ ఘటనలవలన వారిమనస్సు విచారంతో బ్రద్దలు యిన నిరాశ కలిగిన ఘటనలున్నాయి అప్పుడు స్వాతంత్ర్య ఉత్సవానికి

సందేశం ఇమ్మంటే నేను ఇస్తాను, నెహ్రూగారివద్దకు వెళ్ళి సందేశం తీసుకో మన్నారు అతివాదశక్తులంటే వారికి కొన్ని భిన్నాభిప్రాయాలున్నాయి భగత్ సింగు, చంద్రశేఖర్ ఆజాద్ కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీవంటి పార్టీలమీద భేదాభిప్రాయాలున్నాయి కాని వ్యక్తుల ధైర్యం వారి ఆత్మత్యాగాన్ని పొగిడేవారు అక్టోబరు రివల్యూషను వచ్చినప్పుడు వారస్నది హింసనుమాత్రం ఒకవైపు ఖండిస్తూ రెండవవైపు అభినందనాలు కమ్యూనిస్టు మీన్స్ క్లాస్‌లెస్ సొసైటీ అనేదేశాన్ని అది ఏర్పరచింది ఆ ధ్యేయంకోరకు ప్రయత్నించాలి ఆదర్శంగా సాధించాలని గాంధీ చెప్పారు ఆయనకున్న మానవత్వంమీద ఉన్న గౌరవంమీద వ్యాఖ్యానించేవారు గాంధీగారి బోధనలున్నాయి వాటిలోని మంచిని నేర్చుకుని ముందుకుపోవాలి హిందు ముస్లిం సమస్యలనుగురించి ఐక్యతగురించి బోధించారు, కిలాఫత్ మూమెంట్లు తెచ్చారు, హిందు ముస్లిం ఐక్యత గురించే త్యాగం చేశారు వారు చివరకు నాథూరాం గోడ్సె దుర్మార్గానికి గురైనారు ఇప్పటికి మనదేశంలో మతకలహాలు వస్తున్నాయి వాటిని రూపుమాపవలసిన కర్తవ్యం ప్రతి రాజకీయవ్యక్తిపయిన ఉంది రెండవది అంటరానితనం వారి ఆదర్శం మంచిది ఇప్పటికి ఆ అంటరానితనం పోవడంలేదు, కంచికచర్లవంటి గ్రామాలలో మనుష్యులను కాల్చి చంపడం చూస్తున్నాం. శంకరాచార్యులవారు వేదాలు ఉపనిషత్తులు కోట్ చేసి అంటరానితనాన్ని సమర్థిస్తున్నారంటే చాల ఆశ్చర్యకరం అంటరానితనం పోవాలన్నా, హిందూ ముస్లిం ఐక్యత కావాలన్నా మనదేశం ఆర్థికంగా సెల్ఫ్ రిలయన్సుగా ఉండాలి అది జరిగినప్పుడే ఆర్థిక అసమానత్వం చేసినప్పుడే ఇతర దేశాలమీద ఆధారపడకుండా ఉన్నప్పుడే యీ అంటరానితనం పోగలుగుతుంది ఈ సందర్భంలో సభానాయకుల తీర్మానంతో ఏకీభవిస్తూ వారికి జోహారులర్పిస్తూ శలవుతీసుకుంటున్నాను

(శ్రీ బి. నరసింహారెడ్డి :— అధ్యక్ష, గాంధీజీవిషయంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ ఒకటి రెండు విషయాలు చెప్పదలచాను. గాంధీజి తరాలుగా మన దేశాన్ని ఒక బలసదేశంగా పాలించే బ్రిటిషు సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా సాగిన మహా జాతీయోద్యమంలో నాయకుడుగా గొప్ప పాత్ర వహించారు బ్రిటిషు సామ్రాజ్యవాదుల దాస్య సృంఖాలను బ్రద్దలుచేసే జాతీయోద్యమంలో విశాల ప్రజానీకాన్ని రంగంలో దింపిన పాత్ర గాంధీజీది అని చెప్పవచ్చు. ఆ నాడు యీ జాతీయోద్యమం పట్టణాలలో మేధావి వర్గం వరకే పరిమితమయి ఉండేది. కాని గాంధీగారు రంగంలోకి ప్రవేశించిన తరువాత యువతరంవారు రంగంలోకి దిగారు ఉప్పు సత్యాగ్రహం వంటి రోజులలో ఆయన ప్రవేశపెట్టిన సత్యాగ్రహ పద్ధతులు యువజనాన్ని సామ్రాజ్య వ్యతిరేక ఉద్యమాలలో దింపడానికి సాధనాలుగా పనిచేశాయి. ఇవి వాస్తవం. జాతి విచక్షణా విధానానికి వ్యతిరేకంగా పోరాడారు దక్షిణాఫ్రికాలో పోరాటానికి ఒక చారిత్రాత్మక పాత్ర ఉంది. సామ్రాజ్యవాదులతో రాజీ పడి గాంధీజి వారసులుగా నేడు ఇక్కడ ఉన్న పాలకులుఉన్నరోజులలో ఆయన సిద్ధాంతాలు అమలుకు రావడం లేదు ఆయన చెప్పిన రామరాజ్యం నేడు లేదు. యీనాడు దోపిడిపాలన భూస్వామ్యపాలన నడుస్తోంది. ఆయన ప్రబోధించిన

మత సామరస్యం యీనాడు అనేక రాష్ట్రాలలో లేదు ముఖ్యంగా మతకలహాలు అనేకచోట్ల చూస్తున్నాం ఆయన ప్రబోధించిన అస్పృశ్యతా నివారణ యీనాడు అమలు జరగడంలేదు. హరిజనుల యడల నిష్ఠురాతుల, యడల యీనాడు ఎచడుణ, దోపిడి సాగుతున్నపూట వాస్తవం ఇది ఎందుకు వచ్చిన దంటే ఆయన సిద్ధాంతాలలోనే కొంత వైరుధ్యముందని మా పార్టీ అభిప్రాయం. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో ఆయన పాత్ర గొప్పదయినప్పటికి ఆయన సిద్ధాంతాలలో ఒక వైరుధ్యంకూడ ఉంది అని మా పార్టి అభిప్రాయం. ఆయన ప్రబోధించిన పెద్దసామరశ్యం ఆయన ప్రబోధించిన అహింసా సిద్ధాంతం యీనాడు సామాన్యజనాన్ని నిరాయుధులుగా చేయడానికి, సామాన్య జనాన్ని కలిగినవారు దోపిడి చేయడానికి ఆయుధాలుగా ఉపయోగపడుతున్నాయి అందుకే ఆ సిద్ధాంతాలు అమలుజరగకపోగా భిన్నంగా దానిని ఉల్లంఘించే వర్గాలుగా సాధనాలుగా ఉపయోగపడుతున్నాయనేది యీనాడు మనం చూస్తున్నాం. కాబట్టి ఇవాళ ఆయన ఆదర్శాలు అమలుచేస్తామనే అయన వారసులు దేశ సమైక్యతకు కాకుండా జాతి సమైక్యతకుకూడ నిలిస్తే దేశానికి మేలు చేసినవారు కాగలరని మా అభిప్రాయం యీనాడు యీ ఆధునిక పెట్టుబడి యుగంలో ఆయన సిద్ధాంతాలు సామ్రాజ్యవ్యతిరేక ఉద్యమంలో నిర్వహించిన పాత్ర ఇవాళ నిర్వహించజాలమేమోనని మా అభిప్రాయం ఆనాడు వర్గ సామరస్యం యీనాడు ఒక వర్గం మరొకవర్గాన్ని దోచుకొనడానికి ఒక సాధనంగా ఉపయోగపడుతోంది కాని ఆధునిక పెట్టుబడిదారి విధానంలో కొంత వైరుధ్యం వచ్చినప్పటికి ఆయన నిర్వహించిన పాత్రమాత్రం చారిత్రాత్మకమయినది, చిర స్మరణీయమయినది, చిరస్థాయిగా నిలిచేది కాబట్టి మేము యీ సందర్భంలో ఆయనకు జోహారులర్పిస్తూ ముఖ్యమంత్రిగారి తీర్మానంతో ఏకీభవిస్తున్నాను

(శ్రీ ఎ మాధవరావు (వెల్లూరు):—అధ్యక్షా, ఈ రోజు సభా వాయకులు ప్రవేశ పెట్టినటువంటి తీర్మానమును బలపరుస్తున్నాను అధ్యక్షా, ఈరోజు కొన్ని వాస్తవిక విషయాలు మనము గమనించవలసియుంటుంది ఈరోజు సమాజంలో ఆదర్శపురుషుడుగా ఉన్నటువంటి వారు ఎవరు లేనందువల్ల సమాజము మొత్తాన్ని కూడా ఒక పద్ధతిలో తీర్చిదిద్దేటటువంటి వారు ఎవరు లేకుండా పోతున్నారు ఆ రోజులలో గాంధీగారు, తిలక్ గారు మొదలగు వారందరు ఉన్నందువలన, వారి ఆదర్శ జీవితాలను పట్టి మన జీవితాలను మనము తిద్దుకొంటూ వచ్చాము ఇప్పుడు అటువంటి లోటు ఏర్పడినందువల్ల, ఈరోజు ఆదర్శ జీవితము అంటే ఏమి అని మనుష్యులకే ఒక సమస్య ఏర్పడింది ఇటువంటి సందర్భంలో మనము గాంధీగారిని తలచుకొనేటప్పుడు కొన్ని విషయాలు వారు మన ముందు ఉంచారని మనము గ్రహించవలసియున్నది వారు చెప్పినటువంటి సిద్ధాంతాలలో 'అహం బ్రహ్మాస్మి' అనేటటువంటిది ఒకటి. 'సత్యమేవ జయతి' అనేది, అది ఇక్కడ వైనసే పెట్టి ఉన్నది మూడవది, 'సర్వే జనా సుఖినో భవంతు' అనేటటువంటిది ఈ మూడు ఆదర్శప్రాయమైన సూత్రాలు వారు మనముందు ఉంచారు నాల్గవది రామ రాజ్యమన్నారు ఈ వాలుగు మన ముందు ఉంచినప్పుడు, వారి అభిప్రాయము ఒకటే ఉంటూ వచ్చింది. ఎవరిలో

కూడా హృదయ పరివర్తన లేకుండా, మనస్తత్వము మారకుండా ఈ నాలుగు కూడా ఎప్పుడూ సంభవించవు అనేటటువంటిది మాత్రము వారిలో పర్వడినటువంటి దృఢ సంకల్పము దానిని బట్టే ఆ రోజు ఆలోచిస్తూవచ్చారు ఆ రోజులలో స్వాతంత్ర్యము అనేటటువంటిది ఒక ఐడియలిజం ఉంటూ వచ్చేది అందువల్లనే అందరూ కూడా ఆ ఐడియలిజమునకు చేరుకొన్నారు, అందరు త్యాగము చేసినారు అయితే ఈ సూత్రాల మీద మనకాళ్ళు ఉంచేటప్పుడు, దీనికి తగిన పంథాలో నడిపేటటువంటి పద్ధతిలో అందరు ఉప్పుడిగా దానిని ఆలోచించే పద్ధతిలో లేకుండా పోయినారు అందువల్ల ఈ రోజు సమాజములో ఇప్పుడు పర్వడినటువంటి బాధ ఎర్పడుతున్నది అధ్యక్షా, అందరికి తెలుసు, హృదయము అంటే, అది వేయి పడగలతో ఉన్నటువంటి విషము కక్కేటటువంటి సర్పము. దానిని ఎవరు కూడా మార్చలేరు ఈర్ష్య అనేది పుట్టుకతో వస్తుంది అదేమాదిరి అహంకారము అనేది కూడా పుట్టుకతో వస్తుంది అదేమాదిరి స్వా అనేటటువంటివి వస్తుంది ఇవన్నీ కూడా పరివర్తన చెందాలంటే మనిషికి సాధన కావాలి దానికోసమే మనము చూస్తున్నాము ఈ రోజు ఈ సమావేశానికి రావాలంటే ఆక్కడ గేటు దగ్గర పాస్ కావలసి యుంటుంది గేటువరకు టాక్సీలో రావాలి. అక్కడనుంచి ఇక్కడికు లోపలికి రావాలి మనము ఇక్కడికి వచ్చేటప్పటికి ఎన్ని హంగామాలు, స్టెప్ బై స్టెప్ వస్తున్నాము ఈ స్టెప్సన్నీ కూడా చూటవలసిన అవసరము ఉన్నది అండువల్ల మీముందు ఒకటి ఉంచదలచుకొన్నాను ఎంత పెద్ద వ్యక్తి అయినప్పటికి, ముందు ఆలోచించేటప్పుడు స్వా అనే ఆలోచిస్తామని. అందువల్ల వారు రామ రాజ్యం అని అన్నారు. రామరాజ్యమని చెప్పేటప్పుడు ఎందువల్ల చెప్పారు. అరోజు ఒక్కటే నిజానిజాలు దేవుడికే ఎరుక గాని సమాజము మనకు ఒక కల్పన ఉంచింది అదేమిటంటే శ్రీరాముల వారు ఎవరో చాకలివాడు అన్నప్పుడు, సమాజము కోసము సీతమ్మవారిని వదలిపెట్టినారు అని అన్నారు. అటువంటి త్యాగబుద్ధి కోసం రామరాజ్యం కావాలన్నారు కాబట్టి, అటువంటి కల్పన మన హృదయాలలో ఉన్నదా అనేది ముఖ్యంగా కావలసింది ఇంకొకటి ఆలోచించండి. సత్యమేవ జయతి అన్నారు. వారు చెప్పినప్పుడు పాలిటిక్స్ విత్‌వుట్ ఆనెస్టీ అనేది చూచినట్లయితే అది లాభము లేదు, అది పరమ దండుగ అన్నారు ఈరోజు ఆనెస్టీ ఆఫ్ పర్పస్‌తో పాలిటిక్స్ జరుగుచున్నాయా? దానినేమైనా డీసెంట్ బరియల్ చేశామనిపిస్తుంది అధ్యక్షా, అటువంటప్పుడు ఈ దృక్పథంలోని ఈ కోణాలన్నీ సక్రమంగా సవ్యంగా తీర్చిదిద్దేటటువంటి పరిస్థితిలో ఉండాలి అందరిలో సమత్వం ఉండాలన్నారు. నిజంగా ఎన్ని పార్టీలు ఏమి చెప్పినా, ఏ ప్రభుత్వాలు ఎన్ని ఉండినా, ఇవన్నీ కూడా హృదయపరివర్తన లేనంతవరకు కూడా, మనస్తత్వాన్ని, హృదయాన్ని రెండిటితో సమ్మేళనం చేయనంతవరకు కూడా ఇవన్నీ కూడా దండుగ యాక్టస్ చాలా ఉన్నాయి వాటిని తప్పించడానికి వీళ్ళము మేము ఉన్నాము, జరిగిపోతున్నాయి ఈ పరివర్తన కోసం ఏమి చేస్తున్నారు, దీని కోసం ఏమి ఆలోచిస్తున్నారు అని చూచినట్లయితే, ఆలోచించడం లేదు.- అబద్ధం చెప్పిదాంట్లో మొనగాళ్లు అయి

పోయినాము అదేమాదిరిగా "అహం బ్రహ్మాస్మి" అన్నారు ఇది చాలా కష్టమైనటువంటిది. దీనికి ఒక తార్కాణము చెపుతున్నాను భక్త జ్ఞానదేవు అటువంటివారు చెప్పుతూ ఉండేవారు ఒక చిన్న కథఉంది దానిలో వారు అనేది ఏమిటంటే అవసరం వచ్చినప్పుడు కృష్ణుడు కూడా ఆయనతో మాట్లాడే వారు అంటున్నారు అయినప్పటికి కూడా అవసరం వచ్చినప్పుడు నేరుగా చూచేందుకు కృష్ణునిలోనే అతనికి ఆ భావము కలుగలేదని అనేది కన్పడుతుంది కుక్కతోక కన్పడినప్పుడు, కుక్క అనే భావన అందులో ఏర్పడాలి. భగవంతుడు అంగలో ఉన్నాడు అనేటటువంటి భావన కన్పడడంలేదు. అటువంటి భావన కల్పన చేయాలి అనేటటువంటి ఉదేశంతోటి వారు సమానత్వం కోసం వారు ఆరోజు భగవద్గీత చదువుతూ వచ్చారు మిగతా చాలా విషయాలు చెప్పుతూ వచ్చారు ఖురాను చదువుతూ వచ్చారు అన్నీ చదువుతూ వచ్చారు అయితే మన హృదయాలు మాత్రము అవి ఎప్పుడూ బ్లాక్ బోర్డ్సు గానే ఉంటూ వచ్చాయి గాని వైట్ బోర్డ్సుగా లేవు దానిలో వ్రాసినవన్నీ ఈరోజు తుడిచి వ్రాయనందువల్ల ఈరోజు సమాజములో ఉన్నటువంటి భావాలు విచిత్ర భావాలుగా ఏర్పడినందువల్ల ఇవన్నీ సమ్మిళితము చేసేదానికి వీలులేనటువంటి పరిస్థితులు ఏర్పడినాయి ఈరోజు మా అభిప్రాయంలో ఒకరే వారు చెప్పినటువంటివన్నీ కూడా ఎటర్నల్ ట్రూత్స్ what have been found in the Hindu Society as such, are eternal truths for one and all. 'సర్వేజనో సుఖినో భవంతు' అంటే ఎదో హిందూ సొసైటీ బాగుండాలి, ముస్లిం సొసైటీ బాగుండకూడదుఅని కాదు. క్రిస్టియన్ సొసైటీబాగుండకూడదు. అని కాదు ఇవన్నీ కూడా మొత్తము యావత్తు ప్రపంచములో. భారత దేశములోనే కాకుండా మొత్తము మానవాళి అంతా కూడా ఒకటిగా ఉండాలనే ఉద్దేశంతో చెప్పుతూ వచ్చారు, జరుగుతూవచ్చింది. అయితే భండమెంటల్సు ఎక్కడైతే ఉన్నాయో, అక్కడే బొక్కేశారు ఈరోజు. అందువల్ల ఈ సమాజము ఇప్పుడు గనుక చూచినట్లయితే We found here only disruption The society has gone to hobbies of degeneration It has gone to such impossible hobbies and it is incapable of uplifting it Whatever the reason may be, now we have fallen down.

ఈ రామరాజ్యంలో మనము ఒక కల్పన చేసిన తరువాత వదో పాశ్చాత్య దేశాలను తీసుకువచ్చి వాటిని అనుకరణ చేయాలని. వాటికి అనుగుణంగా మన జీవితాలను నడపాలనేటటువంటి పంథాలో జరుగుతున్నాయి. We are not having the necessary foundation, we are not having the necessary inspiration, we are not having what is required for an organised society Now what we find here is disruption, hatred, egoism and also what we call 'selfishness' to the score Therefore what is required is, let those persons who believe in Gandhian philosophy and those persons who believe in vitality revitalisation of society by taking into their hands certain things అధ్యక్షా! ఈ సందర్భంలో మీ ముందు ఒకటి ఉంచదలచుకొన్నాను ఇటీవల ఫూలీహిల్స్‌లో ఒకరోజు అక్కడ గాంధీ సప్తాహం జరుగుతూఉంటే నేను

అక్కడికి వెళ్ళాను పి వి నరసింహారావుగారు అనుకొంటాను, వారు చెప్పుతూ ఉన్నారు విలేజ్ పొలిటిక్సులో ఎట్లా ఉండాలి అంటే అందరు ఒకరి నొకరు ఆర్థంచేసుకొని సమ్మిశితం చేయాలి అన్నారు. ఇది జరిగేటటువంటిదేనా? ఉపాధ్యాయులలో జరిగేదే కాబట్టి What is the actual and practical philosophy that has to be implemented effectively? What is that we have done inspite of wasting so much of money for the Centenary? Have we atleast had one idea of it? At least thought of it to nurture it and also to take into our head and live upto that? Without it ఊరికే ఉపాధ్యాయులలో ఎదో చెప్పుతూ ఉంటే, నా ఉద్దేశంలో ఇది కేవలం పరమదండగ అనిపిస్తుంది ఎవరేమి చెప్పినప్పటికీ మళ్ళీ చెప్పుతున్నాను ఎవరు ఏమి చెప్పినా, ఎన్ని పథకాలు వేసినా, హృదయ పరివర్తన, మనోపరివర్తన లేకుండా ఉన్నంతకాలము, సమాజము పట్ల వ్యక్తికి సమాజమే ముఖ్యము అనే టటువంటి భావన వాళ్లలో రాదో, అప్పుడు ఎంతకాలము ఏమి చేసినప్పటికీ గాంధీగారు చెప్పినటువంటిదానిని మనము అవగాహన చేసుకొని ఆచరణలో పెట్టినటువంటివారం అవుతాము అటువంటప్పుడు మాత్రము అది దెబ్బతిని పోతుంది 20 సంవత్సరాలలో బహుశా మనము వారిని చూశామన్నారు కళ్లారా కన్నామన్నారు. అన్నీ చేప్పారు చూచినటువంటివాళ్లు మరచిపోతే యువతరమువారు ఎందుకు మరచిపోరు? నేను అడిగే ప్రశ్నిస్తున్నాను. కాబట్టి ఈ సందర్భంలో వారిని మరువకుండా చేసేదానికోసం, అపర్యవసాయమైనటువంటి జీవితాన్ని మనము నడచుకొనేటటువంటి పద్ధతిలో మనము సమాజముతో కలుగజేయాలి, దానిని మీరు ఆ విధంగా తీర్చిదిద్దాలి దానికి కావలసింది ఏమిటంటే నాయకులుగా ఉన్నటువంటివాళ్లుగాని, మంత్రులుగా ఉన్నటువంటి వాళ్లుగాని, మిగతావాళ్లు కూడా ఒక పద్ధతిలో తీర్చిదిద్దేటటువంటి నిజాయితీ అయినటువంటి ఒక ఎథిక్స్‌ని నడపాలి ఈరోజు నేను అడుగుతున్నాను జాతి ముఖ్యమా, దేశము ముఖ్యమా, సమాజము ముఖ్యమా లేకపోతే వ్యక్తి ముఖ్యమా అన్నప్పుడు, జాతి, సమాజము, వ్యక్తి అనేటటువంటివాటిలో వ్యక్తి చాలా స్వల్పము Even if he loses his life, it is a peck in the ocean, does not matter much, అటువంటి సందర్భంలో, అధ్యక్షా ఈరోజు వ్యక్తికి మాత్రము నేను చెప్పుతున్నాను, వ్యక్తికి లిబర్టీ ఉండవలసిందే I would be the first person who would say that the individual must have the liberty, and that liberty should not be to the extent of massacring the society, massacering the nation massacring the country Now what I should like to submit is every man talks of country, every man thinks of country but he is not thinking on right lines and he should also have that national spirit ఆ గాంధీగారి ఫొటో అక్కడ పెట్టినది ఎందుకు? ఆ ఫొటో చూసినపుడు మన హృదయాలలో కొన్ని భావాలు రావాలి మనం మాటలు చెప్పి లాభంలేదు. దేశపటాన్ని చూసినపుడు, గాంధీజీఫొటో చూసినపుడు జాతీయభావం, దేశభక్తి కలిగితే సమాజం దేశంముందుకు పోతుంది We would be on correct lines, I feel that though the ideals have been laid down, the apparatus as

uch has been defective ఈ పద్ధతులలో ఆలోచించి మనం మన జీవితం పడిపినట్లయితే మనం కొంత జస్టిస్ చేసినవారము అవుతాము.

డాక్టర్ టి ఎన్ మూర్తి (వరంగల్లు) —అధ్యాత్మా, అసతోమా సద్గమయా, తమసోమా జ్యోతిర్గమయ—మృత్యోర్మామృతంగమయ—అసత్యంనుండి సత్యానికి చీకటినుండి వెలుగుకు, మృత్యువునుండి అమరత్వానికి —ఇది వేదంలో చెప్పిన వాక్యం అప్పటినుండి ఇప్పటివరకు యీ వాక్యాన్ని అనుచరణ చేయటం కోసం అనేకమంది మహానుభావులు ఉద్భవించారు బుద్ధుడు, క్రీస్తు మహమ్మదు రామకృష్ణపరమహంస, దయానందసరస్వతి —మొదలైన అనేకమంది మహానుభావులు యీ మూడు విషయాలలో ఎమాజాన్ని ముందుకు నడిపించటానికి ప్రయత్నం చేసినారు ఈ విధంగా ప్రయత్నం చేసినటువంటి మహామహీషులు కోవకు చెందినవారు మహాత్మాగాంధీ మహాత్మాగాంధి తాను చెప్పింది ఆచరణలో పెట్టటానికి ప్రయత్నం చేసినవారు రవీంద్రనాథ్ టాగూర్ మేన్— అని వ్యాసం వ్రాశారు మనుష్యుడు అనే పదానికి నిజమైన అన్వయం చేయగలిగినవాడు మహాత్మాగాంధీ తప్ప ఇంకెవరు తీరనే పద్ధతిలో తయిన ఎ మేన్— అనే ఒక వ్యాసం వ్రాశారు అది చదివినవారికి మహాత్మాగాంధియొక్క గొప్పతనం ఏమిటో అర్థం అవుతుంది మొట్టమొదటివారు సౌత్ ఆఫ్రికాలో కూసిపుల్‌లో తయారై—అక్కడి దౌర్జన్యానికి వ్యతిరేకంగా సత్యాగ్రహాన్ని ఉపయోగించి దానిని మన దేశానికి తీసుకువచ్చి బ్రిటిష్ పరిపాలకులు చేస్తున్న దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఉపయోగించి మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టినారు. ఒక ఆశయాన్ని పాలించటంకోసం వారు ఎపుడూ ఒకటే చెబుతూ ఉండేవారు మనం ఏ విషయంగురించి కృతకృత్యులు కావటానికి ప్రయత్నం చేస్తున్నామో దానికి మనం ఉపయోగించే సాధనాలలో ఏ మాత్రం అవసరమైన విషయాలు ఉన్నప్పటికీ, అవి చెడిపోతుంది, విషతుల్యం అయిపోతుంది అని వారు చెబుతూఉండేవారు మనం ఉపయోగించే సాధనాలు మన ఆశయ సాఫల్యంకోసం సరిగా ఉపయోగించకపోతే వచ్చే పరిణామాలు మన జీవితంలో చూస్తున్నాము. అందరు మహాత్మాగాంధీలు అవకపోవటంవల్ల అప్పుడప్పుడు కొన్ని తప్పులుచేసి తొందరగా ఫలితాలు సాధించటంకోసం షార్ట్‌కట్‌కోసం చేసే ప్రయత్నాలు ఉంటాయి దానివల్ల ఫలితం చెడుగా వచ్చినప్పుడు దానిని గురించి మనం ఆలోచించవలసిన పరిస్థితి వస్తుంది అపుడు గాంధీమహాత్ముని టీచింగ్స్ మనకు జ్ఞాపకం వస్తాయి గాంధీజీ చెప్పిన థియరీని ప్రపంచంఅంతా అనుసరించినాడు యీ ఇంపీరియలిజమ్, సోషలిజమ్, కలోనియలిజమ్ అనే యీ ఇజమ్స్‌కు స్థానం లేదని మనవిచేస్తున్నాను. అది ఆచరణలో పెట్టటం కష్టం కావచ్చును ఆచరణలో పెట్టినవాడు, ప్రపంచంఅంతా ఒకవిధమైన సౌఖ్య ప్రదమైన జీవితం గడపటానికి వచ్చినవాడు యీ ఇజమ్స్‌కు స్థానం లేకుండా పోతుంది. గాంధీగారు సోషలిస్టుకాడు, ఫలానావాడు కాడు అని చెబుతున్నాం మనం అసంపూర్ణమైన వ్యక్తులం కనుక, ఆచరణలో అది పెట్టే శక్తి మనకు లేదుగనుక, మనకు ఉన్న పరిమితమైన శక్తిలో ఆచరణలో పెట్టగలిగిన థియరీ అమలు పెట్టటానికి ప్రయత్నంచేస్తూ, వారు చెప్పిన వాటిల్లో డిఫెక్ట్స్ ఉన్నవని

మనం చూపించటానికి ప్రయత్నం చేయటం మనయొక్క అసమర్థతయే కారణ
మని చెప్పవలసి ఉంటుంది వారు దరిద్ర నారాయణులు లోయస్ట్ ఆఫ్ ది
లోలీ—వారితో వారు పూర్తిగా తమ జీవితాన్ని ఐడెంటిఫై జీవించారు ఆయన
ఫెనటికల్ రెలిజియన్ మైండెడ్ కూడ కాదు భగవంతుడు, అన్నపూర్ణ
స్వరూపంలో కనిపిస్తారని చెప్పారు ఆకలి వేసినవాడికి ముందు అన్నం
పెడితేనే—అది భగవంతుడు సత్యమే భగవంతుడు, ప్రేమయే భగవంతుడు,
అనేటటువంటి పద్ధతితో ఆ భగవంతుని చూపించటానికి వారు ప్రయత్నంచేశారు
కేవలం వంటింట్లో ఒక బొమ్మకు దీపం వెలిగించి పూవు వేసినంత మాత్రమున
భగవంతుడు కనిపిస్తాడని వారు ఎపుడూ చెప్పలేదు. అన్ని విషయాలలోకూడ
ఆయన గొప్ప రివల్యూషనరీ 18 అణాల డబ్బు సొసైటీది, 8 అణాల డబ్బు
నీది—అన్నారు గవర్నమెంట్ చానిని ఆచరణలో పెట్టడలచుకొంటే
రూపాయికి 18 అణాలు ఇన్‌కమ్‌టాక్స్ తీసుకోండి అంటే ఆ డబ్బు సొసైటీకి
వచ్చినట్లే మనకు స్వార్థం అడ్డువచ్చి—వారు చెప్పిన మాటలు మన ఆచరణలో
పెట్టలేక, వారు చెప్పింది సోషలిజమ్ కాదని అనటం పొరపాటు ఇప్పటికి
అప్పటికి జనరేషన్‌లో గేప్ ఉంది మేము వారిని చూసినపుడు కొద్దో గొప్పో
ప్రభావం మాపై పడి ఎపుడైనా మా కళ్ళకు జ్ఞానకం వస్తుంది నా చిన్నప్పుడు
మహాత్మాగాంధీగారి మీటింగ్ జరిగింది. వారిని చూస్తే దేనికో ఆకర్షణ—
వారి బోసినోరుచూసి ఆకర్షణా కట్టుకొన్న చిన్నగోచి గూడి ఆకర్షణా?
కాదు ఆయనలో ఉన్నటువంటి ఆ అధ్యాత్మికశక్తి—ఆ సోల్ ఫోర్స్ అదే
ఆకర్షణశక్తి మా ఊళ్ళో షావుకారు ఉండేవాడు ఆయన పిల్లికి బిచ్చం
పెట్టడు అని అందరికి తెలిసిన విషయం గాంధీగారి మీటింగ్ అయినతర్వాత
ఆఖరుకు వారికి వేసిన దండ వేలం వేశారు మామూలుగా వారి అన్ని
మీటింగ్స్‌లో ఆఖరున దండ వేలం వేయటం అలవాటు ఏదీ వేస్ట్ చేసేవారు
కాదు తిలక్ స్వరాజ్‌ఫండ్‌కుగాని హరిజన ఫండ్స్‌కుగాని—డబ్బులోకి కన్వర్టు
చేసేవారు ఆ షావుకారు ఆ దండను రు 1118 కు కొన్నాడు అదే గాంధీ
గారిలో ఉన్న ఆకర్షణశక్తి ఆయన నవ్వితేచాలు ఏ మనిషి అయినా లొంగి
పొయ్యేవాడు ఆ ఆకర్షణశక్తి దేనివల్ల వచ్చింది? ఆయనయొక్క త్యాగంవల్ల
వచ్చింది ఆయన అన్నమాటలు నిలబెట్టుకొనేవారు నేను ఆమరణ నిరాహార
దీక్ష చేస్తాను—అంటే ఆ విధంగా చేయటమేతప్ప ఇంకోమాటలేదు ఇపుడు
వచ్చిన జనరేషన్ వారిని చూడలేదు వీరికి గాంధీతత్వం చెప్పటానికి
ప్రయత్నిస్తున్నారా అంటే లేదు అప్పుడప్పుడు గాంధీజి ఫొటోకు పూజ
చేయటంతప్ప వారు చెప్పినమాట ఆచరణలో పెట్టింది సున్న. కాబట్టి గాంధీ
గారి తత్వం, వారు చెప్పిన విషయాలు యీనాటి పిల్లలకు పాఠాలుక్రింద
చెప్పాలి. ఇవాళ దేశంలో చూస్తుంటే ప్రతిచోట వైలెన్సు ఏ ఆశయం
కోసం ప్రయత్నం చేసినా—మొదట వైలెన్స్‌లో వెడుతున్నాము. పెట్రోలు
పోసి తగులబెట్టు వాడిని తన్ను—అనే పద్ధతిలో మనంచేస్తున్న మూవ్‌మెంట్‌ను
యీ బ్రహ్మరాక్షసిని యీ సొసైటీలో వదలిపెడుతున్నాము ఈ బ్రహ్మరాక్షసి
ఆఖరుకు మనలనే మ్రింగివేస్తుంది అసేమాట—మనం చేస్తున్న కృత్యాలు—

మనం ఏ ఆశయంకోసం పోట్లాడుతున్నామో, ఆ ఆశయాన్ని మింగేసే పరిస్థితులు ఏర్పడతాయి-అనేమాట గాంధీమహాత్ముడు జీవితం నేర్పినపాఠం తెలుసుకోవాలి రోజూ మనం ఎన్ని ఖద్దరు బట్టలు కట్టుకొన్నప్పటికి దానిని అమలులో పెట్టడానికి వెనుకకు తగ్గుతూనే ఉన్నాము అప్పటికప్పుడు తాత్కాలికమైన ప్రయోజనాల కోసం మనం చేస్తున్నాము దీనివల్లనే ఈ పరిస్థితులన్నీ ఏర్పడినాయి రైట్స్ అండ్ రెస్పాన్సిబిలిటీస్ అని చెప్పేవాడు బెట్రెండ్ రసెల్స్ వార్ క్రైమ్‌లో రైట్స్ ఆఫ్ మాన్ అని ప్రపంచంలో పెద్ద పెద్దలందరికి పంపించాడు గాంధీ మహాత్ముడు దగ్గరకు పంపితే ఆయన ఒకటే చెప్పాడు, నీవు రైట్స్ గురించి చెప్పావు. రెస్పాన్సిబిలిటీస్ గురించి మరచిపోయినావని ప్రొగ్రెసివ్ లెజిస్లేషన్ అంటారు మన యొక్క రైట్స్‌పట్ల ఇన్‌సిస్టెన్సీ గాని మన బాధ్యతలను గుర్తించటంవంటి పరిస్థితులు యిప్పుడు ఏర్పడడంవల్లనే ఈ selfishness కు ఎక్కువ తావు ఏర్పడింది. ఆ తావు ఏర్పడడంలోనే between precept and pratice gap వచ్చినది అంతకంతకు యంగర్ జనరేషన్‌కు తగినటువంటి ఎగ్జామ్‌పుల్స్‌పై నుంచి రాకపోవడంవల్ల వాళ్ళందరు ఈ విధంగా తయారు అవుతున్నారు ఇదిపోవాలి అంటే ఒకటే ఒకటి చెప్పినటువంటి దానిని చేయడానికి తయారుపడి ఉండాలి ఈ పంచవర్ష ప్రణాళికలో యిది చేస్తాము మా సోషలిస్టిక్ పాట్రన్ సొసైటీలో 10 పాయింట్స్ ఉన్నాయి, ఈ 10 పాయింట్స్ ప్రకారం మేము నడుస్తామని ఊరికే డబ్బా కొట్టుకొని తిరగడం కంటె రెండు మూడు చెప్పి చేసి ప్రపంచానికి చూపించడం ముఖ్యం పది పాయింట్స్ చేస్తామని చెపుతూ గాంధీగారికి డబ్బా కొడుతూ ఆవతలకు వెళ్లేటప్పటికి అవన్నీ పూర్తిగా తీసుకవెళ్ళి డస్ట్‌బిన్‌లో పారేసే పరిస్థితి ఏర్పడేటట్లయితే మన యంగర్ జనరేషన్‌ను, మీరు వాయిలెన్స్ చేయవద్దు, యిట్లా అనవద్దు, అట్లా అనవద్దు అని గాంధిగారి బొమ్మలు చూపించి వారిని మనం ఎంత ప్లీజ్ చేసినప్పటికి అది తుమ్మ దండుగ అవుతుంది ప్రభుత్వంలో పవర్‌లో ఉన్నటువంటి వారు, సంఘాన్ని తీర్చిదిద్దగలిగిన పెద్దలు చెప్పినది చేసి, నమ్మింది, చేప్పేటటువంటిది చేసినట్లయితే ఈ సొసైటి కొంచెం రిఫారమ్ అవడానికి తగిన అవకాశం దొరుకుతుంది గాంధి మహాత్ముడు యొక్క జీవితం నుంచి మనం నేర్చుకొన్న పాఠాలు మనకు ఉపయోగిస్తాయి, సంఘానికి ఉపయోగిస్తాయి, సంఘం యింతకంటె మంచిగా అవుతుందని మనవిచేస్తున్నాను, భగవద్గీతను నమ్మినటువంటి మహానుభావుడు, కర్మ సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మినటువంటి కర్మయోగి ఒక శ్లోకం చెపుతాను

శ్లో॥ యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరో జనః,
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే

పెద్ద వాళ్ళు ఏమి చేస్తారో చిన్నవాళ్లు అది యిమిటేట్ చేస్తారు వాళ్లు పెద్ద బట్టలు కట్టుకొని చెవర్లెట్ కారులో తిరుగుతూ యుంటే క్రింద వాడు భోజనం లేకుండా పడి ఉండాలంటే యుండడు. ఆ చెవర్లెట్ కారులో నేను

కూడ ఎక్కి తిరగాలి అని వీడు ప్రయత్నం చేస్తూనే ఉంటాడు. దానికోసం ఏవిధంగా అయినా డబ్బు సంపాదించడానికి ప్రయత్నం చేస్తాడు పర్మిట్స్, లైసెన్సులు, లేకపోతే మాలాసిస్ అమ్ముకోవడం దొంగతనంగా డ్రింక్ అండ్ ఎక్సయిజ్ దుకాణాలు పెట్టి యివన్నీ చేసి తొందర తొందరగా డబ్బు సంపాదించి యింపాలా కారు కొందామనే ప్రయత్నం ఉంటుంది కాని వాళ్లు ఆచరణలో చూపించినప్పుడు పెద్దలు చెప్పినటువంటి ఆచరణను చిన్నవాడు చేయడానికి ప్రయత్నం చేస్తాడు కాని ఆ ఆచరణ వాళ్లలో మృగ్యం వీళ్ళ ఆచరణలో సంఘం అంత నాశనం అవుతుంది కనుక గాంధి మహాత్ముడు బోధనలలో చెప్పినదానిని ఆచరణలో చూపించి సంఘాన్ని తీర్చిదిద్దమని తమ ద్వారా కోరుతూ, ముఖ్యమంత్రిగారు పెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరపున పూర్తిగా బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి కె లక్ష్మీబాయి (ఎల్లారెడ్డి) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును నేను సపోర్టు చేస్తూ మహాత్మగాంధి నిమయంలో కొన్ని మాటలు చెప్పదలచుకొన్నాను మహాత్మగాంధిగారు చాల త్యాగం చేశారు ఆయన త్యాగపురుషుడు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహాత్మాజీ చెప్పినటువంటి సిద్ధాంతాలపైన నడుస్తామని అంటున్నారు మహాత్మాగాంధి గారు స్వతంత్రం వచ్చిన తరువాత కాంగ్రెస్ అనే పేరే తీసిపారేయమని చెప్పారు ఏమని అన్ని విధాల, ఆర్థికంగా వెనుకబడిన వాళ్లం. మన దగ్గర ఉండేవాళ్లకు తినడానికి తిండి లేదు కట్టడానికి గుడ్డలేదు ఇటువంటి కష్ట పరిస్థితిలో ఉన్నాము కాబట్టి మన వాళ్ళు మినిష్టరులుగా వచ్చినట్లయితే రూ. 500 కన్న ఎక్కువ తీసుకోకూడదని చెప్పారు కేరళలో కమ్యూనిస్టువారైనా ఆ ఎగ్జామ్పుల్ పెట్టారు. గాని కాంగ్రెస్‌లో ఒకరు అయినా మహాత్మగాంధి చెప్పిన సిద్ధాంతాలపైన, ఆయన చెప్పిన మాటలపైన నడవలేదని నేను గట్టిగా చెపుతున్నాను గాంధిజీ సెంటినరి డే అన్నప్పుడు ఎన్ని అవకతవకలు క్రిందటి సంవత్సరం అక్టోబరునుంచి ఈసంవత్సరం అక్టోబరువరకుజరుగుతున్నాయో కౌంట్ చేసినట్లయితే తెలుస్తున్నది. ఎన్ని హత్యలు జరిగినాయి, ఎంతమందిని నరికివేశారు. అది కూడ హరిజనులనే. అయన హరిజన్స్ విషయంలో ఎంతో పాటుపడ్డాడు హరిజన కాలనీలలో కూర్చొని ఎంతో సేవ చేసినాడు కాని ఈనాడు కాస్ట్ హిందూస్ హరిజనులు నీచమైన జాతి, అయివంతమటుకు వీళ్ళను అణగద్రొక్కాలి, వీళ్ల దగ్గర పని చేయించుకోవాలి వాళ్లకు యింతోళ్లకు ఇండాలు కొట్లాటలు వచ్చినప్పుడు మధ్యన ఈ వీళ వాళ్ళను ఉద్రేకానికి తీసుకువచ్చి కొట్టరా చంపేయరా, నరికివేయరా అని అంటున్నారు ఈనాడు ఎంతమంది కన్విక్షన్ ఉన్నారు? ఒక్కొక్కరికి 14 సంవత్సరములు, 20 సంవత్సరములు సజా అయింది అంటే యిదంతా పెద్ద నాయకులు, భూస్వాములు వీళ్ళను ఎక్స్ప్లాయిట్ చేయడం వీళ్ళతో చెడ తీసుకోవడం, పని తీసుకోవడం వీళ్లను నరికించడం ఈ విధంగా హరిజనుల స్థితి యున్నది కంచికచెర్లలో ఒక అబ్బాయిని కాల్చి వేశారు. నిన్న వే నేను ఒక కాల్ అటెన్షన్‌లో చెప్పాను. గుంటూరు జిల్లాలో ఒక అతను సర్పంచ్ అయినాడనే భావంతో నరికిపోలేని

అతని భార్యను కూడ ఎన్నో బాధలు పెట్టినారు ఇటువంటి అకృత్యాలు జరుగుతున్నాయి దీనిపైన ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది నేను అడుగుతున్నాను మహాత్మాగాంధి గురించి ఎంతో గొప్పగా మాట్లాడుకుంటాము కాని ఆయన చెప్పిన ఒక సిద్ధాంతం ఉన్నా దాన్ని పట్టుకొని దాని విషయంలో మాట్లాడితే బాగా వుండేది మహాత్మాగాంధి గారు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినారని ఇక్కడ అన్నాయి మహాత్మాగాంధిగారు ఇక్కడికి వచ్చినప్పుడు యిది ఆంధ్రప్రదేశ్ కాదు ఆనాడు హైదరాబాద్‌కు వచ్చారు అప్పుడు ఆంధ్ర ప్రదేశ్ లేదు అటువంటి మాటలు కల్పించుకొని చెప్పడం బాగా ఉండదని అనుకుంటున్నాను ఆయన సత్యం గురించి చెప్పారు ఎక్కడ సత్యం ఉన్నదని నేను అడుగుతున్నాను ఈ ప్రపంచంలో సత్యం అన్నమాట ఎగిరిపోయింది ఈనాడు ప్రతిరంగంలో కూడ అన్యాయం జరుగుతున్నది నౌకరీలు యివ్వం లేదు ఉన్న నౌకరీలన్నీ ఆ డెవియస్ వారికే యిస్తున్నారు ప్రమోషన్స్‌లో డి రిజర్వేషన్ వారికే యిస్తున్నారు కాలేజీలో సీట్స్ దొరికినా అక్కడి వాళ్ళకే దొరుకుతున్నాయి 18 సం॥ రాల నుంచి ఈ విధంగా అన్యాయం జరుగుతున్నదని ఒకటట్లు మేము చెప్తూనే ఉంటే యిది సత్యమా అబద్ధమా అనేది ఆలోచించకుండా మొత్తానికి పోతుంది ఏమి చెయ్యాలి? వెంటనే లేచి నిలబడింగి అంటే మొత్తానికి పైన యివన్నీ పోతున్నాయి ఇది మహాత్మాగాంధిగారు చెప్పారు దిశపై మనం నడవాలి ఆయన ఆత్మకు శాంతి కలగాలి అంటే ఆయన చెప్పిన ఎడక్షన్‌పైన నడవాలి అది నేర్చుకోవాలి కాంగ్రెస్ వారు అని చెబుతున్నాను హరిజనులకు బంజరుభూములు పంచి యివ్వాలి హరిజనులకు పట్టాలు యివ్వాలి అంటారు అది ఎక్కడ జరుగుతున్నది క్రిందటి సంవత్సరం వి బి రాజుగారు బంజరు భూములు ఎక్కడ ఉన్నా హరిజనులకు పంచాలి అని చెప్పారు ఏ జాగాలో పంచారు? రాళ్లు, గుట్టలు ఉండే జాగాలో పంచారు ఆ జాగావాళ్లు ఏమి చేసుకుంటారు? అది క్లీన్ చేసుకోవడమే వానికి చేతకానప్పుడు అగ్రికల్చర్ ఏమి చేసుకుంటాడు? ఎక్కువ ఇవ్వకపోయినా మంచి భూమి. సారవంతమైన భూమి ఎకరం ఇవ్వండి ఏ జిల్లాలో ఏ తాలూకాలో ఏ ఊరుతో హరిజనవాడతో ఒక హరిజనుడు బాగుపడ్డాడో చెప్పండి ఎక్కడా లేదు హరిజనులు బాగుపడాలంటే ఎంతనో వారిని గురించి స్కీమ్స్ వేయాలి సోషల్ వెల్‌ఫేర్ అంటాడు సోషల్ వెల్‌ఫేర్ కూడ ఏమి ఉన్నది? హరిజనుల పేరుమీద ఎవరో హాస్టల్స్ పెట్టుకుంటారు దానిలోకూడ వేరేవాళ్ళు ఉంటారు ముఖ్యంగా హరిజనులు ఉంటారని కాదు ఒక్కొక్కరికి 8 10 హాస్టల్స్ ఉంటాయి. వాళ్ళు బస్సులు పెట్టుకుంటారు దానిపైన ఏవో చేసుకొని ఈ విధంగా హరిజనులు పేరుపెట్టుకొని బ్రతుకుతున్నారు అదే కాకుండా ఈనాడు హరిజనులని సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారు ప్రతి బ్రాహ్మణుడు, రెడ్డి ప్రతి ఒక్కరు ఈనాడు మేము హరిజనులం అంటున్నారు వాళ్ళకు అవసరం వచ్చినప్పుడు, లాభాలు పొందపలసి వచ్చినప్పుడు హరిజనులు. మాతో లాభంలేని జాగాలో వాళ్ళను కాలవాలి, వేలవాలి. ఇంక ఏమి చేసినా చేయాలి. మహాత్మాగాంధీ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కి వెళ్లినప్పుడు ఆయనను చూసి అక్కడివారు నవ్వుకోవడం మొదలుపెట్టారు—

గుడ్డలు లేవని, 'నంగా గాంధీ' అని ఆయనకు ఒక సిద్ధాంతం వుండేది —ఈ దేశప్రజలకు తినడానికి కావలసిన తిండి, కట్టుకోవడానికి అవసరమైన బట్టా దొరికేటంతవరకూ నేనీవిధంగానే వుంటాను అన్నారయన. ఆ ప్రకారంగా చూస్తే —స్వాతంత్ర్యం వచ్చిన యీ 22 సంవత్సరాలలో పూరిగుడిశెల్లో వుండే వారికి, చెట్లక్రింద వుండేవారికి ఎంతమందికి ఇళ్లు కలగజేశాము? కోటి రూపాయిల ఫండు ఒకటి హరిజనుల కొరకు పెట్టాము అన్నారు సోషల్ ఎల్ ఫేర్ అన్నాడు సోషల్ వెల్ ఫేర్‌లో మెడూల్డు కాస్ట్‌కు లాభం కలుగుతుందా? అంటే లేదు. అందువల్ల, వారికి లాభం చేకూర్చే విధంగా చేయండి లేకపోతే —యిది అనవసరం అదేగాక—ఇక్కడ, తెలంగాణాలో మేము ఉంటున్నాం— మీరు (ఆంధ్రులు) మాపై డామినేట్ చేస్తున్నారు ప్రతి దానిలోనూ వారే ఉంటున్నారు. సెక్రెటేరియెట్‌లోగాని, ఎక్కడ చూసినాపీరే అందువలన, తెలంగాణాను తెలంగాణావారికి యిచ్చేసి, మీరు (ఆంధ్రులు) ఆంధ్రకు వెళ్లిపోతే మనం అప్పుడు కలిసివుంటాము, అన్నదిన్నిలాగా వుంటాము ఇది సత్యం. అందుకు వెనువెంటనే ఏర్పాట్లుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ జి వెంకటరెడ్డి (ఏరచూరు) —అధ్యక్షా, గాంధీగారి జీవితచరిత్ర అంటే—భారతస్వాతంత్ర్య సమర చరిత్ర మేము స్వాతంత్ర్య సమర చరిత్ర చదివినప్పుడుగాని, గాంధీగారు, నెహ్రూగారు లేక ఏయితర స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న ఏ జాతీయ నాయకునియొక్క జీవితచరిత్ర చదివినా, ఒక్క డయినా చలనచిత్రాలు చూపించినా మాకు యిన్‌స్పిరేషన్ రావడం సహజం మనం ముఖ్యంగా అర్థంచేసుకోవలసినది —గాంధీగారు భారత ప్రజలయొక్క మనస్తత్వాన్ని అర్థంచేసుకని రాజకీయాలు నడిపారు, స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపారు. ఉప్పు సత్యాగ్రహంగాని, రామదండుగాని, బాయ్‌కాట్ ఫారిన్ గూడ్స్ మొదలైన ఉద్యమాలద్వారా —రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులను పారద్రోలాలని, భారతీయులందరినీ ఏకత్రాటిపై తీసుకొచ్చి యీ ఉద్యమా లన్నింటినీ నడిపారు భారత ప్రజలయొక్క మనస్తత్వాన్ని గొప్పగా అర్థంచేసు కుని, ఒక రాజకీయమైన విప్లవాన్ని ఆయన నడిపారు రెండవది—Truth is Non-voilence, Non-voilence is Truth, Truth is God, God is truth' ఈ సిద్ధాంతాన్ని అనుసరించే ఆయన భారతదేశంలో పొలిటికల్ రివల్యూషన్‌తో పాటుగా మానవసమాజములో ettincal గా కూడా నిర్దుష్టమైన విధానాలను, మానవ ప్రవృత్తిని నిర్ణయించాలని ఆయన ప్రయత్నం చేశారు.

ఇంక సోషల్ రిఫారమ్స్ వున్నాయి. ఆయన సంఘ సంస్కర్త ఆయన ఆరోజున చెప్పిన సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీకి, యీరోజున మనం అమలుజరుపుతున్న సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీకి చాలా తేడా వున్నదని మనవిచేస్తున్నాము గాంధీగారి ఆశయాలకు అనుగుణంగా—రాజకీయ కారణా లను దృష్టిలో పెట్టుకుని—ఈ సోషలిస్టు సమాజాన్ని నిర్మించలేదనే అభిప్రాయం వారికి వున్నది ఈ భూసంస్కరణల గురించి ఆయన ఒకటి చెప్పాడు "Land belongs to Gopal" అన్నారాయన అంటే—యీ భారతదేశంలోవున్న భూమి అంతాకూడా గోపాల్‌కు సంబంధించినది, అంటే భగవంతునికి సంబం

ధించినది—యీ భూమిపై అందరికీ సర్వాధికారాలూ వున్నాయి—యీ భూమిని అనుభవించడానికి అన్నట్టువంటి మహానుభావుడాయన ఆ విధంగా రాజకీయాలైతేనేమి, సాంఘిక సంస్కరణలైతేనేమి, అన్ని విషయాలలోను ఖరీదయిలందరినీ ఒక త్రోవపైకి తీసుకొచ్చి నిలబెట్టారు

చివరిగా ఒక్క విషయాన్ని చెప్పి ముగిస్తాను అసలు గాంధీగారి డిసైపుల్ అనేవ్యక్తి ఎవరయినా వున్నారంటే—అయన—యీదేశపు ఆర్థిక, రాజకీయ విషయాల సన్నిహితుని పూర్తిగా అర్థంచేసుకుని, గాంధీగారు చెప్పిన సిద్ధాంతాలను కొంతవరకైనా అమలు జరపడానికి ప్రయత్నం చేసినటువంటివారు—నెహ్రూగారేనని నా అభిప్రాయం. కానీ యీనాడు అటువంటి నాయకుల కొరత మనకు ఏర్పడింది. Means to the end అని వారు ఏవిధంగా దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి ప్రయత్నించారో ఆ మార్గాలను దృష్టిలోపెట్టుకుని యువతరం వివిధ రాజకీయపక్షాలు నిస్వార్థంగా ప్రయత్నించినట్లయితే, యీ దేశం తప్పక సౌభాగ్యవంతం అవుతుందని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను

డాక్టర్ టి వి యస్ చలపతిరావు (విజయవాడ ఈస్ట్) —అధ్యక్షా, చాలా సంతోషం—మన జాతి పితకు యీ రోజున జోహార్లు అర్పించడానికి, తమరు యీ కార్యక్రమం కొరకు సభానాయకులతో సంప్రదించి ఏర్పాటు చేసినందుకు కాని, అదే సమయంలో విచారం ఎందుకంటే—మన జాతి పితకు ప్రపంచమంతా జోహార్లు అర్పిస్తున్నది రానున్న రెండు రోజులలో సరిహద్దు గాంధి అని పేరు పొందిన అబ్దుల్ గఫార్ ఖాన్ అఫ్ఘనిస్తాన్ నుండి మన దేశానికి వచ్చి యీ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అదే సమయంలో మన సభ యీ కార్యక్రమాన్ని తీసుకోవడం తన ధర్మాన్ని తాను నిర్వర్తించినట్లు అవుతున్నది అయితే విచారం ఎందుకంటే—నిన్న యీ సభ యొక్క attendence చూడండి—తుమించండి కామెంట్ చేస్తున్నందుకు ముఖ్యంగా ట్రెజరీ బెంచెస్‌లో—నిన్నటి రోజున ఎంతమంది మంత్రులు, ఎంతమంది సోదర సభ్యులు హాజరైనారో గమనించండి—మనజాతిపితకు జోహార్లు అర్పించే యీ సమావేశానికి ఎంతమంది హాజరైనారో చూస్తే—జాతి పితకు మనం అర్పిస్తున్న జోహార్లు ఏమేరకు వుపయోగపడతాయోనని నాకు విచారం కలుగుతున్నది ఈ విషయం చెప్పవలసి వచ్చినందుకుకూడా నేను చాలా విచారపడుతున్నాను ఇటీవల నేను ఒక చోట చెప్పినట్లుగా—ఈ శాసనసభలో వున్న తత్కమే శాసన సభ బయట వున్న ప్రజలలో కూడా వున్నది అనడానికిగాను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను—ఒక విషయాన్ని గాంధీగారి పిలుపునిని, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, అన్ని రకాలైన త్యాగాలూ చేసి, అస్థిపాస్తులు పోగొట్టుకుని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఏవిధమైన ఆదరణకూ అర్హుడుకాని ఒక అభాగ్యుడు యిటీవల మరణించాడు ఆ అభాగ్యుని కుమారుడు పితృకర్మలు చేయడానికి నిర్ణయించుకున్నాడు. నిర్ణయించుకుంటే—అతనికి సహాయం చేసిన వారెవరూ లేకపోయినారు అందువల్ల అతను పెంటనే, ఆపూరిబయట వున్న బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు ఆత్మహత్య చేసుకునే ముందు బావిబయట ఒక కార్డు పెట్టాడు. దానిపై అతను ఏమి వ్రాశాడంటే—

మాతృభూమి దేశస్వాతంత్ర్య పోరాటంలో సర్వం త్యాగం చేసిన మహాపురుషుడు అని అందరూ ఒప్పుకుంటున్నారు కాని ఆయన చనిపోయే ఆయన ధర్మకాండకు శాపనిస్తే—దమ్మిడీ కూడా యివ్వడానికి ఎవరూ ఒప్పుకోలేదు ఇలాంటి అభాగ్యుని దేవునిగా పట్టిన మనం ఈ ప్రపంచంలో వుండవలసిన అవసరంలేదు, అని ఆత్మహత్యా చేసుకుని చచ్చిపోయాము ఆ తరువాత గ్రామస్థులంతా బైటికొచ్చారు మేళం పెట్టి ఆచార కర్మాన్ని పూర్తిచేసి, దహనసంస్కారాలు చేశారు ఇది ఎందుకు చెబుతున్నానంటే—గాంధీగారికి పోస్టల్ అర్చించడం అవసరమే, కాని గాంధీగారికి అర్పిస్తున్న శ్రద్ధాంజలి వెనక మనమున్నత్వాన్ని కూడా యీ సమయంలో పరిశీలించడం అనుచితం కాదని నేను యీ వాక్యాలు తమదృష్టికి తీసుకురావడానికి ప్రయత్నించాను ఈ ప్రయత్నాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ఇందులో రెండో మాటలో ఏమున్న లేకపోయినా మీరు నన్ను ఎందుకు ఆహ్వానించారని His unparalled political genius brought about an unique reconciliation between the political and spiritual aspects of human life and adumberated the concept of Ram Rajya as the result of its fusion ఈ పేరా నన్ను ఎక్కువగా ఎందుకు ఆకర్షించిందంటే - ఈ నాడు ప్రపంచంలో వున్న చారిత్రక పరిస్థితి వందల్ని చూడాపు రెండు వందల సంవత్సరాలు ఇండస్ట్రియల్ రివల్యూషన్ తరువాతనే యీ చారిత్రక ప్రారంభమైంది ఇండస్ట్రియల్ రివల్యూషన్ ప్రారంభమైన తరువాత యూరప్‌లో—మొట్ట మొదట పెట్టిన థర్డ్ పేపర్ ఆడం స్మిత్ వారేమన్నారంటే—"అంతా కూడబెట్టుకోవలసిందే, సిరిసంపదలు వారే అనుభవించవలసిందేనని తరువాత Thomas Malthus గారు— అభిప్రాయాలు వెలిబుచ్చారు అయన ఏమన్నారంటే—"there are more mouths than food" అన్నారు. ఇప్పుడు మనం చెబుతున్నదే - ప్రపంచం సాధించిన అభివృద్ధినంతా సమానంగా అందరికీ ఎందుకు అందించలేక పోతున్నామంటే పాపులేషన్ పెరిగిపోవడంవలన ఈ విషయాన్ని Thomas Malthus గారు అప్పుడే చెప్పారు

ఆ తరువాత కారల్ మార్క్స్ వచ్చారు ఆనాడు ఐరోపా దేశంలో ఇండస్ట్రియల్ రివల్యూషన్‌వల్ల వర్ధిల్లిన ఎక్స్‌పాయిటేషన్ను దుర్భరమైన మానవత్వానికే దూరం చేస్తున్నదని గ్రహించినందువల్ల ఆయనవచ్చారు కారల్ మార్క్స్ కాలంలో వారి సిద్ధాంతాలను అమలుపరచి దేశం పరిపాలనబడలేదు మన గాంధిగారుకూడా ఆ కోవకు చెందినవారే మెజీనియా జాన్స్, స్పిరిచ్యుయలిజాన్ని సింథసైజ్ చేసిన మహా యుగపురుషుడు మహాత్మాగాంధి ఆయన పెద్ద పెద్ద ఆర్థిక శాస్త్రవేత్తల కోవకు చెందినవారు రామరాజ్యం స్థాపించాలన్నారు రామరాజ్యం అంటే సర్వేజనాః సుఖినోభవంతు అని దానికి ఎంత దూరంలో వున్నామో మనం మైక్రోస్కోపు పెట్టి ఎంతసేపు దగ్గరలో వున్నట్లు గమనించడం లేదు ఈ ఔషధాలన్నింటి సందర్భంలో పాటించి కొంచెం గుర్తు చేసుకొని, ఆ మార్గంలో పోవటానికి యీ వేళ కంకణం కట్టుకున్నట్లయితే అర్థం వుంటుందేమో ఔషధాలు ఔషధాలే మన పాలసీలు మన పాలసీలే అనుకుంటే ఇంకా నేనేమి చెప్పాలిలే ఏమీ చెప్పవలసిన పనిలేదు ఇబ్బుగా వున్నవారు ఒకరి దగ్గరకు వైద్యానికి వస్తారు ఆ డాక్టరు దగ్గర నయం కాకపోతే ఇంకొక చోటకు వెడతారు

Masses who are now crushed up under grinding poverty are being treated by parliamentary democra y పార్లమెంటరీ డెమొక్రసీ ట్రీట్ అవుతున్నవారికి రిలీఫ్ రాక, ఈ వైద్యం ఎంతకాలం పోతే దీని పద్ధతికి పోవలసి వస్తుంది Then, they have to choose another Doctor and that Doctor may be a Doctor who believes in re olution అంటారనే నిన్న నరసింహారెడ్డిగారు చాలా గంభీరమైన ఉపన్యాసం ఇచ్చారు, యూ వేర్ గాంధీ గారిని గురించి ఏమి మాట్లాడతారోనని చాలా ఎగ్జైటింగ్‌గా కూర్చుని వింటున్నాను గాంధీగారి భావాలలో కించిత్ వైరుధ్యం ఉన్నా వారు అందరినీ కూడా అహింసాయుతంగా ఫైటింగ్ స్పిరిట్ ఇవ్వడానికి ప్రయత్నించారు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంలో ఇంకా ఎక్కువ వారి గురించి మాట్లాడే ట్రూత్ వాళ్ళ పెయ్యలెక్కువ తాత్పర్యం ఉన్నది కాబట్టి చెప్పారుగా మాసెస్‌ను డిజార్గనైజ్ చేశారు వెళ్ళిపోయారు అని ప్రశ్నించడానికి కొంచెం ఆస్కారమివ్వలేదు, ట్రూత్ వాళ్ళ పెయ్యలెక్కువ కూడా వాస్తవమే అని వారు అంత పురాతనమైనవని ఆ పార్టీ సింపుల్ లివింగ్ హైథింకింగ్ అన్నారు కానీ, ఇప్పుడు హైలివింగ్ అండ్ లోథింకింగ్ ఉన్నది అని ఎకనామిక్స్ ప్రొఫెసర్ లార్డ్ కీన్స్ గారికన్నా ఇంప్లిమెంటేషన్‌లో ఎక్కువ చెప్పారు Happiness can be equated to positions divided by desires మొదటి ప్రణాళికలో లక్షాధికారులు పుట్టారు, ఇప్పుడు వారి ప్రణాళికల మధ్యలో 60 లక్షలవారయ్యారట్టుపట్టికి అప్పుడు ఒక్కరుంటే ఇప్పుడు కుటుంబంలోని సభ్యులందరికీ అన్నివారులూ ఇవ్వాలంటున్నారు గాంధీగారు చెప్పిన సింపుల్ లివింగ్ అండ్ హైథింకింగ్ మనం ఆచరణలో పెట్టివుట్లయితే ఈ పంచవర్ష ప్రణాళికలు నిరుపయోగమని నరసింహారెడ్డిగారూ సి వి కె రావుగారు మాదిరి విమర్శించడానికి అవకాశం లేకుండా వుండేది నేను అదృష్టవశాత్తూగాని, దురదృష్టవశాత్తూగాని ఈ శాసనసభలో సభ్యుడుగారాకడం జరిగింది అప్పటినుంచికూడా ఏదోసేధగా గాంధి సిద్ధాంతాలను ఇప్పుడున్న ఈఅవకాశంలోనే అన్నిగవర్నమెంటు పాలసీలలోనూ ప్రవేశపెట్టాలని ఎంతో కృషిచేశాను, తమకుతెలుసు ఎస్టిమేట్సు కమిటీ చైర్మన్‌గా మీరూ, సభా వాయకలూ నాకు అవకాశంయిచ్చారు ఆరిపోస్టులలోకూడా నేను గాంధిజం ఈనాటివరకూ ప్రజంటు చేయడానికి ఎట్లా వాలిడ్ అవుతుందనేది చెప్పినప్పటికి అవి అట్లాగే పుస్తకాలలోనే వుండిపోయాయి ఈవేళ రాష్ట్రపతి గిరిగారు కూడా చెప్పారు ఈ వాడు మనకున్న సమస్త సమస్యలకూ పరిష్కారమార్గం గాంధిమార్గమనిచెప్పారు ఈ నాడు మనం, ప్రభుత్వంకూడా ఈతోహోర్ల తోపాటు వారిసిద్ధాంతాలను ఏమేరకు అవకాశంవుంటే అమేరకు ఆచరణలోపెట్టి వారికి నిజమైన శ్రద్ధాంజలి సమర్పించడం అవుతుందని, అదినన ధర్మమని నేను అభిప్రాయపడుతూ తమదృష్టికి తీసుకురావడానికి నేను సాహసించాను

శ్రీ జి వి అప్పారావు (జామి) —అధ్యక్షా, పూజ్యబాపూజీకి ఈవేళ తోహోర్లర్పించే అవకాశం లభ్యమైనందుకు నాకు చాలాసంతోషం, మన ప్రభుత్వం చేసేదాంట్లో ఈఒక్కటైనా మంచిపనిచేస్తున్నందుకు నేనుముఖ్యమంత్రి

గారి నభినందిస్తున్నాను అసలు మహాత్మ గాంధీ గారు ఏమిటి అని మన ఊహించటప్పుడు ఆధునిక మానవప్రపంచానికి ఒక మహోజ్వలమైన విశ్వ విద్యాలయం ఆయన మానవజీవితానికి ఒక నిఘంటువు అంతేకాదు. ఆయన ప్రపంచానికి ప్రసాదించిన మహాత్ముడు, లోకోత్తర పురుషుడు ఆయనను గురించి ఏమీ మాట్లాడకోవడం మంచిదే ఆయనకు మనఃపూర్వకమైన నమస్కరించడమే మనకర్తవ్యం, విద్యుక్తధర్మమని మనవిచేస్తున్నాను మహాత్మా గాంధీజీ ఈ మానవ విశ్వవిద్యాలయంనుంచి ఒక మహత్తరమైన శక్తిని సృష్టించారు అవి సత్యం, అహింస, ఈ విశ్వవిద్యాలయంలో పరిశోధించి ఈ సత్యాగ్రహ అస్త్రాన్నికూడా ఆయన బయటకు తెచ్చారు ఆయన అప్పుడప్పుడు చెబుతూవుండేవారు—సత్యాహింసలు రెండూ నాకు ఊపిరి తిత్తులు అని రామనామం నాకు ఉచ్ఛ్వాస నిశ్వాసాలని చెప్పారు సత్యాహింసలలోవున్న ప్రజ్ఞా విశేషాన్ని ఆయన అనేకసార్లు అనేక సందర్భాలలో, అనేక భాషలలో మానవలోకానికి అందించారు మహత్తరమైన సత్యాగ్రహాస్త్రంలోని ప్రజ్ఞావిశేషాలను కూడా ఆయన లోకానికి చాటిచెప్పారు మన భారతీయ గ్రంథాలలో మనం బ్రహ్మాస్త్రమనీ, బ్రహ్మశస్త్రమనీ చదివాము. అవి మహామహులు, తపోధనులు సృష్టించిన అస్త్రాలు శివస్తోత్రం చేయనిదే పాశుపతాస్త్రం కదలదు బ్రహ్మస్తోత్రం చేయనిదే బ్రహ్మాస్త్రం పనిచేయదు అట్లాగే ఈనాడు సత్యాగ్రహాస్త్రాన్ని ప్రయోగించాలంటే మహాత్ముని నామం జపించనిదే పనిచేయదు, అది నిష్ప్రయోజనం అయిపోతుంది మహాత్ముడు తన తపోనిష్ఠవల్ల అందించిన మహాస్త్రంఇది మహాత్ముని జీవితంలో ఈనాడు కనీవినీ వుండని ఒక విశిష్టతవున్నది మనోత్ముడు రామనామంలోపుట్టి, రామనామంలోనే పెరిగాడు తుదకు రామనామంలోనే ఆయన హరించిపోయాడు రామనామంలేనిదే ఒక్క నిమిషంకూడా నేను బ్రతకలేనని కూడా ఆయన అనేకసార్లు చెప్పారు ఆఖరి లోకాన్ని విడిచిపోయేటప్పుడుకూడా ఈకాంగ్రెసు ఎక్కడవున్నదనిగాని, ఈదేశ అధినేతలు ఎక్కడవున్నారనిగాని, హోంమంత్రి ఎక్కడవున్నాడనికాని, నిత్యం ఆయన ఆశ్రయించివున్న సహచరులు, అనుచరులు ఎక్కడ వున్నారనికాని అయన వ్యక్తపరచలేదు మూడుసార్లు హేరాం, హేరాం, హేరాం అనిచెప్పి ప్రాణాలు విడిచిపెట్టారు ఆయన దీనివల్ల నిస్వార్థం, నిస్సంగత్వంలోవున్నగొప్పతనం రుజువైంది. ఆధ్యాత్మిక తత్వవేత్తలు ఏ రకంగా నిర్వాణం పొందారో ఆ రకంగానే ఆయన నిర్వాణం పొందారు. అయనభారత దేశానికే కాదు, యావత్ మానవ ప్రపంచానికి ఆయన అందించినవరందేశం ఒక్కటే-రామరాజ్యం కావాలని ఎందుకు రామరాజ్యం కావాలని మహాత్మాగాంధీ చెప్పారు? మరొక రాజ్యం కావాలని ఎందుకు అనలేదు? మరొక హరిశ్చంద్ర రాజ్యం కావాలనికాని ఆశోకుని రాజ్యం కావాలనికాని ఎందుకు అనలేదు? ఆ రాజ్యాలలోని ధర్మాలు అనుసరించాలని ఎందుకు చెప్పలేదు? రామరాజ్యం కావాలని అన్నారు. దీనిని గురించి నాకు చాలాకాలం ఆలోచన స్ఫురించలేదు. కాంగ్రెసులో ఉన్న రోజులలో అందరూ రామరాజ్యం కావాలంటే నేనుకూడా రామరాజ్యం అనేవాణ్ణి. ఎవరైనా

ధర్మంజాలక రామరాజ్యం అంటే ఏమిటంటే జంగుబాను దగుల్బాజీ [illegible] ఎందుకు మహాత్మాగాంధీ రామరాజ్యం కావాలన్నారని పరిశోధించి ఆలోచించి వలసి వచ్చింది రాముడు రాజ్యంలో భోగం అంటే త్యాగానికి ఎక్కువ విలువ ఇచ్చాడు శీలానికి నిస్వార్థతకు ఎక్కువ విలువ ఇచ్చాడు అందుకే రామరాజ్యం కావాలన్నారు అందులోని విశిష్టత ఏమిటంటే—నిపర్యదేవాన్ ఎధవా నిచవ్యాలక్ష్యతం భయం నవ్యాతిజం భయం వాపి రామే రాజ్యం అన్నారు. ఇది రామరాజ్యంలోని విశిష్టత. నిపర్యదేవాన్ ఎధవా—అశ్రువులు మిరడాలచేత నైధవ్యం అనుభవించే స్త్రీలు ఎంత మాత్రం కూడా వారాజ్యంలో ఉండరని అయన చెప్పారు నచవ్యాలక్ష్యతం భయం—పిన్న వయస్కులచేత ఎవరూ భయం పొందవలసిన పనిలేదు అన్నారు నవ్యాతిజం భయం వాపి—ఎవరైనా జబ్బు వస్తుందని అనుకోడానికి వీలులేదు అన్నారు ఇది రామే రాజ్యం అనుశాసనం. ఇది రామరాజ్యంలోని విశిష్టత. మహాత్మాగాంధీ ప్రత్యేకంగా ఈ రామరాజ్యం కావాలని ఎందుకు ప్రబోధించాడో మీరొక విషయంచెబుతాను రాముడు రాజ్యానికి విలువ యివ్వలేదు సరిసదా, ధర్మానికే విలువ యిచ్చాడు ఆయన అనోరాత్రాలు ధర్మ సంస్థాపనకు మాత్రమే కృషి చేసాడు. ధర్మానికి భంగం వస్తే సహించలేదు. రావణుడు అరణ్యానికి వెళ్ళినప్పుడు భరతుడు వెళ్ళి రాజ్యానికి రావలసిందని ఎంత రాముడు ఒక విషయం చెప్పాడు నంచన్ చభ్యతిదే సూర్యే నంచన్ చస్తపి తీరపం ఆయుఃక్షీణం న జానంతి కిమభ్రజ్ఞనితఃవరం అంటే ఏమిటి? భరతా, సూర్యోదయం అవుతున్నదని సంతోషపడుతున్నావు కాని ఆయువు క్షీణించి తరిగిపోతున్నదనే ఆలోచన లేకండా పోతున్నది క్షణక్షణం ఆయువు తరిగిపోతుందని ఈ లోకాన్ని విడిచి వెళ్లే తరుణం ఆసన్నం అవుతోంది కనుక యితర విషయాలుకాక ధర్మం గురించి ఆలోచించాలి సర్వే క్షయాంతి నిచయా—సమస్తం క్షయం కోసమే అనేది తెలుసుకోవాలి అలాగే పతనాంత స్సముచ్ఛ్రయాః—పైకి ఎగరడం క్రిందకు పడడానికే అని గుర్తించుకోవాలి సంయోగా విప్రయోగానంత—కలియక విడిపోవడానికి మాత్రమే అని జ్ఞాపకం ఉంచుకోవాలి మరణాంచ జీవితం—పుట్టడం చావు కోసమే అని గుర్తుపెట్టుకోవాలి రాజ్యకాంక్షకంటే ఆధ్యాత్మిక పరంగా మానవుడు బ్రతకడం ముఖ్యం అని రాముడు చెప్పాడు. మానవులకు మహాత్మాగాంధీ ఈ విషయాలనే ప్రభోదించాడు సత్యం, అహింస అనే బ్రహ్మాస్త్రాలు మనకు ప్రసాదించాడు అహింస అంటే ఏమిటో ఆయన చాలా చక్కగా చెప్పారు అహింస అనే అస్త్రాన్ని ప్రయోగించడానికి వీలుపడదు పనికిరాదని చెప్పారు In the presence of superior group force one feels helplessness Would he be justified in using just force to prevent the perpetration of violence ? అని అడిగితే To feel helplessness in the presenc of superior group force is not non-violence but cowardice. అని మహాత్ముడు సమాధానం చెప్పాడు. వీరికిపందలు, చేతకానివాళ్ళు అహింస అనే అస్త్రాన్ని ముట్టుకోడానికి పనికిరాదని తెలిపారు. [illegible] అనే అద్వితీయ శక్తిని దేశానికి ప్రసాదించారు. [illegible] చూపు అవుతున్నావు అన్నాడు [illegible] కట్టడం చాలా అవసరమని

మహాత్మాగాంధీ ప్రభోధించారు ఈ రంగంగా అనేకమైన ధర్మ సూత్రాలను ప్రభోధించారు ఒక విషయం తమకు జ్ఞాపకం చేస్తాను లోకోత్తర పురుషులున్నారంటే వారు చెప్పిన మాటలు శాశ్వతంగా జరుగుతాయి

ఎన్ని పర్వతాలు బద్దలు కాకపోవు,
ఎంత పాటలు పతివాల మ్రుచలగునో,
ఎన్ని కోడి జగిలి కాపర్యమునునో,
ఏ గానుగ నాడే ధరణి వీజము

అందుచేత మహాత్మాగాంధీని దేవునిగా ఆరాధించడంలో ఎంతమాత్రం సంకోచం లేదని మనవిచేస్తున్నాడు అయితే చెప్పింది వేదం అనది ఆడమన్న ప్రకారం పోతే దయింది అందుచేత చెప్పినది లోకోత్తర పురుషులు అయన చెప్పింది వేదాలు కావడం మహాత్మాగాంధీ గారి లోకోత్తర పురుషులున్న కాలంలో వసించడం, అయినప్పటికీ ఆ విషయం మహా లోకోత్తరమైన అదృష్టంగా చెప్పుకోవలసిన ప్రమాణాలు సంకోచం లేకుండా మనవిచేస్తున్నాను రామరాజ్యం రావాలని మహాత్మాగాంధీ చెప్పారంటే రాముడు తన రాజ్యంలో కుక్కకు కూడా న్యాయం చేశాడు మన శాస్త్రాలు ఈ విషయం చెబుతున్నాయి రామాయణంలో ఉన్నది చెబుతూ తలకాయి పగిలిన ఒక కుక్క రాముని వద్దకు న్యాయం కావాలని వెళ్లడం గురించి ప్రస్తావిస్తూ ఈ కుక్క రాముని వద్దకు వెళ్ళడం ఏమిటి, వెళ్ళాడట అన్నాడు నీవు పోయి రాముడిలో ఫిర్యాదు చేస్తావని చెబుతావా, లేక ఎన్నో ప్రవేశించమంటావా అని చమత్కారంతో అతడు చెంపపేటు రాముడితో చెప్పాడు రాముడు తన సంస్థానంలో ఉన్నాడు పండితులున్నారు కుక్క తమ దర్బారుకోసం నిరీక్షిస్తున్నదని వెళ్ళి చెప్పగానే కుక్క నన్ను రమ్మంటుంది ఏమి అవ్యాయం అని రాముడు కొంచెం ఛలోక్తిగా అన్నాడు దగ్గర ఉన్నవారు రామచంద్రా, కుక్క రమ్మంటే నీవు వెళ్ళడం ఏమిటి, వెళ్ళడానికి వీలులేదు అన్నారు కుక్క రమ్మనకపోతే, కుక్క ఇక్కడకు రావలసివస్తే మీరందరు అనుకుంటారు, కనుక మనం వెళ్ళడం అవసరంకాదా అని రాముడే వెళ్లాడు విచారణ చేసినాడు ఒక యోగి కుక్కను కొట్టినాడు. నేను పోతూంటే అతడు తప్పుకుని నాకు త్రోవ యిచ్చాడు నేనే తప్పుకున్నాను. అడ్డం వచ్చినానని కొట్టినాడు — ఇది కుక్క చెప్పింది అప్పుడు కూడా ట్రాఫిక్ రూల్సు ఉన్నాయి వాడి నీచపు జన్మ కాబట్టి వేనే తప్పుకోవాలి, ఆయన తప్పుకున్నాడు కాబట్టి వేను గాభరా పడ్డాను, నన్ను కొట్టినాడు, ఆయన తప్పుకోవలసిన అవసరం, ధర్మం లేకపోయినా తప్పుకున్నాడు కనుక ఆయనదే తప్పు అన్నది రాముడు ఏమి శిక్ష వేయాలో కూడా చెప్పు అన్నాడు తిరుపతి దేవస్థానంలో ట్రస్టీగా వేయాలని అన్నది ఈ ప్రమోషను ఇస్తున్నా వేమిటి అంటే తిరుపతి దేవస్థానంలో పనిచేస్తే — గత జన్మలో నేనూ పని చేసాను — దేవుని డబ్బు హరించడం వల్ల ఈ నీచపు జన్మ వచ్చింది, అందుచేత ఆ ప్రమోషను ఇప్పించమని చెప్పింది ఇది మన చరిత్ర కుక్కకు కూడా న్యాయం ఇచ్చిన మహానుభావుడు కనుకనే మహాత్మాగాంధీ కూడా రామరాజ్యం కావాలని

చెప్పినాడు ఇటువంటి లోకోత్తర పురుషుల కారణంగా మనకు స్వతంత్రం వచ్చింది అచంద్రార్కం మానవ జాతి ఉన్నంతవరకు మహాత్ముని నామాన్ని స్మరిస్తూనే ఉంటారు ఆయన యిచ్చిన మహత్తరమైన అస్త్రాలను ప్రయోగిస్తూనే ఉంటారు ఆయనకు తోహ్ఫా ఇవ్వడం సమంజసమైనదని మనవి చేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో నేను పూర్ణంగా ఏకీభవిస్తూ వెలువు తీసుకుంటున్నాను

శ్రీ వి గున్నయ్య (పాతపట్టణం) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను మహాత్మాగాంధీ శాంతిదూత, పుణ్యమూర్తి అటువంటి మహాత్మాగాంధీకి ఏ విధంగా సంస్మరణ మన శాసన సభ తమ ద్వారా మహాత్మునికి అంజలి అర్పించడం ఎంతో ఆనందమైన విషయం నాలుగు కోట్ల జనం తరపున శాసన సభ్యులం అందరం హృదయపూర్వకమైన నమస్కారములు చేస్తున్నాము ఇప్పుడే గౌరవనీయులైన అప్పారావుగారు చెప్పారు రామరాజ్యంలో ఏ ఒక్కరికూడా న్యాయం జరగలేదని పేరే చప్పబడిన అవసరం లేదు ఇప్పుడు మన రాష్ట్రంలో మహాత్మాగాంధీగారి పేరులోనే ఎంతో శాంతియుతంగా వెళ్ళిపోయింది ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిదిమాసాలనుండి ఏదో మనలో చిన్న చిన్న కలహాలు వచ్చాయి ఈ కలహాలు లేకుండా పోగొట్టడానికి శాసన సభ ఒకటిగాని మరొకటిగాని పాదయాత్రచేసి ప్రశాంతమైన వాతావరణం కలిగించి మహాత్మాగాంధీగారి ఆదర్శాలను ప్రజలలో ప్రచారం చేయాలని రేపు అక్టోబరు రెండో తేదీనుంచి 10 రోజులు ఈ కార్యక్రమం జరగాలనీ 28 మంది మంత్రులు రెండు గ్రూపులుగా గ్రామాలకు వెళ్ళి రాష్ట్ర నాయకత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన ప్రజలలో ఉన్న ఉద్రేకాన్ని చెడ్డభావాన్ని తొలగించడానికి ఒక వారంరోజులపాటు పాదయాత్ర చేయాలనీ ప్రశాంతమైన వాతావరణం తీసుకురావాలనే పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారికి, మంత్రివర్గ సభ్యులకు వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను అస్పృశ్యత నివారణకు మహాత్మాగాంధీగారు ఎంతో కృషిచేశారు అని ఈ తీర్మానంలో ఉంది. హరిజనులు అనే పేరుకూడా మహాత్మాగాంధీగారు ఈ అస్పృశ్యులకు ఏర్పాటుచేశారు. ఈ ప్రభుత్వంలో హరిజనులు అంటే స్కాలర్‌షిప్స్‌గాని యితర పదవులుగాని దొరకడం లేదు షెడ్యూల్డు కులాలు అంటే వస్తున్నాయి. అందుచేత షెడ్యూల్డు కులాలు అనే పేరు తీసి హరిజనులు అనే పేరు మార్చి హరిజనులకు సౌకర్యం కలుగచేయాలి. అస్పృశ్యులు హరిజనులు దేవుని పుత్రులు అని మహాత్మాగాంధీ పేరు పెట్టారు ఆ పేరునే షెడ్యూల్డు కులాలను హరిజనులక్రింద పేరుమార్చి అన్నివిధాల సౌకర్యం యివ్వడానికి గాంధీజీ శతజయంతి సందర్భంలో ప్రకటన చేయాలని నేను వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను తదుపరి విషయం. అస్పృశ్యత చాలవరకు పోయింది, అధ్యక్షా. మాటికి 60 వంతులు పోయింది. ఇంకా 40 వంతులు గ్రామాలలో చూలా ఉంది. హరిజనుల బట్టలు తాకితే గుంజడు, మంగలి క్షౌరం చేయడు అటువంటి ప్రదేశాలు కూడా యింకా ఉన్నాయి. కొన్నిచోట్ల హోటల్సులోకి రానీయనటువంటి పరిస్థితులు కూడా

ఉన్నాయి. ఈ సందర్భంలో నా సూచన ఏమిటంటే మంత్రులు పర్యటన చేసేటప్పుడు శతజయంతి సందర్భంలో హరిజనవాడలకు వెళ్ళి అక్కడ వారితో భోజనంచేసి నాటికి నూరుపాళ్ళు అస్పృశ్యత పోయిందనే అభిప్రాయం కలిగించడానికి మంత్రివర్గసభ్యులందరూ పూనుకొని శాసనసభ్యులుకూడా పూనుకోవాలని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను గాంధీగారు యిచ్చినటు వంటి 14 సూత్రాలలో అంటరానితనం పోవాలనే విషయం చాలా ముఖ్య మైనటువంటిది అంటరానితనం ఉన్నంతకాలం మన స్వరాజ్యం వెనకకు పోతుందని గట్టిగా చెప్పక తప్పదు ప్రముఖ నాయకులు, ప్రజానాయకులు కృషిచేసి గాంధీగారి ఆశయాలు నెరవేర్చాలని తమ ద్వారా శాసనసభ్యులను, ప్రభుత్వాన్ని కోరుతూ తమకు హృదయపూర్వకంగా నమస్కరిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె బుచ్చిరాయుడు (కొప్పూరు) —అధ్యక్షా, గాంధీగారిని చూచే భాగ్యం కలిగినవారిలో నేను ఒకడను వాకు ఆ భాగ్యం కలుగలేదు అయినా గాంధీగారియొక్క జీవితం, గాంధీగారి యొక్క నిస్వార్థత, గాంధీగారి యొక్క దేశ సేవ మాత్రం ప్రతి భారతీయునిలో ఎప్పుడూ కూడా ఈ తరంవారుగాని ముందుతరాలవారుగాని మరచిపోనివిధముగా ఉంటుందని మనవిచేస్తున్నాను. కాని ఈ రోజు గాంధీజీ సెంటినరీ సెలబ్రేషన్సు చేస్తున్నాం అంటే సరిగా యిదే సంవత్సరంలో మన దేశంలో ప్రతి రాష్ట్రంలో అనేక రకాల కల్లోల పరిస్థితులు ప్రజలలో ఒకవిధమైన నిరాశా నిస్పృహలు ఎక్కువగా ఎప్పుడూలేనంతగా ప్రబలడం శోచనీయం గాంధీగారి ఆశయాలద్వారా ప్రభావితులమై దేశ పురోభివృద్ధిని తీర్చిదిద్దుకోవాలనే విషయంలో ప్రతివారు ఆలోచించి సరియైన విధముగా తీసుకురా పోతే మన దేశ స్వాతంత్ర్యం యొక్క విలువగాని గాంధీ గారి ఆదేశాలకుగాని ఏమీ ప్రతిఫలం ఉండదు మళ్లా అధోగతికి వెళ్లడం ఖాయం అని మనవిచేస్తున్నాను ఎందుచేతనంటే మనకు స్వాతంత్ర్యం కావాలని గాంధీగారుగాని ఎవరూ కాని ఎందుకు కోరారంటే యింగ్లీషువారిని పారద్రోలి మన దేశప్రజలను మనమే పరిపాలించి సాంఘికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా వెనుకబడి ఉన్నవారందరినీ ముందుకు తీసుకువచ్చి దేశ పురోభివృద్ధి కొంతకోసం స్వాతంత్ర్యం కావాలని ప్రతి భారతీయుడు కోరడం జరిగింది 22 సంవత్స రాలలో ఆ మాట పూర్తిగా పాటించడం జరగలేదు. నూటికి నూరుపాళ్ళు వ్యతిరేకంగా జరిగిందనే భావం ప్రతి ఒక్కరిలో ఉంది వచ్చిన స్వాతంత్ర్యాన్ని స్వాతంత్ర్యంగా భావించడం లేదు ఈనాడు ప్రజలు దేశ స్వాతంత్ర్యము ఉనికిని భద్రపరచుకోవాలనే భావం కలిగించాలి నూటికి నూరుపాళ్ళు భారత దేశం అంటే వాది అనే భావన కలగాలి ఈ నాడు 80 శాతము వెనుకబడి ఉన్నారు వారికి ఆర్థికాభివృద్ధి రానంతకాలం వారికి స్వాతంత్ర్యం రానంత కాలం స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పి ఉపయోగం లేదు అది కేవలం కాగితం మీదనే ఉంటుంది ఆర్థికంగా వేదవారికి సమానత్వం రావాలి. అప్పుడే గాంధీ గారి ఆశయం నెరవేరుతుంది.

గాంధీజీ సిద్ధాంతాలు గాని, గాంధీజీ గాని ప్రజలకు దూరం అవుతున్నారు అంటే కాంగ్రెస్ పార్టీ అని చెప్పుటనే వారి వల్ల, కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల జరుగుతున్నదని చెప్పబడినట్లుంది గాంధీజీ టోపీకి ప్రజలలో చెడు అభిప్రాయం వచ్చినది అంటే ఈవాడు కాంగ్రెస్‌పార్టీ అని చెప్పుటనే వారు గాంధీజీ టోపీకి ఎంత అన్యాయం చేస్తున్నారో అర్థంఅవుతుంది. ఈ చెడ్డ అభిప్రాయము ప్రజలలోనుంచి పోవాలిఅంటే కాంగ్రెస్ నాయకులు మంచిగాఅయినా వుండాలి. లేకపోతే వారి శిష్యులమని చెప్పుకొనడము మానివేయడమైనా చేయాలని మనవి చేస్తున్నాను

శ్రీ ఎ భాస్కరరావు (శంకిపాడు) —అధ్యక్షా, గాంధీజీ శత జయంతి ఉత్సవ సందర్భములో బాపూజీని ఒక సారి స్మరించడానికి అవకాశము కలిగి నందుకు ఈ సభద్వారా తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను బాపూజీని వివిధ రీతులలో అర్థము చేసుకొనవచ్చును వేదాంతిగా అర్థము చేసుకొన్న వారు వున్నారు రాజకీయ వాదిగా, దేవునిగా, ఆదర్శవాదిగా, ఆచరణవాదిగా ఏలు తెరంగుల పలువురు ఏ రీతులలో అర్థము చేసుకొన్నప్పటికీ గాంధీజీ ఆశయా లకు మెరుగుపెట్టిన వారు కాగలరు కాని దానికి లోపించిన వారు కాజాలరు, బాపూజీ జీవితం కొన్ని ఆశయాలతో, దానికి సంబంధించిన మార్గాన్వేషణ చేస్తూ కొన్ని ఆచరణయుతమైన పద్ధతులను ఏర్పాటు చేసుకొన్న సమాజాయుతమైన జీవితము అందుచేత వారి జీవితం వారి వరకే పరిమితము కాలేదు వారి జీవితము సమాజపరమైనది వారు ఏఆశయాలను చెప్పారో వాటిని ఆచరణలోపెట్టి చూపించారు అందువల్ల ప్రజలు వారి ఆశయాలపట్ల ఆకర్షింపబడ్డారు అనేక విష యాలను వారు స్వరాజ్యఉద్యమములో ప్రవేశపెట్టారు స్వరాజ్య ఉద్యమములో వారుఆచరణలోపెట్టిన వాదన భావిసమాజజీవితఉద్ధరణకు సంస్కరణకు ఉపయోగ పడేవిధంగా వున్నవి ఆచరించగలిగిన వారుఆచరించారు ఆచరించలేని వారు విఫలులయ్యారు. ఆ ఆశయాలకు ఏ రకమైన కొరత రావలసిన అవసరము లేదు. బాపూజీ ప్రవచించిన సిద్ధాంతాలు శాశ్వతత్వము పొందిన సిద్ధాంతాలు కాని తాత్కాలికముగా ప్రయోజనము ఆశించిన సిద్ధాంతాలు కావు అందువల్ల ఆ మహాపురుషునికి ఎంత జోహార్లు చెప్పుకొన్నా ఊరికే నమస్కారములు చెప్పుకొన్న విధము తప్ప వారి పట్ల ఏదో న్యాయము చేశామని అనుకొనడము న్యాయము కాదు ఈతీర్మానములో వారియొక్క గొప్పతనాన్ని వివరిస్తున్న విశేషణాలు వున్నవి అవి విశేషణాలు కూడ. వారు స్వరాజ్య సంపాదనకు కొన్ని ప్రతి పదికలు ఏర్పాటు చేశారు వాటిని మనము అనుసరించగలిగామా అనేది తీసు కొంటే మనకు వ్యత్యాసము కన్పిస్తుంది వారు మత సామరస్యానికి యెంతో పాటుపడ్డారని అందరకు తెలుసు. హిందూ మతస్థుడనని వారు స్వయముగా చెప్పుకొన్న మనిషి సోమనాథ దేవాలయము రిపేరుకు ప్రభుత్వధనము వెచ్చిం చాలని వారిదగ్గరకు ఒక ప్రతిపాదన వచ్చినప్పుడు వారు ఆ ప్రతిపాదనను అంగీకరించక వారి మతస్థులు చేసుకోనవలసిన పని కాని ప్రభుత్వము చేయవలసిన పని కాదని వారు ఒక చక్కని సూచన యిచ్చి వున్నారు. మత సామరస్యము కాకుండా మత దురభిమానము లేకుండా మత దురభిమానము లేని ఆచరణ వాదిగా కన్పిస్తారు

భాషావిషయములో వారి ప్రవచనము ఒకటి మనవిచేస్తాను ఒక ఆంగ్లయువతితో వారు అన్న మాటలను గుర్తుచేస్తున్నాను భారతీయులు ఆంగ్ల సంస్కృతికి, ఆంగ్లభాషకు దాస్యము చేస్తున్నంతకాలము భారత చేశానికి నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించదు అని చెప్పారు దానిని మనము ఆచరణలో పెట్టగలిగామా ? అంటే పూర్తిగా పెట్టలేదని ఈనాటికి అన్పిస్తున్నది భారతదేశపు భావి అధ్యక్షులకు ఇంగ్లీషు రానవసరము లేదు, అవసరమైతే వారి కార్యదర్శులకు ఇంగ్లీషు రావచ్చును. ఉద్భటునికి, మంత్రులకు ఇంగ్లీషు రానవసరము లేదని వీరోరు మంత్రిమండలిని ఉద్దేశించి మాట్లాడుతూ వారు చెప్పిన మాటలు అవి అందరూ ఉర్దూ, దేవనాగరి లిపిలను అభ్యసించాలని, పరస్పరము ఇంగ్లీషులో మాట్లాడుకొనడము మానివేయాలని, ప్రాంతీయభాషలలోనే మాట్లాడుకోవాలని, హిందూస్థానీ అధికార భాష కావాలని అన్నారు మాతృభాషలలోనే అభ్యసించాలని, అన్నారు కనీసము విధానసభలలో నేటి వరకు అది ఆచరణలోకి రాలేదు భాష ప్రజల భావాలకు ప్రతిపదికి అయినప్పుడు వాటిని వ్యక్తీకరించడానికి మాతృభాష ఒక సాధనము అని వారు చెప్పారు కాని ఈనాటివరకు ఇంగ్లీషులోనే అర్జీలను వస్తున్నవి. దీనినిగురించి ఆచరణలోకి తీసుకొనిరావడానికి ఎంతో కార్యక్రమము ముందు చేపట్టవలసిన అవసరము స్పష్టముగా గోచరిస్తున్నది వారు ఉండగానే వారి ఆశయాలను సమాధిచేస్తున్నారని ఒకరు ప్రశ్నించినప్పుడు వారు చెప్పిన సమాధానము మనవిచేస్తాను " నేను బ్రతికి వుండగానే సమాధి చేయడము లేదని " అనుకొంటున్నాను అన్నారు ప్రజలకు వారిసిద్ధాంతాలలో విశ్వాసము ఉన్నట్లు కన్పిస్తున్నది అధికారములో లేనివారికి, స్వార్థపరులకు లేకపోవచ్చుము కాని వారి ఆశయాలవల్ల అసంతృప్తి దీపి కొరవడలేదు అని చెప్పవచ్చును దానికి దోహదము చేయవలసిన కార్యక్రమాలు ప్రభుత్వాలు కొంత వరకు ఆచరిస్తున్నవా లేదా అంటే కొంతవరకు జరిగినమాట వాస్తవమే జరిగిన మేరకు అయినా మనము ఆచరణలో పెట్టడము లేదు ఇవి ప్రభుత్వాలకు, మంత్రులకు మాత్రమే ఆదేశ మాత్రాలు కావు అధికారాన్ని చలాయించడానికి వస్తున్న ప్రతివారికి ఇవి ఆదర్శమైనవిగా నిలవాలి అట్టా నిలవగలిగినప్పుడే గాంధీజీ పేరు ఎవరు చెప్పుకొన్నా, వారి ఏ ఒక మాత్రాన్ని అమలు జరపడానికి ప్రయత్నము చేసినా వారు మరణించిన తరువాత కూడా వాటిని సజీవముగా వుంచడానికి తోడ్పడుతున్న విప్లవ వీరులమగా మనం వుండగలుగుతామని మనవి చేస్తున్నాను పేదలవల్ల, అల్పసంఖ్యాకులవల్ల వారుచూపిన ప్రేమ అపారం ఎంతో త్యాగము చేశారు స్వరాజ్య ఉద్యమములో హరిజన నిధిని వసూలుచేసి వారి జన బాలకులకు విద్యాభ్యాసము చేయించారు. ఆ తరువాతవారు కొంతమంది యిప్పటికీ దేశములో వుండడము కద్దు అయితే ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత వారి ఆశయాలను వెరవేర్చగలిగిన పరిస్థితులలో కొంతవరకు వెనుకబడ్డమాట నిజము. వారు చెప్పినట్లు పేదవారికి ధనికవర్గానికి మధ్యవున్న వ్యత్యాసాలను తొలగించి, పేదవర్గాలవల్లవున్న వైమనస్యము, అపాదరణ, వీచ్యాభావము మేరకు మరచిపోయి పురోభివృద్ధికి వాంఛితాభి ఉద్ధరణకు పాటుపడగలుగుతామో అ మనకు ఆదేశమై వెలయగలదని మనవి చేస్తున్నాను

ఈ విషయంలో మహాత్మాగాంధీగారి గురించి చాలా విషయాలు చెప్పవచ్చు ఎన్ని చెప్పినా వారి జీవితం మనకు ప్రయోగశాలాంటి జీవితం ఆయన ఆత్మకథలో నా జీవితం ఒక ప్రయోగశాల అని చెప్పారు ప్రతి పని ఒక ప్రయోగంలో పోల్చి చూసుకొని ఏ పని తాన్ని నిర్వహించుకొన్నారు. సూత్రాలను నిర్దేశించారు, అ జాతికి పెట్టని కోటలు వారి ఆశయాలను మనం మరచిపోకూడదు ఈ సమయంలో వారికి ఓపికలు అన్నిసూ వారి సూత్రాలలో మనకు అందినవారకు, చేతనయినంతవరకు ఆచరణలో పెట్ట టానికి ప్రయత్నం స్తానని శపథం చేస్తూ నిలుపుతీ రుంటున్నాను జైహింద్.

శ్రీ ఎస్ వెంకయ్య (నర్సాపల్లి) —అధ్యక్షా, ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నా తరపున, మా పార్టీ తరపున హృదయపూర్వకంగా బలపరుస్తూ గాంధీమహాత్ముని శతజయంతి ఉత్సవ సంవత్సరంలో వారి జోహారులు అర్పిస్తున్నాను ఈ సందర్భంలో మనం కొన్ని విషయాలు తెలుసుకోవాలి. గాంధీ మహాత్ముడు సామ్రాజ్యవాదులతో పోరాటం ఎల్పడప్పుడు మాస్ లీడర్‌గా దేశం అంతా పర్యటించారు అప్పుడు మేము విద్యార్థిదశలో వున్నాము ఆవేశం మేము విద్యాలయాలు బాయ్‌కాట్ బ్రిటిష్ ప్రభుత్వాన్ని తరిమివేయాలని, ఆ స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములుగా ఉన్నాము గాంధీ మహాత్ముని స్వయంగా రెండు మార్లు చూడటం వారి ఆశీస్సులు పొందటం జరిగింది 1931 డిసెంబరు 31 వ తేదీన వారు నెల్లూరుకు వచ్చినప్పుడు మేము బాలం టీర్లముగా వుండి ప్రభావ్యమైన స్వాగతం ఇవ్వటం జరిగింది వారు విద్యార్థులనేగాక అన్ని వర్గాలవారిని అన్ని రకాల మనుష్యులను ఉత్తేజపరచి దేశ స్వాతంత్ర్యంకోసం పాల్గొనేరీతిగా చేయటం జరిగింది వారు జ్ఞాపకం వున్నంత వరకు విదేశ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం మొదలుకొని కల్లు, తాడిగీత వ్యతిరేక పోరాటం మొదలుకొని ఖద్దరు కట్టాలి, ఖద్దరు వేయాలి, రాట్నం పడకాలి అనే పాటలో చాలా మందిమి భాగస్వాములుగా వున్నాము. వారు చెప్పిన పాటిలో ముఖ్యమైనది దున్నేవారికే భూమి అన్నది స్వాతంత్ర్యం లభించిన తరువాత దున్నేవారికి భూమి లభిస్తుందని ఆశించాము కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తరువాత గాంధిగారి శిష్యులం అని చెప్పుకొనేవారే వారి ఆశయాలను పడిలివెట్టారు జమీందారులు, కాలుదారులు పోతారని చెప్పారు. జమీందారీ రద్దు చట్టం వచ్చిన పిటికే పేదలకు, రైతులకు రక్షణ దొరకలేదు. ఎరోజు భూమి పమ్నిక వ్యతిరేకంగా పోరాటం జరిగింది వాని అది పోలేదు. బండర్లు పేదలకు పంచటంలో జాప్యం జరుగుతున్నది భూస్వాములకు మద్దతుగా భూన్వామ్య విధానం అమలు జరిగే ధ్యేయంగా వుంది గాంధీగారు చెప్పిన మాటలు, వారు కన్న కలలు ఆశలు పేదలపాలిటి నిరాశలయ్యాయి. గాంధీగారు తమకు రానితనానికి వ్యతిరేకంగా పోరాడారు వేము మరో జన్మలో జన్మిస్తే పోరి జనుడిగా పుట్టాలని వారు చెప్పారు కాని ఈనాడు పోరిజనులకు ఎన్ని అన్యాయాలు జరుగుతున్నా ఈ కాంగ్రెసు ప్రభుత్వం పట్టించుకోవటంలేదు. ఈ శతజయంతి సందర్భంలో ఖిత మండలి గాయాలు తగిలిన ప్రదేశం తిమవేరం వుంది. ఆక్కడ హరిజనుడు చంపబడ్డాడు. నెల్లూరులో కొవ్వూరు [illegible]

ఇసు పల్లిలో హరిజనుడు హత్యచేయబడ్డాడు గాంధీగారి బొమ్మ ఎదురుగా స్త్రీలను విస్త్రలను చేసి అవమానపర్చిన సంఘటనలు గుర్తుకువస్తుంటే దుఃఖం వస్తున్నది. హరిజనుల విషయంలో గాంధీగారి ఉపదేశాలు గాంధీగారితోనే వదలిపెశారు ఈనాడు ఎన్నికలు వచ్చేసరికి గాంధీగారి ఫొటో పెట్టుకుని గాంధీగారిని చూసి ఓటువేయండి అని చెబుతున్నారు. నేతివీరకాయలో ఎంత నేయి వున్నదో వేడు కాంగ్రెసువారె చెప్పే సోషలిజంలో అంత సోషలిజంవుంది పేద వర్గాలవారు, హరిజనులు ఎక్కువగా suffer అవుతున్నారు రఘుపతి రాఘవ రాజారాం పాట చాలా ముఖ్యమైనదని చాలామంది చెప్పారు ఈనాడు రఘుపతి రాఘవ రాజారాం, పతితపావన సీతారాం, ఈశ్వర అల్లా తేరేనాం, వంకో పర్మిట్ (లేదా) లైసెన్స్, (లేదా) పవని దే భగవాన్ అని ప్రార్థిస్తున్నారు ఆనాడు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోట్లాడిన వారంతా మానసికంగా యింకా ఈనాటికి మారనివారు వున్నారు ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వమే వుండాలని చెప్పిన వారంతా ఈనాడు అధికారపక్షంలో చేరినారంటే చాలా దుఃఖం వస్తున్నది

(Mr. Deputy Speaker in the Chair)

కనీసం యీ ప్రధానమయిన విషయములలోకూడ అట్టడుగున ఉన్న వర్గాలు మాత్రం తెల్ల చట్టాలలోగాని అనేక పికర్ సెక్షన్ల పడే బాధల విషయంలో గాని యీ గాంధి శతజయంతి సందర్భంలోకూడ యీరోజు ఎక్కడచూచినా అంటరానితనం పోలేకుండా అందరూ సమానంగా ఉండి అర్థిక సమానత్వం దూరం అయిపోతోంది యీ రోజున హరిజనులకు వేరే బావులు, హరిజనులకు వేరే శ్మశానాలు ఉన్నాయంటే అర్థం అవుతుంది వారు పోరాడిన ముఖ్య విషయాలలో కమ్యూనలిజం ప్రధానమయినది అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు అవన్ని అమలుపరచడం మరచిపోయి మనవారు గాంధి పేరుచెప్పుకుని అన్యాయాలు చేస్తున్నారు పేదలకు అన్యాయాలు చేస్తున్నారు ఇప్పటి యినా ప్రభుత్వం తెలుసుకుని నిజమయిన సోషలిస్టు పంథాలో మొదలుపెడితే గాని దేశం బాగుపడదు విప్లవం వచ్చితీరుతుంది పేదలు అంతా ఏకమయి వీరిని అధికారంలోంచి తొలగించడానికి ఆట్టేకాలం పట్టదు గాంధిజీ అప్పుడే చెప్పారు స్వతంత్రం వచ్చిన తరువాత కాంగ్రెసును రద్దుచేయండి అని గాంధిగారితోనే గాంధి ఆశయాలు వదలిపెట్టారు అంటరానితనం విషయంలో అనేకమయిన ఘట్టాలు చూస్తున్నాము గాంధిగారు కమ్యూనలిజముకు వ్యతిరేకంగా పోరాడారు హిందు ముస్లిం ఐక్యం కావాలన్నారు కాని ఆయన హిందువుచేతనే హత్యచేయబడ్డారు ఒకరిమధ్య ఒకరికి అడ్డుగోడలుగా ఉన్న యీ అప్రమయిన సాంఘిక నిబంధనలు తొలగించడానికి అధికారంలో ఉండి గాంధిగారి శిష్యులమనుకునేవారు గాంధి సిద్ధాంతాలు అమలుచేయడానికి ముందుకురావడానికి ప్రయత్నించాలి యీ సందర్భంలో గాంధిగారికి నా హృదయపూర్వక జోహారులర్పిస్తున్నాను నేను గతసంవత్సరం ఇదేసైమ్‌లో రష్యాలో ఉన్నాను విదేశాలలోకూడ గాంధిగారికి మర్యాద ఉంది కాని మనదేశంలో అధికారంలో ఉన్నవారికి వారి విధానాలలో మాటలలో మర్యాద

ఉందికాని చేతలలో లేదు గాంధిగారితోనే వారి పెట్టేశాడు అని చెబుతూ గాంధిగారికి జోహారులర్పిస్తూ శలవుతీసుకుంటున్నాను

(శ్రీ పి గోవర్ధనరెడ్డి (మునుగోడు):— అధ్యక్షా, మోహన్ దాస్ కరంచంద్ గాంధిగారు పుట్టిన వంద సంవత్సరముల సందర్భంలో వచ్చే శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నామనే విషయం అందరకూ తెలుసు మహాత్మాగాంధి ఏ శాంతి అహింస ధర్మం గురించి జీవితం ధారపోశారో ఏ శాంతి గురించి తన ప్రాణాలు త్యాగం చేశారో ఆ విలువలన్ని గాంధిగారితోనే అంతమొందిపోవడం బాధాకరంగా ఉంది మహాత్మాగాంధి దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఒక మహోన్నతుడుగా ఒక మహా వ్యక్తిగా గాంధిగారిని ఎన్నో ప్రాంతాలలో దేవునిగా పూజించే విషయం అందరకూ తెలుసు కాని ఎప్పుడో మహాత్మా గాంధి నాయకత్వంలో ప్రాణాలు ధారపోసి స్వాతంత్ర్యం సంపాదించామో ఆ స్వాతంత్ర్యానికి విలువలేకుండా పోతున్నందుకు ఆందోళన కలుగుతోంది ఏ శాంతి పేరు చెప్పి వారి శిష్యులయిన నెహ్రూగారి పేరు చెప్పి యీ ఎన్నికలలో ఓట్లు సంపాదించడం చూస్తుంటే బాధకలుగుతోంది మహాత్మాగాంధి సిద్ధాంతాలకు ఆశయాలకు అనుగుణంగా యీ రోజు మన ప్రభుత్వం అనుసరించడంలేదంటే బాధకలుగుతోంది ఇది చాల శుభసమయం పడుగ ఇటువంటి సందర్భంలో గాంధిగారికి జోహారులివ్వడానికి మనం ఇక్కడ చర్చ సాగిస్తున్నాము. చాల విచారం కలుగుతోంది. ఇక్కడ ముఖ్యమంత్రిగాని అబొజిషను నాయకులుగాని కాంగ్రెసు నాయకులుగాని ఎవరూ యీ సభలో ఉండి యీ చర్చలో మాతన ఉత్తేజాన్ని కలిగించి జోహారులర్పించడానికి లేకపోవడం బాధకలిగిస్తోంది మహాత్మాగాంధి సూత్రాలు ఆశయాలు ఎంత వరకు మనం అనుసరిస్తున్నామనేది దీనినిబట్టి తేలిపోతోంది. కాబట్టి నేను కోరేది గాంధిగారి పేరు చెప్పి ఓట్లు సంపాదించడం మేము గాంధి శిష్యులమని గాంధి గారి ఆదర్శాలతో మేము ప్రభుత్వాన్నామని చెప్పడం మంచిదికాదు దానికంటె మాకు గాంధి ఆశయాలతో సంబంధంలేదు సంబంధంలేకుండా పరిపాలన చేస్తున్నాం అని చెప్పడం మంచిదని భావిస్తున్నాను. గాంధి శతజయంతి సంవత్సరంలో ముఖ్యంగా భారత దేశంలోనేకాక తెలంగాణా ప్రాంతంలో జరిగే అఘాయిత్యకర హింసలు హత్యలు చూస్తుంటే మనం గాంధి జయంతి జరుపుకునే అర్హత మనకుందా అని బాధకలుగుతుంది. మీకు తెలుసు గత ఆరునెలలుగా తెలంగాణా ప్రాంతంలో జరిగిన హత్యలు దురాచారాలు చూస్తుంటే మనం యీ గాంధి జయంతి జరుపుకునే అర్హత మనం కలిగి ఉన్నామా అనే బాధకలుగుతుంది నేను సభ్యునిగా ఉన్న యీ కాంగ్రెసు ప్రభుత్వం యీ గాంధి ఆశయాలకు అనుగుణంగా పోవడంలేదని చెబుతున్నాను. గాంధి ఆశయాలకు ధర్మానికి సత్యానికి మనం తిలోదకాలిచ్చి పదవులు మాత్రమే శాశ్వతం పదవులుంటేనేమనమున్నాము, పదవులకోసమేమనం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం అనే పద్ధతిలో మనం పరిపాలన సాగిస్తున్నాము. ఒకటి మాత్రం నిజం గాంధి ఆశయాలకు అనుగుణంగా ఆ పవిత్రతకు అనుగుణంగా మనం పరిపాలన సాగిస్తే యీ భారత దేశం ఎప్పుడో శాంతంతో ధర్మంతో తులతూగేదని తలుస్తాను.

Sri D Venkatesham (Kuppam) -Sir, my earnest request to Mr. G vardhan Reddy is that atleast in future to adopt the same policy which he is preaching about for the development of this Nation as well as for the unity of the State

(శ్రీ పి గోవర్ధనరెడ్డి :—నాకు ఎపుడూ గాంధిగారి సిద్ధాంతాలపై నమ్మక ముంది

ఒక గౌరవసభ్యుడు :—గోవర్ధనరెడ్డిగారనేది యీ గాంధి శతజయంతి ఉత్సవములోనే కాంగ్రెసు ప్రభుత్వం వారు అరాచకాలు చేస్తున్నారు కాంగ్రెసు ప్రభుత్వం అట్లాగచేయరాదని

(శ్రీ పి గోవర్ధనరెడ్డి :— అధ్యక్షా, గాంధిగారి గురించి నాకు తోచింది చెబుతుంటె యీ విధంగా ఇంటర్ ఫియరు కావడం మంచిది కాదు గాంధి గారు కాంతి అహింస సత్యం ధర్మాలతో మాత్రమే స్వాతంత్రం సాంధించారు యీ దేశంలో గాంధి పేరుతో మనం ప్రతుకుతున్నాం. కాని ఇక్కడ ఉపవాసాలకుగాని సత్యాగ్రహాలకుగాని విలువలేదనేది అందరకూ తెలుసు. ఏమయినప్పటికి నా మిత్రులందరనూ నేనుకోరేది గాంధి సిద్ధాంతాలకు అనుగుణంగా మనం గాంధి సిద్ధాంతాలను మననం చేసుకుని మనకి ప్రపంచంలో గొప్ప పేరు వచ్చేలాగున చూచుకోవాలి అప్పుడే గాంధిగారి ఆత్మకు తృప్తికలుగుతుంది మన పేరు ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా ఉంటుందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా మీకు తెలుసు. ఈ రోజు భారత దేశములో కంటె కూడా ప్రపంచములో అన్ని దేశాలలో మహాత్మగాంధి శతజయంతి ఉత్సవాలు చేస్తూ ఉంటే, మన భారత దేశము, మన ప్రభుత్వము మహాత్మాగాంధికి ఏ విధంగా జోహార్లు అర్పిస్తున్నది, మహాత్మగాంధికి ఇచ్చేటటువంటి గౌరవము ఏపాటిదని మనము ఆలోచించవలసియుంటుంది కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరేది ఒకటే, మహాత్మ గాంధిగారి సిద్ధాంతాలను ప్రచరిస్తామని చెప్పే బదులు మహాత్మగాంధిగారి ఆశయాలు, సిద్ధాంతాలు పాఠశాలలో, కాలేజీలలో ప్రతిచోట చిన్నప్పటినుంచి బోధిస్తూ ఉంటే కనీసం కొంతైనా కొంత ఈ దేశంలో శాంతి, గౌరవం వస్తుందని చెప్పుతున్నాను. కాబట్టి మహాత్మగాంధిగారికి జోహార్లు అర్పించడానికి ఈ ఎమోషేళాన్ని ఏర్పాటు చేసినందుకు మీకు ధన్యవాదాలు చెప్పుతూ విరమిస్తున్నాను జైహింద్ జైతెలంగాణా

(శ్రీ టి. సి మాధవ్ప (కళ్యాణదుర్గం) :—అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి మహాత్మగాంధీగారికి శ్రద్ధాంజలి ఘటించే ఈ తీర్మానమును వినయపూర్వకముగా సమర్థిస్తున్నాను ఏ దేశానికైనా ఒక చరిత్ర సంస్కృతి, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కలిగిన ఏ దేశానికైనా తన చరిత్రను ఎప్పటికప్పుడు స్మరించుకోవడం ధర్మం మరి మొత్తము ప్రపంచములో యుగపురుషుడుగా గణనకు ఎక్కినటువంటి మహాత్మగాంధీగారి జీవితము కేవలం మన దేశానికే కాకుండా ప్రపంచములోనే సకల మానవాళికి సంస్మరింప దగినటువంటి ఒక పవిత్రమైన జీవితగాథ కాదు చెప్పినటువంటి సందేశం సత్యాహింస అనేటటువంటి సిద్ధాంతాలు కేవలం ఒక కాలానికి ఒక దేశానికి పరిమితం

మైనటువంటి టివి కాకుండా సకల కాలాలకు, అన్ని జాతులకు, అన్ని యుగాలకు సంబంధించినటువంటి సూత్రాలను వారు ప్రతిపాదించారు గాంధీగారి జీవితములోని విశిష్టమైనటువంటి అంశము ఏమిటంటే వారు ఏది చెప్పారో, అది వారు అనుసరించారు కాని ఈనాడు తద్భిన్నంగా మన దేశంలోగాని, మన సమాజంలోగాని వారిని గౌరవించడం మాత్రము నేర్చుకొన్నాముగాని వారిని అనుసరించడం జరగడంలేదు అనేటటువంటిది మనకు తెలుసు గాంధీగారు చెప్పినట్లుగా ఈ దేశంలో దాదాపు 7 కోట్లనుండి అంటరానితనానికి చెందినటువంటి జనాభా ఉన్నది. ఈ అట్టడుగున పడినటువంటి సమాజంలో ఆర్థికంగా, సాంఘికంగా, అన్ని రంగాలలోను వెనుకబడినటువంటి ఈ హరిజన ఉపట్లు, గాంధీగారు చూపిన శ్రద్ధ, గాంధీగారు హరిజనుల అభివృద్ధికి, అంటరానితనం నిర్మూలనకు చూపినటువంటి శ్రద్ధ, వారు చేసినటువంటి కృషివల్లనే ఈనాడు దేశములో, సమాజములో హరిజనులకు ఒక స్థానము ఏర్పడినది. హరిజనులకు కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి వాని జీవితాలతో మిగతా సమాజములో ఉన్న సభ్యులు కీచులాడుకోడానికి వీలులేదనేటటువంటి సాంఘిక సిద్ధాన్ని వారు సమాజము ముందు పెట్టారు నిజంగా అంబేద్కర్ చెప్పినట్లుగాని, లేకపోతే, మన కాన్స్టిట్యూషన్‌లో నిర్వచించినటువంటి సోషియల్ జస్టిస్ అండ్ సోషియల్ సెక్యూరిటీ లేనటువంటి సమాజము ఏదైనా సరే, ఇటువంటి ప్రభుత్వము ఉన్నప్పటికీకూడా నిరుపయోగము అనేటటువంటిది సత్యసత్యము. రాజ్యాంగ బద్ధంగా ఒక చట్ట సమ్మతమైనటువంటి సమాజములో దానిని గౌరవించకపోవడం చాలా అన్యాయం అనేటటువంటి విషయాన్ని ఈ సభ ముందు నేను చెప్పుతున్నాను మరి గాంధిగారు ఇచ్చినటువంటి సూత్రాలు, వారు ఇచ్చినటువంటి సందేశం ప్రపంచములోని కవిశార్థకులుగాని, కవులుగాని, ఫిలాసఫర్స్‌గాని, సైంటిస్ట్సుగాని అందరియొక్క మెప్పును పొందినది. ఆస్టిన్ లాంటి మహాశాస్త్రవేత్తకూడా గాంధీగారు మన సమకాలికుడుగా ఈభూమి మీద జీవించడం ఈ జనరేషన్‌యొక్క అదృష్టమని ఆస్టిన్ పేర్కొనడం జరిగింది టాగూరుగాని, మార్టిన్ లూథర్ కింగ్‌గాని, ఇలాంటివారు తూర్పు పడమర అనేటటువంటి తారతమ్యం లేకుండా సరిహద్దులు అనేటటువంటి తారతమ్యం లేకుండా, భాషల తారతమ్యం లేకుండా, ఏ విధమైనటువంటి విభేదాలులేకుండా అన్ని దేశాలలోను గాంధీగారి సూత్రాలపట్ల, వారు జీవించినటువంటి జీవిత విధానముపట్ల, వారు అనుసరించినటువంటి సైతికపద్ధతులపట్ల, మొత్తము ప్రపంచమంతాకూడా ఆశ్చర్యాన్ని ప్రకటించడమే కాకుండా వారికి వినయ పూర్వకముగా జోహార్లు అర్పిస్తూ వచ్చింది మహాత్మాగాంధీగారు కేవలం మనవాడు, మన దేశస్థుడు అని ఈనాడు మనము చెప్పుకొని గౌరవించడంవరకే పరిమితము కాకుండా వారు చెప్పిన సిద్ధాంతాలను, మనము క్రియా శుద్ధిగా, చిత్తశుద్ధిగా అనుసరించడానికి ప్రయత్నం చేసినప్పుడే ఈ సభలో మౌనము పెట్టినటువంటి తీర్మానముగాని, మరి ప్రపంచములో దేశములో తీర్మానము జరుగుతున్నటువంటి ఉత్సవాలుగాని, సభలుగాని సార్థక అప్పుడే జరిగే వస్తుందిగాని కేవలం మనము జోహార్లు అర్పించడంతో మన బాధ్యత తీరిపోయిందని అనేటటువంటి భావమును గ్రహించలేని మన మిత్రులందరికి తెలియజేస్తూ

72—5

అంటే he is a friend, philosopher and guide రాజకీయ సిద్ధాంతంగా తీసుకొన్నప్పటికి, నైతిక విలువలపట్లగాని, సమాజిక విలువల పట్లకాని వారు చెప్పినటువంటిది మన దేశానికి, మొత్తము మన సమాజమునకు కుల మత వైషమ్యాలు లేనటువంటి ఒక సమాజ స్థాపనకు వారు friend, philosopher and guide విధంగా వారు ఏనాటికికూడా మనకు ఒక దివ్యమైన చైతన్యాన్ని మట్టినుంచి మహానాయకులను తయారుచేసినటువంటి వారి సందేశము, వారి జీవిత విధానము, చిత్తశుద్ధి త్రికరణ శుద్ధితో వారు జీవించినటువంటి విధానము మనము ఎప్పటికైనా అనుసరించవలసిన బాధ్యత మనకు ఉన్నది ప్రభుత్వము. అది కాంగ్రెసు ప్రభుత్వము కావచ్చు, ఏ ప్రభుత్వము ఎక్కడ ఉన్నప్పటికి, మొత్తము మన దేశానికే వారు జాతిపితగా ఉండినారు గనుక వారు చెప్పినటువంటి సిద్ధాంతాలను మనము కేవలం వేదికలమీద వల్లించేదిగా కాకుండా అనుసరించడానికి ప్రయత్నం చేయాలని ఈ సందర్భంలో జాతిపితకు మనస్ఫూర్తిగా జోహార్లు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎం. వెంకటనారాయణ (వలూరు) —అధ్యక్షా, ఈరోజు చాలా శుభదినమైనటువంటి రోజు ఎందుకంటే ఇప్పుడు ఇక్కడ మన సభలో గాంధీ శత జయంతి. ఈ కార్యక్రమం ఎక్కువగా జరపడంలేదు అందుచేతనే ఈ రోజున ముఖ్య మంత్రిగారు ఇది ప్రవేశపెట్టడం జరిగింది నిజంగా వారిని అభినందించవలసిన విషయం ఇది అయితే ఈనాడు ముఖ్యమంత్రిగారు వారి ప్రతిపాదనలో చాలా చక్కగా, ముచ్చటగా క్లుప్తంగా పదాలు ఉపయోగించారు చాలా సంతోషము. కాని సత్యంగా, ముచ్చటగా ఉపయోగించిన పదాలు ఎంతవరకు అమలు చేస్తున్నాము అంటే ఇది మాత్రము జరగలేదని చెప్పక తప్పదు ఈనాడు దేశంలో అనేకమైన భావాలతోను, అనేక మైన మతాలతోను ఈదేశము ఉన్నది కాని ఈ మతాలను, ఈ భావాలను తొలగించడానికి మన కాంగ్రెసు కమిటీ మన కాంగ్రెసు యొక్క నియమావళి ఒక దారిన వెళ్ళిపోతున్నది మన ఆర్గనైజేషన్ ఒక దారిన వెళ్ళిపోతున్నది ఇది చాలా విచారకరమైన విషయం. ఈనాడు వ్యక్తి స్వాతంత్ర్యము సంపాదించుకొన్నాము గాని, మహాత్మగాంధీ వీటికై తే కృషిచేశారో, అది మాత్రము మనము మరచిపోయామని గట్టిగా చెప్పక తప్పదు ఈనాడు చెప్పకుంటున్నాము, కాంగ్రెసు పటిష్టం చేయాలని, కాంగ్రెసు మహాత్మగాంధీగారు సృష్టించిందని కాని మహాత్ముడు మాత్రము ఆయన కాంగ్రెసు మీద ఒక వ్యక్తి స్వాతంత్ర్యము వెరిగిపోతుందనే సమయంలో మహాత్మగాంధీజీ ఏదో ఒక పదాన్ని ఉపయోగించాడు ఏదో ఒక పార్టి పెట్టండని చెప్పారు అయితే మనము ఈనాడు కాంగ్రెసును బలిష్టం చేయడానికి పూనుకొన్నాము గాని కార్యక్రమాలు ఏమో పన్నగిల్లిపోతున్నాయని చెప్పకతప్పదు. మహాత్మగాంధీగారు చెప్పినది ఏమి జరుగుతున్నదో నాకు తెలియదు గౌరవనీయ సభ్యులు గున్నయ్యగారు ఇప్పుడు మామూలుగా అస్పృశ్యత పోయిందని అన్నారు. ఎక్కడ పోయిందని వేను అడుగుతున్నాను ఈ నాడు గ్రామాలలో టీ షాపులలో హరిజనులకు ప్రత్యేకంగా డబ్బాలలో

ఇవ్వటం అన్నది జరిగిపోయిందా అంటే లేదు. అస్పృశ్యతపోలేదు ఈ నాడు అన్ని పార్టీల శాసన సభ్యులు ఎలక్షన్స్ టైమ్‌లో మాత్రమే హరిజన వాడలకు పోయి ఓట్లు అడుగుతున్నారు తర్వాత హరిజన వాడలకు పోవటంలేదు. వెనకబడి, అంటరాని తనంచేత మారుమూల పూరి గుడిసెలలో కృంగి కృశించి పోతున్న హరిజనుల అభివృద్ధికి ఏమి చేస్తున్నాము? గాంధీగారు హరిజనాభివృద్ధి అస్పృశ్యతానివారణ అన్నారు కాని అది ఏమీ జరగలేదు. హరిజనులకు ఆర్థికాభివృద్ధి కలుగజేసినవాడు అంటరానితనం దేశంలో పోతుంది గాంధీగారు చెప్పిన అంటరానితనం దేశంలో పోవాలి. కాంగ్రెసు శాసన సభ్యులు హరిజన వాడలకుపోయి వారి కష్టసుఖాలు తెలుసుకొని వారి అభివృద్ధికి తోడ్పడుతారని ఆశిస్తున్నాను మహాత్మాగాంధి ప్రథమాశయమైన అంటరానితనం నిర్మూలించటానికి ప్రభుత్వం కృషి చేస్తారని ఆశిస్తూ, మహాత్మాగాంధీగారికి జోహార్లు అర్పిస్తున్నాను

శ్రీ సి వి కె రావు (కాకినాడ) —అధ్యక్ష మహాశయా, రాష్ట్ర పరిపాలనా విధానానికి సంబంధించిన మన శాసన సభలో మహాత్మాగాంధీయొక్క శతజయంతి ఉత్సవ సందర్భంగా యీ జోహార్లు అర్పించే కార్యాన్ని మీ అధ్యక్షతన ప్రవేశ పెట్టటం ఒక గౌరవప్రదమైన విషయంగా భావిస్తున్నాను గౌరవప్రదమను కార్యక్రమంలో పాల్గొనే భాగ్యం కలిగినందుకు నేను గర్వపడుతున్నాను. గాంధీజి చనిపోయి ఇప్పటికి 21 సం లు అయింది వారు జన్మించి నూరు సంవత్సరాలు అయినది వారు చనిపోయిన తర్వాత ఇప్పటి వరకు మనము చాలా మారిపోయాము చాలా మార్పులు వచ్చాయి మానవునిలో వున్నటువంటి ఉత్తమలక్ష్యాలకు తమ జీవితమును త్యాగముచేసిన మహనీయుడు గాంధీజీ కాబట్టి వారికి జోహార్లు అర్పిస్తూ, మనం నిజాయితీతో నిష్కల్మషబుద్ధితో వారియొక్క ఉత్తమ లక్ష్యాలను ఆచరించాలి మనం గాంధీజిని గురించి పొగడే పొగడ్త అన్నీకూడ వారి జీవితవధంలో చాల్లముందు వచ్చినవి కావు ఐన్‌స్టయిన్ ఒకసారి గాంధీజి గురించి పొగిడారు ఐన్‌స్టయిన్ ఏమియాటిక్ మనిషికాడు పాశ్చాత్యదేశంలో శాస్త్రవేత్త పాశ్చాత్య విధానానికి భారతీయ విధానానికి చాలా తేడావుంది. నాగరికతలో బూర్జువా నాగరికతను ఉత్తమదశకు తెచ్చినవారు పాశ్చాత్యులు. ప్యూడల్ విధానంలో, పాతకాలపు విధానంలో జీవించినటువంటి చాల్లం మనం. ఇప్పటికి అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చిచూస్తే మనం వెనుకబడి వున్నాము. ఒక మనిషియొక్క ఉత్తమలక్ష్యాలను అతడు ఎక్కడ పుట్టినప్పటికీ గుర్తించక తప్పదు పాశ్చాత్య శాస్త్రవేత్తలగు ఐన్‌స్టయిన్ అన్నమాటలు ఇక్కడ విన్నవిస్తున్నాము "Generations to come, it may be, will scarce believe that such a one as this ever in flesh and blood walked upon this earth" అని అ న్నా రు మనం గాంధీగారిని పొగుడుతున్నాం. మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారు గనుక. మనం వారికి వారసులంగనుక మనం పొగడుతున్నాము. కాని, పాశ్చాత్య దేశానికిచెందినటువంటి శాస్త్రవేత్త, మానవీయులకు చెందినటువంటి శాస్త్రవేత్త మహత్తర మేధాశక్తి కలిగినవాడు ఐన్‌స్టయిన్ గాంధీగారిని పొగిడారు,

మహాత్మాగాంధీ జీవించినటువంటి ఈ దేశంలో, ఈ భూమిమీద మనం పుట్టినందుకు గర్వించవలసిఉన్నది ఆ గర్వం సఫలం కావాలంటే, గాంధీగారు చెప్పిన విషయాలకు మాటలకు అనుగుణ్యంగా మన కార్యక్రమాలు ఉండాలి ఆ విధంగా మన ప్రవర్తన ఉండాలి మనం అట్లా యీనాడు ప్రవర్తిస్తున్నామా అన్నది సమస్య మహాత్మాగాంధీ జీవితకాలంలో ఆయనను చాలామంది ద్వేషించారు చర్చిల్ ద్వేషించారు ఒకప్రక్క చక్రవర్తులతో పలుకరిస్తారు, వైస్రాయిలతో పలుకరిస్తారు, మరొకప్రక్క ఫకీర్‌గా ఉంటాడు, ఎవరికీ అర్థంకాలేదు—అన్నారు ఆ రోజుల్లో కమ్యూనిస్టు శాస్త్రవేత్తలకుకూడ అర్థంకానట్లు ఉన్నది ఒక మహాత్ముడు తన జీవితాన్ని తన పౌరులకొరకు త్యాగం చేసినపుడు—ఆ జీవిత లక్ష్యానికి మనం వారసులము ఈనాడు గాంధీజీ ఉద్దేశము, క్రయిస్ట్ వంటి మహానీయుడేకాదు, కారల్ మార్క్స్ వర్గానికి చెందినవాడు లెనిన్ వర్గానికి చెందినవాడు లెనిన్ రిష్యాకు ఎట్లాగో, కారల్ మార్క్స్ ప్రపంచ కార్మికవర్గానికి ఎట్లాగో మావో సెటుంగ్ చైనాకు ఎట్లాగో, గాంధీజీ మనదేశానికి అటువంటి ఉత్తమ మహానీయుడు ఆయన పుట్టినదేశంలో, ఆయన జీవించిన కాలంలో మనం జీవించినందులకు మనం గర్వించవలసి ఉంటుంది గాంధీజీ ప్రత్యేకంగా నేర్పినవిషయాలు—రాజకీయాలు అట్లా ఉంచండి, వ్యక్తిగతమైన ఉత్తమ లక్ష్యాలు ఆయన ప్రబోధంచేశారు ఆయన ప్రబోధం చేసిన ఉత్తమలక్ష్యాలను విస్మరించినవాడు—జీవచ్ఛవం క్రింద లెక్కలోకి వస్తాడు, వ్యక్తిగతమైన పరిపూర్ణత, సత్యం, ధర్మం, వ్యక్తిగతమైన ఉత్తమలక్ష్యాలను యీనాడు జీసంచెనాయకులు ఉద్యమకర్తలు విస్మరిస్తే—గాంధీజీ చనిపోయినవారు అవుతారు, అయినారని లెక్క పెట్టవలసిఉంటుంది గాంధీజీ నిత్యం మనతో జీవిస్తున్నట్లుగా భావించి, వారిలక్ష్యాలను, సిద్ధాంతాలను ఆదర్శంగా పెట్టుకొని ఆచరించాలి మీ అధ్యక్షతన యీ మహానీయునికి యీ రోజు జోహార్లు అర్పించేభాగ్యం కలిగినందుకు మరొకపారి గర్విస్తున్నానని చెబుతున్నాను

శ్రీ పి రాజరత్నారావు (కోడుమూరు)—అధ్యక్షా, గాంధీగారు రాజకీయ రంగంలో ప్రవేశించక పూర్వం మన దేశంలో సమాజం ఎలా యున్నదో ఒకసారి పరిశీలించుదాము మన సమాజం చాల హీనస్థితిలో యున్నది టచబుల్స్, అన్‌టచబుల్స్, సుపీరియర్స్, ఇన్‌పీరియర్స్ అని ఎన్నో తెగలుగా ప్రజలు విభజింపబడినారు కొన్నివర్గాలవారు సోషల్ అన్‌జస్టిస్‌కు గురిచేయబడ్డారు మరికొన్నివర్గాలవారు enjoyed all privileges as ordained by God విద్య సోషల్ రైట్స్ కూడ కొన్నివర్గాలవారికి నిరాకరించబడినాయి అనాడు సమాజంలో తోటి మానవుని స్థితిని చూసి జాలివడినవారు లేరు సిగ్గుపడినవారు లేరు గాంధి మహాత్ముడు సమాజంలోని ఈ దళిత జాతులవారిని చూసి జాలివడి సమాజంలో వీరికి ఒకస్థాయికల్పించాలనే సంకల్పంతో హిందుమతాన్ని, హిందు సమాజాన్ని క్రొత్తగా నిర్మించడానికి చాలబాధపడ్డాడు సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చుటకు అయన కృషిచేశాడు కొన్నివర్గాల వారికి సమాజంలో సమానస్థానాలు కల్పించవలెయని కలిగివాడు

పూర్వం దేశంలో ప్రజలంతా ఎవరంతట వారే యజమానులుగా తీరే అయిపోయారు గాంధిమహాత్ముడు దేశంలోని ప్రజలందరిని ఒక్కుమ్మడిగా తయారుచేసి బ్రిటిష్ వారిపై పోరాటం సలిపినాడు మరలో ఒక అలవాటు యున్నది మహాత్ములను గౌరవిస్తాము పూజిస్తాము వారికోసంప్రగల్భాలు పెడతాము కాని వారి సిద్ధాంతాలను పెట్టిపేస్తాము ఈవాడు అనే చెప్పిచివిలిటి ఉన్నదా లేదా అంచెలు లేదు అంటాము గాని అవ్వచివిలిటిని కొంచెమయినను పాటించరు, యిష్టపడరు ఎందుకంటే టచివిలిటిన్, అన్టచబిలిటీ లలో తిరుగుతున్నాము అని చెబుతున్నారుగాని యింటి దగ్గర నీళ్ళు ల్లుకోనే యిట్లాంటివే. వాళ్లతో లిసి తిరుగుతాము గాని నీళ్ళు ల్లుకోవడంల్లవరి ఏ స్థితిలో వస్తున్నా మనే ఉద్దేశ్యంతో ఈరోజుకలిసి తిరుగుతున్నారని, పిరడానికి అని వస్తారని నా విశ్వాసం మహాత్ములు మన దేశంలో పుడుతున్నారు పుట్టారు. వారి సిద్ధాంతాలను భోటోలను మనం ఉంచుకొని వారి సిద్ధాంతాలను యుగాలకొద్దీ ఎంపిస్తున్నాము వారి సిద్ధాంతాలను చ తప్పకుండా మనం పాటించకపోతే మన దేశం అధోగతిపాలు అవుతుందని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను

శ్రీ కె మనుస్వామి (తంజావూరు) —అధ్యక్షా, ఈ దినం సుదినం భారత దేశంలో మానసిక్వ బంధాలను ప్రశ్నించడం కోసం అవతరించిన మహాత్మాగాంధీకి ఈ నాడు శాసనసభ జోహారులు అర్పించేటటువంటి సుదినం గాంధిగారు మహాత్ముడు, శాంతిదూత, భారతీయ స్వతంత్ర సమరవేత కర్మవీరుడు రాజనీతి మర్మజ్ఞుడు అన్నారు. వారి యొక్క ఆచరణ ఫలితంగా దేశం పొందిన స్వేచ్ఛ సౌలభ్యం వీటివన్నింటిని గుర్తుంచుకొన్నప్పుడు నిజంగా అయన మహాత్ముడే. కాని రాజనీతి మర్మజ్ఞుడు అన్నదానిలో అనుమానం వస్తున్నది మహాత్ముడు కావడానికి వారు ఉపయోగించుకొన్న ఆయుధాలు హరిజన సేవ, హరి సేవ, కలిమిలేములు వర్ణవాతీశ్యాన్ని రూపుమాపి సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పడానికి వారు అవతరించారా అన్న విషయం నిజంగా తు, చ తప్పకుండా వారు వున్నంతవరకు ఆచరణలో జరిగింది రాజనీతి మర్మజ్ఞత అంటే ఈనాడు రాష్ట్రాన్ని ఆసిస్తున్నటువంటి గాంధి సేవకులు అనేటటువంటి కాంగ్రెసు ప్రభుత్వంలోవి వారు మహాత్మాగాంధి యిచ్చినటువంటి సూత్రాలను మీమాణం ఆచరిస్తున్నారు? ప్రొట్టి కత్ గా చూసినట్లయితే యిది మర్మమా, రాజనీతిలో ఉండేటటువంటి రహస్యమా అని అనుమానం వస్తుంది. హరిజన సేవ చేయండి, అట్టడుగున ఉన్న ప్రజానీకాన్ని విముక్తి కలిగించి వారికి ఆర్థిక స్థోమతను కల్పించి సర్వమానవ సౌభ్రాతృత్వానికి పాటుపడండి అని యిచ్చిన సూత్రాల వన్నిటిని ఈ నాడు అధికారాన్ని చేపట్టిన ఈ వర్గం ఎందుకు ఆచరించలేకుండా పోతోందనే ప్రశ్న గలుగుతుంది అట్టడుగున పడిఉన్న ప్రజానీకానికి ఆ ఆశను కల్పించింది ప్రభుత్వం మీకు ఉన్నటువంటి ఆర్థికస్థోమతను కొంపొందివ చేయడానికి మేము ఇంతవరకు తోడ్పడుతూ యిస్తున్నాము. ఈ విధమైన ప్రత్యేకశ్రద్ధ మీరు [illegible] ఆచరణలో పెట్టుటకు [illegible] ఇవ్వగలిగి ఆ కర్తవ్యాన్ని [illegible] గాంధి వేసిన శివ్వకుల ఆశీర్వాదంలో [illegible]

వంటి ప్రజానీకానికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని చూస్తూ ఊరుకోవడంలో ఈ రాజనీతి మర్మం ఏమిటా అని అనుమానం వస్తున్నది రెండవ పేరాగ్రాఫ్‌లో ప్రేమ, ప్రేమ, యింద్రియ నిగ్రహం అనే ఆయుధాలను శత్రువులను మిత్రులుగా, దుండగులను సజ్జనులుగా, అజ్ఞులను విజ్ఞులనుగా మార్చడానికి ఉపయోగించారు అవ్వారు ఓముక్తి జాతులు సమాజంలో అట్టడుగున పడి వున్న వారు ప్రభుత్వ సహకార తో పైకి వస్తామని ఆశ పడినప్పుడు ఆ ఆశ ఆచరణలో దెబ్బతిన్నప్పుడు వారు ఎట్ మార్గంలో తిరిగినప్పుడు ప్రభుత్వం విజ్ఞులు ఈ అనే దానిని ఆచరించి వారిని తమింపే పంథాలో ఎందుకు పోవడం లేదు వీరు యింత అవస్థపడుతూ యుంటే ప్రేమ మంత్రాన్ని ఉపదేశించిన మహాత్మాగాంధి పేరు చెప్పుకుంటూ, ఆ ప్రేమ అట్టడుగున ప్రజానీకాని ఎందుకు చూపెట్టడం లేదు? ఈ సెంటినరి యుగంలో ప్రతి ప్రాంతంలో పదిమందికి సహాయం చేయగలిగినటువంటి స్థితిలోకి వచ్చి రాజకీయంగా ఒకస్థానాన్ని పొందినటువంటి సర్ పంచ్‌లనుముక్కుముక్కలు చేసి రక్తపాతం చేసి సర్వనాశనం చేస్తూ ఉంటే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకొన్నది అంటే ఎంత మహాత్మాగాంధి మీద వీళ్ళకు ప్రేమ ఉన్నదో చూడండి గాంధిగారి ఆత్మశాంతి కోసం నేను మరొకసారి హరిజన గిరిజన ప్రజానీకం అందరి తరపున ప్రతి శాసనసభ్యుడిని ప్రార్థిస్తున్నాను మనం వెళ్ళేటప్పుడు ఎవరి నియోజవర్గాన్ని వారు దర్శించి అక్కడ ఉన్నటువంటి అమానుష చర్యలను ప్రతిఘటించి ప్రతి ఒక్కరిలో మహాత్మాగాంధిపై ప్రేమ భక్తి విశ్వాసాలు జనింప చేసేటట్లుగా ఒక కార్యక్రమం తీసుకొని మహాత్మాగాంధి గారి ఆత్మకు శాంతి కలిగించేటట్లుగా ప్రవర్తించాలని నేను మరొకసారి ప్రార్థిస్తున్నాను శాసనసభ తరపున మహాత్మాగాంధికి మరొకసారి జోహారులు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను

(శ్రీ వి సి కేశవరావు (సంతమూతలపాడు) — అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన గాంధిగారి సెంటినరి సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాము గాంధిగారి మీద ఎంత భక్తి ఉన్నదో మనకు అర్థం అవుతున్నది తీర్మానం చేసి ముఖ్యమంత్రి గారు వెళ్ళిపోయారు 20 మంత్రులలో ఒక్కమంత్రికి కూడ గాంధి సిద్ధాంతాలలో నమ్మకం ఉన్నదా అని నేను అడుగుతున్నాము గాంధిగారి గురించి మరల ఒకసారి చెప్పుకుంటున్నాము మహాత్ముడు, యుగపురుషుడు అవతారమూర్తి అని చెపుతున్నాము హిందువులు అయిన వారందరు తిరుపతి వెళ్ళి ఉంటారు తిరుపతి దేవస్థానంలో నిలబడి ఆ తిరుపతి వెంకటేశ్వరస్వామిని చూస్తూ ఉంటే వారు వచ్చి వైప్ అయిపోయింది వెళ్ళండి అంటే మనకు ఎంతో బాధ కలుగుతుంది. ఒక్కమంత్రి కూడ లేరు ఈ సందర్భంలో మంత్రులు ఎవరు లేకపోతే న్యాయంగా ఈ డిస్కషన్ చేయడానికి వీలు లేదు గాంధీగారు మరల పుట్టివస్తే మాకు ఎక్కడ మంత్రి పదవులు పోతాయో అన్నట్లుగా వున్నారు కొంతమంది. ఎందుకంటే గాంధీగారి సిద్ధాంతాలు శాంతి, సత్యం, అహింసలపైన ఆధారపడివున్నాయి. ఇప్పుడు మనరాష్ట్రంలో అంతా

అహింస కుతత్వంమీది ఆధారపడివున్నది ఇటువంటి పరిస్థితులలో మనం గాంధీని టినది గురుపుకుంటున్నాం ఆయన యుగపురుషుడు, అవతార మూర్తిఅని అనుకుంటున్నాం మనమంతా—దాదాపు కొందరు యిక్కడ వారంతా తిరుపతి వెళ్లివుంటారు. తిరుపతిస్వామి ఎదుట నిలబడివున్నప్పుడు ఎవరయినా వచ్చిపోమ్మని అయిపోయింది వెళ్లండి, అంటే అప్పుడు మనకు ఎంతబాధ లుగుతుందో అదేవిధంగా గాంధీగారిని చూస్తున్నప్పుడు కూడా అనిపిస్తుంది ఆయనను ఎంత చూసినా తనివి తీరేదికాదు మహాత్మాగాంధీగారిని 1929 నుంచి నాటికి 47 వరకూ అనేకసార్లు చూసే అవకాశంనాకు కలిగింది గాంధీగారి విగ్రహాన్ని చూడడం, వారిమాటలువినడం ఎంతోతృప్తికరంగా వుండేది వారు మానవ హృదయాలను తరింపజేసేవారు అటువంటివారిని యుగపురుషుడు అంటారు. జాతిపిత అని చెప్పడం ఎంతో సమంజసంగా వుంటుంది మహాత్మాగాంధీ save Harijans from the clutch of other religions అని ఎందుకు చెప్పారంటే — 1929వ సంవత్సరంలో క్రైస్తవులు, మహమ్మడీయులు యీ హరిజన జాతిని వారి మతాలలో కలిపేసుకోవాలని ఎంతో ప్రయత్నంచేశారు అదిచూసి సహించలేక, హరిజనులుకూడా హిందువులే, అనిచెప్పి వానిని పటిష్ఠంగానైనా రక్షించాలని, వారు హిందువులలో ఒకభాగం అనిచెప్పి, వారు ప్రాయోపవేశం చేసిన సంగతి జ్ఞాపకంచేస్తున్నాను ఆసమయంలో వారు ప్రాయోపవేశం చేసివుండకపోయినట్లయితే అసలు హరిజనజాతే వుండేదికాదని మనవిచేస్తున్నాను అట్టడుగున పడివున్న హరిజనజాతిని వుద్ధరించడంలో రాష్ట్రాలన్ని తిరిగారు, గ్రామగ్రామానికీ వెళ్లారు, డబ్బు వసూలుచేశారు ఆరోజుల్లో స్త్రీలుకూడా, మంగళసూత్రాలను కూడా హరిజనుల అభివృద్ధికొరకు యిచ్చారు ఆదబ్బుతో చదువుకున్నటువంటి వారే నాబోటివారు ఇప్పుడు హరిజనుడికి నోరుతెరిచి మాట్లాడే శక్తివచ్చిందంటే — అది అరోజున గాంధీగారు పెట్టిన భిక్షే అనిచెప్పడంలో అతిశయోక్తి ఏమీలేదని మనవిచేస్తున్నాను వారు కూడా గాంధీగారి ఆశీస్సులతోనే పైకివచ్చారు కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు అయ్యదేవర కాశేశ్వరరావుగారు వారంతా గాంధీగారి అడుగుజాడలలో నడచి, హరిజనులకు అభివృద్ధి చెయ్యాలని తలా ఒక హరిజనుడిని తీసికెళ్ళి చదివించారు ఆ తరువాతనే హరిజన జాతి అని యీనాడు చెప్పుకుంటున్నాం చెప్పగలుగుతున్నందుకు సంతోషిస్తున్నాం. తరువాత, యిప్పుడు అంటరానితనం పోయిందని కొందరంటున్నారు; పోలేదని కొందరంటున్నారు గాంధీగారు ఏమి చెప్పారంటే — 'హిందువులలో హృదయ పరివర్తన వచ్చినవాడుకాని యీ అస్పృశ్యత నివారణ కాదు' అని గాంధీగారు వున్నంతవరకూ హరిజనులకు సంబంధించిన పనులన్నీ చాలా బాగ్రత్తగానే జరిగాయి. ఇప్పుడు గాంధీగారిని తలచుకునే వారే లేరు జాతిపిత అని చెప్పుకుంటాము కాని, సెంటిమెంటు భయంలోపైబడి గాంధీగారికి ప్రియతమమైన పని మనం చేస్తున్నామా ? అని మేము అడుగుతున్నాను. గాంధీగారికి ప్రియతమమైన పని — 'అట్టడుగున పడివున్న హరిజనులను అభివృద్ధిలోకి తీసుకురండి' అన్నారాయన. స్వీరాజ్యం సంపాదించాము దేశం అభివృద్ధిచెందుతున్నది; కాని అట్టడుగునపడివున్న యీజాతిని వృద్ధిచెంద

డానికి ఏమైనా జరుగుతున్నదా? మొన్ననే యీ మధ్యనే ముఖ్యమంత్రిగారు హరిజనులకోసరకు కోటి రూపాయలు ఇచ్చాము అన్నారు మేము ఎంతో సంతోషించాము ఈ కోటి రూపాయలతోనైనా హరిజనులకు అభివృద్ధి జరుగుతుందనుకున్నాం. కాని, తీరాచూస్తే-గత సంవత్సరం ఖర్చుగాని 20 లక్షలు ప్లస్ 80 లక్షలు-కలిపి కోటి రూపాయలు అన్నారు అదీ యిప్పటి ప్రభుత్వం యొక్క లక్ష్యం పేరుకు మాత్రం కోటి రూపాయలు అని చెప్పి, హరిజనుల అభివృద్ధికి అని చెప్పి యీ సంవత్సరం కనీసం ఒక్కొక్క జిల్లాలో వంద గ్రామాలలోనైనా house sites యిస్తామని చెప్పారు ప్రతి జిల్లాలో కలెక్టర్ యిదే వుద్ఘాటించాము కాని ఎక్కడయినా జరిగిందా? అని నేను అడుగుతున్నాను. నిజంగా గాంధీగారి ఆత్మకు శాంతి కలగాలంటే అట్టడుగున పడివున్న యీ హరిజనులను పైకి తీసుకురండి మానవులుగా చూడండి గ్రామాలలో వాని నెవరూ మానవులుగా చూడడంలేదు చెరువుకు పోయి నీళ్లు తెచ్చుకోడానికి వీల్లేదు ఎవరో ఒక శూద్రుడు వారికి ముంచిపోయవలసిందే తప్ప యింకా వారు నీళ్లు తెచ్చుకోలేని పరిస్థితులున్నాయి ఈనాడు పరిపాలన చేస్తున్నది కాంగ్రెసు ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుగా వున్నది. మర్డర్లు అనేక అవినీతి పనులు జరుగుతున్నాయి ఈనాడు ఒక్క మంత్రి అయినా గ్రామాలలోని హరిజనవాడకు వెడుతున్నాడా అని అడుగుతున్నాను మద్రాసు గవర్నమెంటులో హాడార్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు హరిజనవాడకు వెళ్ళి camp చేసి, వారి కష్టాలు తెలుసుకునేవారు కాని, మన మంత్రులు 8 మంది వున్నారు. హరిజనవాడకు వెళ్లే మంత్రి ఒక్కరయినా వున్నారా? అని అడుగుతున్నాను అస్పృశ్యత గురించి మాట్లాడే మంత్రి ఎవరయినా వున్నారా? ఇటువంటి పరిస్థితులలో మనం ఏమి చెయ్యాలి?

శ్రీ డి. వెంకటేశం —ఒక చిన్న క్లారిఫికేషన్ కావాలి ఇంత మంది మంత్రులలో ఎవరైనా హరిజనవాడకు వెళ్ళేవారు వున్నారా? అన్నారు. ఎంతమంది ఆదర్శప్రాయులుగా ఎన్నికకాబడిన హరిజన M L A లు హరిజనవాడకు వెడుతున్నారు? చెప్పవలసిందిగా సూటిగా అడుగుతున్నారు

శ్రీ వి. సి. కేశవరావు —వారు గనుక నా నియోజకవర్గానికి వస్తే తెలుస్తుంది. వారికి తెలియకపోవచ్చు ఈ సందర్భంలో నేనొక సలహా యిచ్చి వెళ్ళవలసినదిగా కోరుకుంటాను. ముఖ్యంగా కాంగ్రెసువారం అనుకునే M L As, మంత్రులు గ్రామగ్రామానికే వెళ్ళండి Harijan day జరిపించేట్లు చూడండి. అక్కడి విద్యార్థులు సరిగా చదువుకుంటున్నదీ, లేనిదీ చూడండి అని కోరుతున్నాను ముఖ్యంగా గాంధీగారి మనస్సు తృప్తిపడవలయునంటే ముఖ్యం చేయవలసినవి నాలుగైదు వున్నాయి ప్రతి హరిజనవాడలోనూ ఒక స్కూలు వుండేట్లు చూడాలి ప్రభుత్వం వారు విద్యా విషయాలలో పైకి వచ్చినప్పుడే వారిలో చైతన్యం వస్తుంది అప్పుడే వారు అభివృద్ధి చెందుతారు. అదే ఆర్థికాభివృద్ధికూడా తోడ్పాటు కలగజేస్తుంది. అందువలన ప్రతి హరిజనవాడలోనూ స్కూలు వుండేట్లుగా చేయవలసిందిగా కోరుతున్నాము.

రెండవది —హరిజనుల [illegible] కొన్ని యిన్ స్టిట్యూషన్స్ వున్నాయి అడాప్ట్ చేసుకున్నప్పటికీ అభివృద్ధి చేయటం చూడండి తరువాత హరిజన స్కూల్స్ చెన్నై లో ఎలిమెంటరీ స్కూల్స్—యిలాంటి వాటి [illegible] యిచ్చి వాటిని ప్రభుత్వం అభివృద్ధిలోకి వచ్చేట్లు చూడాలి తప్పదు. హరిజనులు గ్రామాలలో యిళ్ళ విషయంలో ఎంత బాధపడుతున్నారో మీకు తెలుసు ఒకరు యిళ్ళస్థలాలు యిస్తామని అంటే ఇంకొకరు వద్దు అంటున్నారు వారికి తప్పకుండా యిళ్ళస్థలాలు యివ్వడం ప్రతి ఎం.యి.వుపూ కూడా శపథం తీసుకోండి—'ఈ రోజునుండే కనీసం ఒక హరిజనుడినైనా నేను అభివృద్ధిలోనికి తీసుకు వస్తాను' అని అప్పుడే యీ జాతి అభివృద్ధి చెందుతుంది. వారు ఆర్థికంగా బాగుపడడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొనినట్లయితే మనం గాంధీగారి వుద్దేశాలను అమలు జరిపినట్లు అవుతుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి పాపారావు (నగరికుటకం) —అధ్యక్షా, ఈనాడు గాంధీగారి శతజయంతి ఉత్సవ సందర్భంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన జోహార్ తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నేను సభ్యులకు ఒక మనవి చేయదలచుకున్నాను ఇంక 50 నిమిషాలవ్వటానికి వున్నది బహుశః యీ సభలో యిప్పుడున్నవారందరూ మాట్లాడదలచుకున్నవారే అనుకుంటాను మాట్లాడినవారు వెళ్ళిపోతున్నారు తుదకు నేనూ, డెప్యూటీ స్పీకరుగారూ మిగులుతామేమో, నేను చెప్పలేను గాంధీగారి ఎడల అంత భక్తి, శ్రద్ధ ప్రకటిస్తున్నాము సభ్యులు. సోషల్ వెల్ఫేరు డిమాండుపైన మాట్లాడినట్లుగా మాట్లాడకండా,—సంఘంలో ఎన్నో దురాచారాలున్నాయి, వాటన్నిటినీ నిర్మూలన చేయడానికి మహాత్ముడు తన జీవితం అంకితం చేశాడు కాబట్టి, వారి ఆశయాలగురించి గౌరవ సభ్యులు క్లుప్తంగా మాట్లాడాలని కోరుతున్నాను

శ్రీ టి పాపారావు —మహాత్మాజీమీద మనకు ఎంత భక్తి శ్రద్ధలున్నాయో, వారి ఆదర్శాలను మనం ఎంతవరకు పాటిస్తున్నామో యీనాడు యీ జోహారు తీర్మానంమీద రెండుసార్లు కోరంగంట మ్రోగడంబట్టి మనకు బోధపడుతుంది మహాత్ముడు మన జాతిపిత, భారత భాగ్యవిధాత. వీరు ఒక పార్టికేకాదు, జాతికే పెద్ద ఈనాడు వారిని గురించి చెప్పుకోడానికి మనకు భాషకూడా చాలదని మనవి చేస్తున్నాను ఇప్పుడు కేశవరావుగారు చెప్పినట్లు పీడిత ప్రజాకోటికి సేవ చేయడమే ఆయన తమ ముఖ్యమైన వరమావధిగా పెట్టుకున్నారు. వారు ఏ పని చేసినా సత్యసమ్మతంగా, హృదయపూర్వకంగా, త్రికరణశుద్ధిగా చేసేవారు. వారి తపోశక్తిచేతనే 50 కోట్ల భారత ప్రజలను ఆకర్షించారు, అంగరిపై ఒక్కమాటమీద నడిపించగలిగారు. ఈ సందర్భంలో వారు ఆచరించిన సత్యాహింసలను మనం ఎంతవరకు అవలంబిస్తున్నామో మనం ఒకసారి సింహావలోకనం చేసుకుంటే బాగుంటుంది. ఒక్కొక్క యుగంలో ఒక్కొక్క యుగపురుషులు పుడుతూవుంటారు. క్రీస్తు, బుద్ధుడు పుట్టారు.

అదేవిధంగా గాంధిగారుకూడా పుట్టాను కృష్ణభగవానుడుకూడా భగవద్గీతలో చెప్పాడు "ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే" అని సంభు సంప్కరణచేసి, ధర్మ సంస్థాపన చేయడానికి ఒక్కొక్కప్పుడు యుగపురుషులు పుడుతూ వుంటారు. మహాత్ముడు, భారతజాతిపిత, భారత స్వాతంత్ర్య రథ సారథి, మహనీయుడు యీనాడు మనలో లేడు అటువంటివారిని మనం జ్ఞాపకంలోకూడా వుంచుకోకుండా, వారి ఆచరణలను మరచిపోతున్నామంచే ఇది విచారించదగ్గ విషయమని మనవి చేస్తున్నాను ప్రతివారూ తమ మనసుకు శాంతి కలగాలంచే గాంధిగారి సత్యాహింస సిద్ధాంతాలను. పీడిత ప్రజాకోటి ఉద్ధరణను మనం ఎంతవరకు చేస్తున్నాము అని ఆత్మవరిశీలన చేసుకొని, పునీతం చేసుకుంచే వారికి యీ జోహార్లు అర్పించడం పార్థకం అవుతుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ కె అంజనరెడ్డి (హిందూపూర్) —అధ్యక్షా, మహాత్మాగాంధీగారి శతజయంతి సందర్భంలో వారికి శ్రద్ధాంజలి ఘటించడానికి మన సభానాయకులు పెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తున్నాను ఈనాడు మార్క్స్, లెనిన్ అన్ని దేశాలలో కూడా ఏవిధంగా గౌరవింపబడుతున్నారో అంతకంటె మిన్నగా అన్ని దేశాలలోకూడా పూజింపబడి, గౌరవింపబడే మహా త్తరవ్యక్తి మహాత్మాగాంధి వారి నాయకత్వంలో మనం స్వాతంత్ర్యం సంపాదించుకోవడం భారతీయులమైన మనకు ఎంతో గర్వకారణం. ఈ సందర్భంలో మనం వారి సిద్ధాంతాలను అనుసరించడంద్వారానే వారికి ఆత్మశాంతి కలుగజేసినవారమవుతామని, మనం ఆత్మపరిశీలన, ఆత్మపరిశోధన చేసుకోవడం ఎంతైనా అవసరం ఏదేశ చరిత్ర చూచినా, స్వాతంత్ర్యం సంపాదించడంలో నాయకత్వం వహించినవారే తదుపరి రాజ్యాంగాన్ని దిద్ది, ప్రజలను ముందుకు నడిపించి వాగ్దానం చేసిన మాటలను కార్య రూపంలోపెట్టి ప్రజల శ్రేయోరాజ్యానికి కృషిచేయడం జరుగుతూ వచ్చింది కాని, గాంధిగారి నాయకత్వంలో స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత, వారు చెప్పిన అష్టాదశ సూత్రాలను నిక్కచ్చిగా దేశంలో రాజ్యాంగంప్రకారం అమలు చేసి శ్రేయోరాజ్యస్థాపనకు కృషిచేసే పరిస్థితి కలుగలేదు ఇది చాలా చింతించ వలసిన విషయం. గాంధిగారు కలలుకన్న, మనకు శ్రేయోరాజ్యానికి సంబంధించిన ఆర్థిక సూత్రాలను కె సి. కుమారప్పగారు, వారి అనుయాయులు వివరించారు కాని, వాటిని విద్యావిధానంలో చొప్పించి, వాటిని అధ్యయనం చేయించి గాంధిగారి జీవితవధంలో పయనించే పరిస్థితులను కల్పించకపోవడం చింతించవలసిన విషయం. విద్యార్థులలో దేశవ్యాప్తంగావున్న అసంతృప్తి, అవిధేయత, అశ్రద్ధ, క్రమశిక్షణారాహిత్యం—వీటన్నిటిని తొలగించాలంచే గాంధిగారి సిద్ధాంత ప్రబోధాలే ప్రధానమైనటువంటివి వీటిని మన విద్యా విధానంలో చొప్పించడానికి మనం గట్టిగా ప్రయత్నంచేసి, వారుచెప్పిన అష్టాదశ సూత్రాలనుక్రమంగా అమలుచేసినప్పుడే మనం హృదయపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటించినట్లవుతుందికాని యీ పద్ధతిలో చేస్తే ప్రయోజనంలేదు. అందరూ కూడా ఇకముందైనా వారు చెప్పిన పథంలో పయనిస్తామని శపథం తీసుకుంటూ వారికి అంజలి ఘటించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) —అధ్యక్షా, పూజ్య బాపూజీ శతజయంతి సందర్భంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని బలపరచడానికి నేను చాలా సంతోషపడుతున్నాను దేశస్వాతంత్ర్య పోరాట సందర్భంలో వారిచ్చిన పిలుపునసరించి రెండుసార్లు జైలుకు వెళ్ళడం, త్రిపుర, రాంఘర్ కాంగ్రెసులకు హాజరయి వారి ఉద్బోధలు వినడంతోపాటు యీ సందర్భంలో యీ తీర్మానాన్ని బలపరచమనికి నేను చాలా సంతోషపడుతున్నాను. మహాత్ముడు ఎన్నో సిద్ధాంతాలు చెప్పారు ఇప్పుడు ఆ సిద్ధాంతాల్నిటినీ పఠరువు పెట్టుకుంటే ప్రయోజనం లేదు. వాటిని ఎంతవరకు ఆచరణలో పెట్టుతున్నాము, పెట్టలేకపోవడానికి కారణాలు ఏమిటి అని ఒక్కసారి జరిగిన కార్య క్రమాల సమీక్ష చేసుకుంటే మనం ఆశించిన మేరకు ఆచరణలో పెట్టలేకపోతున్నామనేది నిర్వివాదం కాంగ్రెసు ప్రభుత్వంలో లేని రాష్ట్రాలలో ముఖ్యంగా మదరాసులో గాంధీజీ సూక్తులను ఫలకాలమీద చెక్కించి గ్రామీణ ప్రాంతాలలో కార్మికులుండే ప్రాంతాలలో కూడా ప్రతిష్ఠించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎందుకు? చిన్నప్పటినుంచే విద్యార్థులలో యువకులలో యీ భావాలు పాతుకు పోయేటట్లు చేస్తే దేశ కళ్యాణానికి ఎంతో తోడ్పడుతుందనీ న్యాయమైన రాజ్యాన్ని స్థాపించుకొని, సాగించుకుని, దాని ఫలితాలనుభవించడానికి యివి పునాదులుగా పరిణమిస్తాయని చేసింది నాన్ కాంగ్రెసు గవర్నమెంటు అయినా అక్కడ అవని చేస్తున్నది ఇక్కడ కాంగ్రెసు ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయి. ప్రధానమైన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని మనవిచేస్తున్నాను ప్రభుత్వం ఎక్కువ కార్యక్రమాలు చేపట్టాలి హరిజనోద్ధరణకు గాంధీగారు ఎంత ప్రాముఖ్యత ఇచ్చారో మనకు తెలుసును ఖంగీ కాలనీలలోను హరిజన కాలనీలలోను కాపురం పెట్టేవారు ఆయన. మంత్రులు ఎక్కడికైనా వెళ్ళేటప్పుడు హరిజన వాడలలో ఉండడానికి ప్రయత్నం చేయండి దానితో పెచ్చు తగ్గుబు భేదం లేకుండా గ్రామ పెద్దలు మీమీద అభిమానం లేకపోయినా పనులు కోసమైనా మీ వద్దకు రావలసి ఉంటుంది కనుక కొంత నైతిక విలువ హరిజనులకు కలుగుతుంది. వారు అంటరానితనం అరికట్టడానికి ఇంటర్ కమ్యూనల్ మారేజెస్ ఏర్పాటు చేశారు శ్రీమాన్ రాజాజీగారు అందుకున్న విషయం అందుకొక ఉదాహరణ. అందువల్ల మీరుకూడా ఇంటర్ కమ్యూనల్ మారేజీలను ఎంకరేజ్ చేయండి ఇటువంటి సంస్కరణ కార్యక్రమాలు చేస్తే ఉద్యోగాలు ఇస్తామని చెప్పండి. అట్లాగే సహపంక్తి భోజనాలుకూడా ఏర్పాటు చేయండి మిడ్ డే మీల్సు పెట్టినప్పుడే మంత్రులు పోయిన చోట హరిజన వాడలలో ఇటువంటి కార్యక్రమాలు సాగిస్తే బాగుంటుంది మహాత్ముని త్యాగం గురించి చాలా చెప్పారు. త్యాగం అనేది ఈనాడు చాలా తక్కువ మందిలో తక్కువ మోతాదులో కనిపిస్తున్నది ముఖ్యమంత్రిగారు మంత్రులను నియమించేటప్పుడు [illegible] సంబంధించిన వారిలోనే కొత్తవారిని తీసుకుంటే బాగుంటుంది. [illegible] తీసుకుంటే వారిలో జీర్ణించిన భావాలుండవచ్చును. [illegible] తీసుకుంటే నవీన భావాలతో క్రొత్త ఉత్సాహంతో పనిచేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధమైన త్యాగం మాపిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను మహాత్మా గాంధీగారు బ్రతికుండగా ఉన్న వ్రతాలలోనం ఎన్నో త్యాగాలు చేసారు, మూడవ

దగ్గరలోనే ప్రయాణం చేసేవారు. ఉప్పు తినేవారు కాదు కొల్లాయి కట్టేవారు దరిద్ర నారాయణుని జీవితం గడిపేవారు ఆయన పద్ధతులలో మనం నడిచిన ఆదర్శప్రాయమైన రాజ్యం నడిపించడానికి వీలుంటుందని మనవిచేస్తూ ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను

శ్రీ పి నిర్మయ్య (పాల్వంచ) —అధ్యక్షా, మహాత్ముని శతజయంతి ఉత్సవం వరుసగా చేసుకుంటున్నాము మహాత్ముని సిద్ధాంతాలు చాలా గొప్పవి ఆయన సీదాసాదా బతుకు జీవి. అన్నివిధాల సౌఖ్యాలు, సుఖాలు, భోగాలు అనుభవించే శక్తి ఉండి చాలా వినీతంగా నిండుగా జీవించే పద్ధతి ఆచరించడం మహాత్ముని సిద్ధాంతం ఇప్పుడది కాంగ్రెసు సిద్ధాంతం అనండి, మానవ సిద్ధాంతం అనండి—అది ఆయన సిద్ధాంతం అన్న మహానుభావుడు, భగవంతుడే అని చెప్పవచ్చును ఒకసారి ట్రైనులో సర్దార్ జమలాపురం కేశవరావుగారితో వెళ్ళినప్పుడు కొన్నిమాటలు చెప్పారు చాలా చక్కని సూచన. అక్కడ చాలా గొప్పవారున్నారు ఆయన గెట్టును చూపించి చెప్పారు—చెట్టు మనం పుట్టిస్తే పుట్టిందికాదు దానిని పరమేశ్వరుడే సృష్టించాడు చెట్టుకూడా పరోపకారం చేస్తున్నది ప్రతిఫలం తీసుకోకుండా పరోపకారం చేస్తున్నది ఆకులు, పండ్లు, పూలు ఇస్తున్నది ఏ ప్రతిఫలం తీసుకోకుండా రకరకాలైన ఇండ్లు కట్టుకోడానికి ఉపయోగపడుతున్నది వంటచేసుకోడానికి బూడిదై త్యాగంచేసి మానవజాతికి ఉపకారం చేస్తున్నది. మేఘాలు అన్ని సముద్రాలలోని నీళ్ళుత్యాగి ప్రపంచానికి వర్షం ఇస్తున్నాయి అనేక జీవులు మానవునికి ఉపయోగపడుతున్నాయి అవి మన జీతగాళ్ళా? మనం జీతం ఇచ్చి పెట్టుకుంటున్నామా? పరమేశ్వరుడు సృష్టించాడు ప్రతిఫలం తీసుకోకుండానే గొప్పలు పాలు, పెరుగు మనకు ఇస్తున్నాయి అవే పడించిన మేతను మనం వేస్తున్నాం ఆ పాలు మనం త్రాగుతున్నాము నదులు అనేక వందలమైళ్ళ దూరంనుంచి వస్తుంటే ఆనకట్టలు కట్టుకుని మనం పంటలు పండించుకుంటున్నాం. నదికి ఏమైనా డబ్బులు ఇస్తున్నామా? ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా పరోపకారం చేయాలనే ఆయన సిద్ధాంతం చాలా గొప్పది ఇంతవరకు మనం అందరం ఆయన పేరుమీదనే బ్రతుకుతూ స్తున్నాము కాని ఆచరించడంలో చాలా లోపాలున్నాయి ఆయన జ్ఞాపకార్థం ఈవేళ ఉన్నం చేసుకుంటున్నాము ఇటువంటి సందర్భంలోకూడా ఒందుతో కొందరు రాజకీయాలు తెచ్చి మాట్లాడారు ప్రభుత్వాన్ని తిట్టారు అందరిని తిట్టారు. తెలంగాణా ఉద్యమం పెద్దలకు నమస్కారాలుచేసి, కాళ్ళుపట్టి దండంపెడుతూ, మనవి చేస్తున్నాను—ఏమిటంటే—రాజ్య అధికారాన్ని బలహీనపరచకండి పరిచినట్లయితే అది మనకే నష్టం. జాతికి నష్టం అందరికి నష్టం గాంధీజీ సిద్ధాంతం మనమ్మే కాంగ్రెసు పక్షమనిగా చెబుతున్నాను తెలంగాణా కావాలంటే తీసుకోండి మనం కావాలని కోరుకుంటే వస్తుందా? దైవసంకల్పం అయితే వస్తుంది. కావంటే రాదు రాదనే కోపంతో అన్నీ తగలపెట్టడం, తిట్టకొడం అది చేయడం అభివృద్ధి చేసుకునే సిద్ధాంతమా లేక కాంగ్రెసు సిద్ధాంతమా అని అడుగుతున్నాను గాంధీగారు ఇచ్చిన బాణాలు మావద్దకూడా ఉన్నాయి.

వారి ఉద్దేశాన్ని మార్చివేసే శక్తిగూడా ఉంది సమాజంలో అటువంటి మనుషులు లేని కారణంచేత కష్టాలన్నీ వస్తున్నాయి మేము పట్టుపట్టే పట్టు అటు ప్రత్యేక తెలంగాణా రావాలనే ఉద్దేశంతో ఇంత తీవ్రంగా ఉన్నాం కాంగ్రెసు సిద్ధాంతంకాదని గాంధీజీ సిద్ధాంతంకాదని మనవి చేస్తున్నాను వారి మనస్సులు మార్చడానికి గాంధీజీ సిద్ధాంతాల ప్రచారం వారి [illegible] చేయడానికి వీలులు ఏర్పడినప్పుడు చెంపలు [illegible] సులభంగా శక్తి కాంగ్రెసు ఉంది. మనుష్యుల దురభిప్రాయాలు [illegible] హృదయాలనైనా మార్చివేసే శక్తి లవి ఆవేశంలో కాల్పులు వంటి విషయాలతో ఒక నిర్ణయం పెట్టుకున్నందుకే చాలా [illegible] దాచిన హృదయాలను శాంతపర్చుకోవాలని దేశం [illegible] మార్చివేయడానికి అందరు కలిసి ప్రయత్నించాలని కోరుతున్నాను [illegible] విషయంలో అంగీకారం తెలియజేస్తూ [illegible] మనవి చేస్తూ వెళ్ళిపోతున్నాను

(శ్రీ ఎమ్ వెంకటనారాయణ అధ్యక్షా, నేడు యావత్ ప్రపంచం మహాత్మా గాంధీ జన్మించి 100 సంవత్సరాలైన పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నది. ఇది మనదేశానికి గర్వకారణం ఈ సందర్భంలో అంజలి ఘటించే [illegible] ప్రధానమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ఇటువంటి సంక్షోభంలోకూడా పరిష్కార మార్గం పట్టి చేసే ప్రయత్నం చేయడం విచారకరమైన విషయం. దీనిని గురించి ఇంకా చెప్పాలంటే పెద్ద కథ ఉంది అటువంటి తక్కువ స్థాయికి దిగజారడం కాకుండా మహాత్ముని చరిత్ర గురించే మనం చెప్పుకోవలసి ఉంది మహా మేధావులు, ఋషిపుంగవులు, మహాత్ములు అనేకమంది మనదేశంలో ఉన్నారు. చాలా మేధావులున్నారు మేధస్సు కలిగిన రాజకీయనాయకులున్నారు కాని మహాత్మాగాంధీని పోలిన ప్రజానాయకుడు లేడని చెప్పడంలో సందేహం లేదు ప్రజల వాడి నిధానాన్ని తెలుసుకున్నవారిని భారతదేశంలో ఎవరినైనా చెప్పుకోవాలంటే గాంధీజీని చెప్పిన తరువాతనే ఎవరినైనా చెప్పాలి. మహాత్ములున్నారు, భోగులున్నారు, ఋషులున్నారు, ఋషిపుంగవులున్నారు, అనేక దేశాలలో ఉన్నారు కాని గాంధీజీ మాత్రం కాను చేసినది చెప్పాడు, చెప్పింది చేశాడు చావివల్లనే వారు మన భారతదేశంలోనే కాకుండా ఈరోజున హింసను మాత్రమే నమ్ముకున్న రష్యా దేశం, యుగోస్లావియా, ఇంగ్లండు, అమెరికా మొత్తము యావత్ప్రపంచంలోకూడా గాంధీమహాత్ముని యొక్క అహింసా విధానం ద్వారానే తమ ప్రయత్నాలను సాధ్యం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి అందులో ముఖ్యంగా రష్యాదేశంలో గాంధీ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయంటే భారతీయులకు గర్వకారణం. మనం హరిజనులను గిరిజనులను అట్టడుగున ఉన్నవారిని అభివృద్ధిపరచవలసిన అవసరం ఎంతయినా ఉందని యిప్పటివరకు చెప్పినవారు చెప్పారు. వివాదం లేదు అయితే భరతభాలుగా [illegible] ఉన్న అంటరానితనం [illegible] పోగొట్టి అభివృద్ధి చేయడానికి ఈ ధ్యేయం తోడ్పడుతుంది అయితేనేటికి

సింహావలోకనం చేసుకుంటే ఆత్మవిమర్శచేసి చూసుకుంటే 22 సంవత్సరముల క్రితం స్వాతంత్ర్యం సంపాదించిన ఈ కాలంలో చాలా గణనీయమైన అభివృద్ధిని సాధించామని చెప్పడంలో సందేహం లేదు ఉదయం హరిజన నాయకుడు శ్రీ గున్నయ్యగారు ఈ శాంతము అప్పృశ్యత పోయిందని చెప్పారు తరతరాలుగా పాతుకుపోయినదానిని పోగొట్టలేకపోవడం ఒకేసారి పోగొట్టలేక పోవడం ప్రభుత్వ లోపం కాదు కేవలం ప్రభుత్వ యంత్రాంగం ద్వారా మాత్రమే కాకుండా ప్రజలలో నైతికమైన స్థాయి పెరిగి ప్రజలలో యిట్లాంటి భావాలు కలిగినప్పుడే పూర్తిగా సాధ్యం అవుతుంది లేకపోతే కాదని చెప్పడానికి ఎంతమాత్రం సందేహం లేదు అందుకని పెట్టుబడిదారుల ఏజెంటు అని ఉచ్చరించినవారు చాలమంది, గాంధీజీ పెట్టుబడిదారుల ఏజెంటు అని తమ చరిత్రలో వ్రాసుకున్న కమ్యూనిస్టులు ఈ సభలో గాంధీజీని ప్రశంసించడము చాలా గర్వకారణం అహింసా విధానానికి సిద్ధాంతాలకు చాలా గర్వించే విషయం అని చెప్పడానికి ఎంతమాత్రం సందేహంలేదు భగవద్గీతకు ఎంతోమంది భాష్యాలు వ్రాశారు. గాంధీజీ చెప్పినప్రవచనాలకు అనేకరకాల రంగుటద్దాలతో చూసినందువల్ల వేరు వేరు రాజకీయ పార్టీలకు వేరు వేరు విధాలుగా గాంధీజీ ప్రవచనాలు కనిపించాయని చెప్పడంలో సందేహంలేదు అందుచేత గాంధీజీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రభుత్వం చేసిన ప్రతి పనిలోను సహాయపడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి వెంకటేశం — మహాత్ముని శతజయంత్యుత్సవ సందర్భముగా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ గాంధీగారి ఆత్మశాంతికి జోహారులర్పిస్తున్నాను ప్రప్రథమంగా నేను 1944 సంవత్సరంలో గాంధీగారిని మదరాసులో చూసే అవకాశం కల్పించినది అప్పుడు వారు మీటింగులో "రఘుపతి రాఘవ రాజారాం" అనే పాల్గొనతో ప్రారంభం చేసి గొప్ప విషయాల గురించి చెబుతూ ఉంటే ఆయన ఎంత త్యాగశీలురో అర్థం అయినది అటువంటివారు చేసిన కృషి ఫలితంగా 1947 లో స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత వారు చెప్పిన దీక్ష దేశభక్తి దేశంలో రోజు రోజుకు దిగజారిపోవడం శోచనీయంగా ఉంది అధ్యక్షా! తమకు తెలియనిదికాదు దీపావళి, సంక్రాంతిమొదలగు పండుగలు చేసుకుంటూ స్వాతంత్ర్యం సంపాదించి మనలను కాపాడినవారి విముక్తి చేసిన మహానుభావుల చరిత్ర మనకు స్వాతంత్ర్యం గురించిగాని చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామంటే ఎంత శోచనీయమో చెప్పవలసిన అవసరంలేదు కాని ప్రభుత్వం ఆచరణయోగ్యంగా పంచాయత్‌రాజ్ ద్వారా గాంధీ దివంగతులైన జనవరి 30 తేదీన ఆ ప్రాంతీయ సమితి క్రింద కొన్ని ఆశయములు కలిగిన సిబ్బందిని నియమించినది, వారు ప్రచారం చేస్తున్నారు వారు గాంధీజీ గురించి స్వాతంత్ర్యం గురించి చెబుతారు ఎంత మంది ఆచరణలో దిగజారు చేస్తున్నారంటే చాలా తక్కువేనని చెప్పవలసి ఉన్నది నేను సమితి అధ్యక్షునిగా ఉన్నప్పుడు హరిజన సేవాదినోత్సవం జరిపినప్పుడు భోజనాలు ఏర్పాటుచేస్తే ఎక్సైజ్సబ్ ఆఫీసర్సు భోజనం చేయకుండా వెళ్ళిపోయిన రోజులున్నాయి. తెలిసి తెలియనున్నవారే ఈ విధముగా ప్రవర్తిస్తూఉంటే

సామాన్య ప్రజలు ఏవిధముగా ముందుకు వస్తారు? ఒక ఉదాహరణ చెబుతాను నాకు ఇద్దరు స్నేహితులున్నారు ఒకాయన చాకలికులానికి చెందినవాడు ఇంకొక ఆయన హరిజనుడు ఇద్దరూ చదువుకుని ఇంజనీరు ఒకరు, డాక్టరు ఒకరూ అయినారు తమకులంవాళ్ళే అయిన పూవ్‌ని పిలిచేప్పుడు ఒరే చాకలీ యిలా రా అనీ ఒరే తోటి యిలా రా అనీ అనేవారు ఇలాంటి పరిస్థితులలో సమాజంలో సాటివారిని గౌరవించలేనిస్థితిలో హరిజనోద్ధరణ ఎప్పుడు చేస్తాము? దేశభక్తి తగ్గిపోవడం శోచనీయంగా ఉంది హరిజనోద్ధరణకు ప్రచారం కావాలి ఎలా అయితే క్రిష్టియన్ మత ప్రచారకులు ఎవరూ వినినా వినకపోయినా చెట్టు క్రింద నిలబడి బైబిలును చదువుతారో అదే విధముగా ప్రచారం చేయాలి విద్యావంతులు సంఘంలో ముందుకు రావాలి. వాడు ఏస్తేనే తప్ప దేశ భవిష్యత్తుకు పునాదిరాయి వేసుకున్నవారము అని చెప్పడంలో అతిశయోక్తి లేదు అందరు పనిచేయాలి మానవ ఎక్యులం ఉన్నాం. మాట్లాడుతున్నాం. పనిచేసేవారు ఎంతమంది ఉన్నారు? గాంధీగారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి పనిచేసినప్పుడే ఆయన ఆశయాన్ని సాధించగలం గాంధీజీ శతజయంతి 2-10-1969 వ తేదీన పూర్తి అవుతుంది తరువాత మనం ప్రశాంతి సంబరం చేసుకుంటున్నాం బార్స్ పెట్టే సందర్భంలో గాంధీగారి పేరు పెట్టనియ్యవద్దని ప్రభుత్వానికి సలహా యివ్వదలచుకున్నాను గాంధీ ఏరోజూ పదవులు కోరలేదు. This is DELHI DIARY 21-11-47 తేదీన ఒక విషయం చెప్పారు

"It was unfortunate that today none of the Ministers were kisans The Sardar was born in a farmer's family and though he knew something about agriculture, he had become a barrister by profession The Prime Minister was a learned man, a great historian and a great writer, but he knew nothing about agriculture and farming The other Ministers were well to-do men who had never worked on the land Yet more than 80 of% India's population consisted o kisans Only a kisan knew how to increase production and the fertility of the land Only he could understand the whys and wherefores of profiteering by the kisan and overcome the evil. In democracy, the kisan should be the ruler Gandhi would certainly like to push forward an honest and capable kisan Such a kisan would not know English He (Gandhiji would ask Pandit Jawaharlal ji to be his (the kisan's) secretary and set the foreign Ambassadors on his chief's behalf and take pride in such service Such a kisan Prime Minister would not ask for a palace to live in He would live in a mud hut, sleep under the sky and world on the land during the day whenever he was free The whole picture would change immediately In Panchayat Raj the man who should count most in India was naturally the kisan. How to advance him was the question"

ఈరోజున పదవులలో వున్నవారము ఎంతమంది ఆదర్శముగా వుంటున్నాము? మన మంత్రివర్గమైనా ఆదర్శప్రాయముగా వుండాలని ఈసందర్భములో మనవి చేస్తూ గాంధీజీకి నా హృదయపూర్వక శ్రద్ధాంజలి అర్పిస్తున్నాను

శ్రీ పి వి. నరసింహారావు :—అధ్యక్ష, నిస్వార్థంగా [illegible] ఉద్ధరించాలని అయినా గాంధీజీ జీవితాన్ని. గాంధీజీ [illegible]

వర్ణించి చెప్పలేవు, అని నేను అనుకొంటున్నాను. నిన్ను వర్ణించడము ఎవరి తరము కాదు అని భగవంతుని అంటాము ఆ భగవంతుని అంశ చాలా పెద్దఎత్తున వున్న గాంధీజీనికూడ అన్నివిధాల వర్ణించి చెప్పడము ఎవరితరము కానప్పుడు మనము ఏదో ప్రశము, ఫలము, పుష్పము, తోయము అనే పద్ధతిలో నే ఈవర్ణాంశాన్ని సమయములో నే ఒక చిన్నపాటి తీర్మానాన్ని ప్రవేశపెట్టి మన భక్తాంజలిని ఘటిస్తున్నాము కాని అంతకన్న దీనికి అధికమైన ప్రాముఖ్యము ఏమీలేదు ఈచిన్నతీర్మానమును ఆంధ్రప్రదేశ్ విధానసభ, ఆంధ్రప్రజానీకము తరపున ఈనాడు ప్రవేశపెట్టి, అంగీకరించి సంపూర్ణముగా మనము మనయొక్క జీవితములో ఎంతవరకు ప్రత్యక్షపరచుకుంటామో, ఎంతవరకు ప్రతిబింబింప చేస్తామో అంతవరకు దీని సార్థక్యము వుంటుందని వేరే చెప్పవలసినవనిలేదు గాంధిజీ జీవితములోని ఒక్కొక్క యాస్పెక్టుగురించి అనేక పుస్తకాలు రచించడము జరిగింది అనేక అధ్యయినాలు చేయడము జరిగింది ఎన్ని అధ్యయనాలు జరిగినా యింకా జరుగ లసిన అవసరము వున్నది ఒక మహా మహాపురుషుడు జన్మించినప్పుడు ఆయన సమకాలీన సమాజములో పనికివచ్చే కొన్ని విషయాలు చెబుతూవుంటారు కొన్ని శాశ్వతముగా పనికివచ్చే విషయాలు చెబుతూవుంటాడు ఆయన బ్రతికి వున్న ప్పుడు ఆయనచుట్టుప్రక్కలవున్న వాతావరణము అనుసరించి, అప్పటికప్పుడు చెప్పినవి ప్రాముఖ్యానికి వస్తూ వుంటాయి కాని ఎల్లకాలానికి అనుగుణ్యమైన విషయాలు మరుగుపడిపోతూ వుంటాయి ఒక మహాపురుషుడు జీవించివున్నప్పుడు ఆయనగురించి మనకు సరిపడిన పెర్స్పెక్టివ్ రాదు అప్పటి ప్పుడుచెప్పిన తాత్కాలిక విషయాలపైనే ఎక్కువగా ప్రాముఖ్యతనిస్తాము ఆయన చనిపోయిన తరువాత, కాలము గడిచినకొలది ఆయన చెప్పిన సూత్రాలలో మనకు వదిలిపెట్టి వారసత్వంలో వున్న శాశ్వతత్వము గోచరిస్తుంది ఈనాడు మనకు గాంధిజీచెప్పిన అనేక విషయాలను మనము తరచి, తరచి అధ్యయనము చేయవలసిన అవసరము వున్నది There is a need for Gandhian studies to be undertaken on a number of aspects of Gandhian life and Gandhian Mission గాంధీజీని ఒక విధాగిగా కొందరు చూస్తారు, కొందరు రాజకీయవాదిగా చూస్తారు, కొందరు మహాత్ముడుగా చూస్తారు కొందరు కేవలము రిలీజియస్ సెయింట్‌గా చూస్తారు కాని ఆ వ్యక్తిత్వములో వున్న ఒక్కొక్క యాస్పెక్టునుచూసి ఎన్నోవిషయాలను అర్థము చేసుకోవలసిన అవసరము వుంటుందనుకొంటున్నాను వేను అర్థముచేసుకొన్నంతవరకు గాంధిజీ తత్వవేత్త కన్న మనస్తత్వవేత్తగా గొప్పవారు అనుకొంటారు తత్వవేత్తలు చాలమంది వున్నారు బుద్ధభగవానునినుంచి ప్రారంభిస్తే, అంతకన్న పూర్వమువారు తరువాతివారు ఉపనిషత్తులతో ప్రారంభించినట్లయితే భారతదేశములో తత్వ వేత్తలకు ఏమీ కొరతలేదు. తత్వవేత్త అవడముతోపాటు ఏ ప్రజాజీవితములో పనిచేస్తున్నారో, ఏప్రజలయొక్క వాస్తవిక జీవితాన్ని మార్చాలని,మనస్తత్వాన్ని మార్చాలని ప్రయత్నము చెస్తున్నారో ఆప్రజలయొక్క భవిష్యత్తునుగురించి గాంధిజీ తెలుసుకొన్నంత ఇతరనాయకులు తెలుసుకొనలేదేమో అనిపిస్తున్నది. అందుచేత ఆయన ప్రజలలో సంపూర్ణంగా మిళితమైపోయినారు. అయనతోటి

అరిస్టక్రసీకు ఇతరనాయకులలో ఆరిస్టక్రాటిక్ అప్రోచ్ వుండేది మేము ప్రజలకు చెప్పేవారమే కాని ప్రజలలోకలసి వుండేవారముకాము. అనే అలోచన సబ్ కాంషస్‌గా అయినా ఇతరనాయకులలో వుంటూ వచ్చినది గాంధీజీలో అటువంటిదేమీలేదు అందుచేత సంపూర్ణమైన ఆధిపత్యాన్ని ప్రజలనాయకుడు భారతదేశములో నేర్పాడు, యావత్తు ప్రపంచములో ఏ ఎవరైనా వున్నారా అంటే గాంధీజీఅని చెప్పవలసివుంటుంది గాంధీజీ స్వపర అనే భేదములేకుండా వుండడమే చాల ముఖ్యమైన విశేషము

అయం నిజః పరోవేతి గణనాం లఘుచేతసాం ఉదార చరితానాం వసుధైక కుటుంబం అని ఉపనిషత్తులలో చెప్పినవాక్యాన్ని నాటికి, నేటికికూడ నిజముగానమ్మిన కొద్దివారిలో గాంధీజీ ఒకరు ఆయనకు ప్రజలబలము, ప్రేమ అభిమానము గొప్పగా లభించినదని అనుకొంటున్నాను గాంధీజీ తాను ఉద్యమము ప్రారంభించిననాటి పరిస్థితిని నేటిపరిస్థితికి ఎన్నడైనా వసము పోల్చి చూసుకుంటున్నామా? ఆయన ఎటువంటి పరిస్థితులలో ఉద్యమము ప్రారంభించారు? అటు దక్షిణాఫ్రికాలోగాని, అక్కడనుంచి తిరిగివచ్చిన తరువాత భారతదేశములోగాని ఆనాడు ఏ ఉద్యమమైనా ప్రారంభిస్తే దానికి ఛాన్సెస్ ఆఫ్ సక్సెస్ అంటూ ఏమైనా వుండివదా? ఎమైనా ఈ మనిషి బ్రతికి వుంటారని కాని లేకపోతే 10 కాలాలపాటు యావత్తు ప్రజలను ఒకే త్రాటిమీది నడిపించి ఒక మహోద్యమానికి ప్రభవించుతారని ఎవరైనా అనుకొన్నారా? ఆయనమాత్రము అనుకొన్నారా? అటువంటి అంధకారబంధురమైన పరిస్థితులలో ప్రారంభించి ఆ ఉద్యమాన్ని వారు యింత దూరము తీసుకొనివస్తే ఈ నాడు మనకు ఆయన ప్రసాదించిన స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ అన్ని విధాల హంగులువుండి కూడ ఈ నాడు దేశములో ఇంత నైరాస్యము ఎందుకు వస్తున్నది అనే విషయము అర్థము చేసుకోవలసివుంటుంది ఆ నాడు కత్తిమీద సాములాంటి వంసివచ్చినది ఏమాత్రము సుఖముగాలేని కాలములోకూడ ఆయన అదమ్యమైన ఉత్సాహముతో, అజేయమైన ఆశావాదముతో ముందుకు పోయేరు Gandhiji is nothing if not an incorrigible optimist మనము ఏమైనా నేర్చుకొనగలిగితే ఎన్ని యిబ్బందులు వచ్చినవ్పటికి గాంధీజీలోవున్న అజేయమైన ఆశావాదములో ఒక చిన్న అంశాన్నైనా వారసులము అయినట్లయితే, దానిని మనము తీసుకొన్నట్లయితే, దేశములోవున్న సమస్యలు పరిష్కారము కావడానికి ఇబ్బంది ఎక్కువగా వుండదని మనవిచేస్తున్నాను వారి దృష్టిలో గాంధీజీ ఆశావాదానికి స్వపర భేదములేని, ఏకానుభవము పొందిన వ్యక్తిత్వానికి ప్రతీక సహానుభూతి మాత్రమేకాదు సహానుభూతి అంటే ఇతరుల అనుభూతితో తానుభూత కొంత అనుభూతి పొందడమేకాదు గాంధీజీ ఏకానుభూతి the same experience not similar experience కొరకు పాటుపడినవారు అయనకు తాను వేరు, ప్రజలు వేరు అనే భావము రాలేదు ఆయన అనేక భజనలను పాడిస్తూ వుండేవారు ఆయన జీవితాంతమువరకు అత్యంత మధురమైనది, ప్రియమైనది అయిన నర్సీ మెహతా చెప్పిన భజన ఒక్కటే వైష్ణవ జనతో తోనేహి కహియే

తో పీడ్ పరాయి జాతి అంటే యితరులు బాధ ఎవరైతే గుర్తిస్తారో వారే వైష్ణవ జనుడు వారే విష్ణు భగవానునికి ప్రియమైన వారు వాడే నిజమైన విష్ణు భక్తుడు అనే ఒక సూత్రాన్ని జీవితానికి పరమావధిగా ఎంచుకొన్నారేమో అనిపిస్తుంది ఆయన జీవితము ఆదినుంచి అంతంవరకు ఏ ఘట్టములో చూసినా మనకు యిదే కనిపిస్తుందని మనవి చేస్తున్నాను ఈవాడు ఈ రెండు సూత్రాలు ఈ మెడరన్ ఏజ్‌లో కూడా ఈ ఆధునిక ప్రపంచంలో కూడా మనం తీసుకోవటానికి అవకాశం వుందని మనవిచేస్తున్నాను వాను చెప్పినవన్నీ మనం తీసుకొని వారికి పిటోగా తయారైతేనే మనం గాంధీ వాదులం అనే మాట కాదు అటువంటి బాహ్య ఉపకరణాలను అనుసరించి గాంధిజీని కొంతవరకు వల్గరైజ్ చేసే ప్రయత్నం చేయకూడదని మనవి చేస్తున్నాను ముఖ్యమైన సూత్రాలు మన జీవితంలో మనం అలవరుచుకోవటానికి ఎంత వీలువున్నదో వాటిని మాత్రం తీసుకొంటే బాగుంటుంది

Dr T V S Chalapathi Rao —Hon'ble Minister is making a very sweeping remark that if we follow the footsteps of Gandhi, it would vulgarise Whatever, it may be I request the Minister to tell the House in what way, we can help a Gandhian ఉపకరించడం వల్ల కాము అంటున్నాడు మరొక మార్గం ఏదో మనవి చేయమన డి

(శ్రీ) పి వి నరసింహారావు —నేను నాటికి, నేటికి ఒక విషయం నమ్ముతున్నాను ఎసిపి యొక్క బాహ్య ఉపకరణాలకు, ఎనిషి యొక్క అదర్శానికి సంబంధం అంతగా వుండదు బాహ్య ఉపకరణాలను మనం అనుకరిస్తే ఆ మనిషి యొక్క అంతః సౌందర్యాన్ని మనం అర్థం చేసుకొన్నవారం కాము, మన జీవితంలోకి అవతరింపచేసుకొన్నవారం కాము అని చెబుతున్నాను ఆయన తత్వంలో వున్న రెండు విషయాలు ఈనాటి పరిస్థితికి అనుగుణ్యమైనవి మనం గ్రహించవచ్చును పున జీవితంలో సమ్మిళితం చేసుకోవచ్చునని మనవి చేస్తున్నాను కనుక ఈ విషయంలో నివాచాలంలోనికి పోదలచుకోలేదు. ఈ సమయంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ సెలవు తీసుకొంటున్నాను

(శ్రీ) డి సత్యనారాయణ (చేవెళ్ళ) —అధ్యక్షా, పూజ్య బాపూజీ సత్య, అహింసలకు ప్రతిరూపం. భూషణ, భూషణ, తిరస్కారాలకు అతీతుడు, చరిత్ర తెలిసిననాటి నుండి నేటి వరకు పరాశురిజం, రామ చంద్రిజం, బుద్ధిజం అంటే గాంధీజం అని వున్నవి మనలో కలసి కలగా పులగంగా వున్నాయి దౌర్జన్యం చేసేవారందరు ఆ కులంతో, ఆ పేరుతో అందరనూ సంహారం చేసింది పరాశురిజం దుష్ట శిక్షణ, శిష్ట సంరక్షణ రామచంద్రిజం. ఇన్నటివరకూ కూడా ఇక్కడ అసెంబ్లీలో నువ్వు దుర్మార్గుడవు అంటే నువ్వు దుర్మార్గుడవు అని ఒకరి మీద ఒకరు నిందలు వేసుకొన్నాము బుద్ధిజంలో, గాంధీజంలో నువ్వు దుష్టుడవు అంటే నేను దుష్టుడనే అనే పద్ధతిలో పోవాలి పరదూషణ, ఆత్మస్తుతి పనికిరావు, తన తప్పు తాను తెలుసుకోవడం ముఖ్యమైనదని గాంధి గారి సిద్ధాంతమని నా అభిప్రాయం, సత్యం, అహింసలను గూర్చి మనం తెలుసు

కొన్నాడే వారి వారసులం అని చెప్పుకొనే హక్కు మనకు వుందని నా అభిప్రాయము మనం ఎహోత్ముని కాలంలో వున్నాము కాని అనుయాయుల సంఘటనలు చూశాం కాని, అధికార దాహంతో ప్రజల దృష్టి పీఠమ్మన్న వారి తత్వం కాని చూస్తే వారి సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చినట్లే కన్పిస్తున్నది ఇవాళ వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఈ సమయంలో కూడా ఎవ్వరికీ కోరం లేదని అనుకొంటున్నాము స్వరాజ్యం పదే పదే ప్రస్తావించిన మంత్రుల నుండి సభ్యుల వరకు ఎప్పుడు మాట్లాడి బయటపడదామా అన్న ఆలోచనలో వున్నామనిపిస్తున్నది రామరాజ్యం రావాలని గాంధీగారు కలలు కన్నారు రామరాజ్యం వచ్చింది కాని భరతుని పట్టాభిషేకంలాగా ఎంతో నిష్ఠతో గించుకొంటున్నాము నేను ఈనాడు గాంధీజీకి అర్పిస్తున్న శ్రద్ధాంజలి సందర్భంలో నా ఉడుతా భక్తిగా ఈ సభలో ఒక ప్రతిన చేయదలచుకున్నాను బహుశా ఎది రోజుల లోపుగా నేను రాజకీయాలతో ప్రమేయం ముందు నుండి ఈనాటి వరకు నాకు వున్న ఆస్థి లెక్కలు నిష్కర్షగా ప్రకటిస్తానని చెబుతున్నాను రఘుపతి రాఘవ రాజారాం, పతిత పావన సీతారాం ఈశ్వర అల్లా తేరే నామ్, సబ్‌కో సన్మతి దే భగవాన్ అన్నాడు నేను కూడా సన్మతి దే భగవాన్ అని ప్రార్థిస్తూ నేను తోటి సోదరులకు మనవి చేసేది ఏమిటంటే గాంధీగారు చేరు చెప్పుకొని మనం మనలను ద్రోహం చేసుకోకూడదని, మనలను మనం ప్రేమతో చూసుకోవటామని దీక్షవహించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

Sri Vasudev Krishnaji Naik (Gaganmahal) — Sir, I support the Resolution moved by the Leader of the House Gandhi Centenary Celebration is with us to pay homage to the Father of the Nation It is not only today we remember him and forget tomorrow Years may roll, days may pass, hours may go, but we cannot forget him It is not enough if we simply pay respects and homage to his memory We must know his thoughts and his teachings so nobly given to us and so aptly told to us during his life and even after his life So, what I could do is only to question myself, as just said by our friend Mr Satyanarayana, 'what should I take from his life?'. I should take from his life only the secret of his life and what was the secret of his life? If we go deep into it, we can know the secret of his life i. e. 'to know himself'

He made up his life to know what he is Ultimately he told us that man has to live with an object and not with a subject—objective life and not subjective life That is what he learnt himself and taught others With that word, I pray God to give me that line of thinking and that light of speaking to myself I once more pay my homage to the beloved Father of our Nation

Sri G Sivayya (Puttur) —Mr Speaker, Sir Gandhiji is great I pay my homage to him in this great centenary year I respect Gandhiji. I call him great for the following reasons.

I would like to quote a quotation from a small booklet published by the Gandhi Centenary Celebrations Committee. Gandhiji said "The Highest honour that my friends can do me is to

enforce in their life the programme I stand for" But here, I am in agreement with Gandhiji in certain programmes I certainly follow his principles on certain aspects He further said "Or resist me to their utmost if they don't believe in it' In certain aspects, I never believe in his "Ism" Therefore I resist It is his principle to respect all persons whether they believe in his philosophy or oppose it I quote three aspects of Gandhiji's great record on which I would like to say.

It is he who had played a great part in uniting the Indian people to resist the Britishers and to fight for the Indian Freedom, in which he had dominated He became a prominent personality in this respect That is why I have respect for him and I call him great

The second aspect is, he is the one who led a very principled life Perhaps many of us may not come to that level

Mr Speaker —I hope the House has no objection to sit till 1-30 p m

Sri G Sivayya —He is one, though I may not come to his level The way in which he led his personal life is actually attractive to most of the youngsters When I was in youngster, I was mostly attracted by the personal life he led That is why I have my greatest respect for Gandhiji

The third aspect is for his teachings. As has been said, some of his teachings attracted me like anything else in my young age itself Even now it is so He stated "I shall work for India in which the poorest sons see that it is their country' This has the deepest meaning He wanted to make people feel, particularly the poorest people feel that it is their own country As a Communist, I still believe some of his teachings When I say these things, people who claim to be the followers, people who claim that they are following purely Gandhism, have placed great responsibility to implement his principles than ourselves We know how far the people who called themselves as Gandhites, are followers of Gandhiji and are able to implement his principles I would like to be very happy if we can implement and make the poorest people feel that this countrp is their own country It is because, we need a lot of change in our economic system He said that this was one of his dreams That is what Gandhiji said.

Coming to the other point, I say how great his principle is! He said "Classless Society is an ideal, not merely to be aimed at but to be worked for" This is one of the greatest principles by which he wanted to build a classless society, for which more than us, the others should take steps-my co operation will be with them – to build up a classless society at this stage He has given a most wonderful and popular teaching He said "Curse of the poor has destroyed nation, has destroyed kings of their crown and riches of the richest" To this, I would like to add, "If the Gandhian principle is not implemented, the power of the Congress will go down as his teaching would go That is how I feel it Lastly I say Gandhiji is great

When we just thought of Buddha, though Buddha was born in India, Buddhism has not widespread now in India In the same way, when I just thought of Lord Christ, at the place where he was born

the majority of the people there are not following the Christianity in His own birth place At least now let us see that in the place where Gandhi was born, the people who claim themselves to be Gandhiests or the followers of Gandhian principles implement his principles, so that, let Gandhism, on academic principles at least, stay in India Let us be proud of it This is what I feel about it Therefore I pay my greatest respects and my homage to the Great Gandhiji A little thing which I would like to quote here Gandhiji said seven social things (1) Politics without principles, (2) Wealth without work (3) Kamas without morality and so on

I just remember one thing When I just went to Vellore in North Arcot District, several hundreds of people there say 'A river without water, a temple without God, a fort without army" It looks for me like this Instead of being very good, I only want that every one of us should implement because it applies to all personalities

Thank you very much

(శ్రీ టి నాగేశ్వరరావు (మంగళగిరి) —అధ్యక్షా, గాంధి శతజయంతి సందర్భంలో వారికి జోహారులు తెలుపుతున్నాను ఆనలు ఆయన కూర్చున్న చోటు ఒక ఆలయం ఆయన నడిచినచోటు ఒక పవిత్రమయిన ప్రదేశం అని నెహ్రూగారు గాంధిగారి జీవితాన్ని గురించి తెలుపుతూ అన్నారు గాంధిగారి సిద్ధాంతాలు ఇతరదేశాలలోకూడ ఆకర్షించాయి నిగ్రోలు విజయవంతంగా చేసిన శాంతియుత ఉద్యమం గాంధిజీ యొక్క సిద్ధాంతాల బలానికి నిదర్శనం గాంధిజి శారీరకంగా కనిపించినా అయన మానసికంగా వజ్రసంకల్పుడు. పాంధిక అసమానతను అన్యాయాలను అహింస అనే ఆయుధంతో పటా పంచలు చేశారు అవుట్ ఆఫ్ డిస్టు హి మేడు అజ్ ఇంటు మెన్ అని ఒక సూక్తి ఉంది తరతరాల నుండి విద్యా విషయంగా ఆర్థికంగా వైజ్ఞానికంగా వెనుకబడిన బడుగు జాతుల దైన్యస్థితి వారి దృష్టికి వచ్చింది సమాజంలో సమానమయిన ప్రతిపత్తి కలిగించడానికి ఆయన ఎనలేని కృషిచేశారు సుపోనుభావుడు బలహీనవర్గాలను సంరక్షించడానికి ఆయన తీసుకున్న కార్యక్రమం ఎప్పుడూ అనుసరించ తగినది హరిజన సేవయే కాక ఆయనచేత ప్రభావితులయిన పూజ్య చక్రవాణి వినోబాభావే భూదానోద్యమం ఆయన డైరక్షనులలో కృషిచేశారు, అస్పృశ్యతా నివారణా కార్యక్రమం అసంపూర్తిగానే మిగిలిపోయింది అంటరానితనం నిర్మూలన భంగి విముక్తి అంటారు యీ సేవకులను స్వీపర్లు వారి సంక్షేమ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి నేను కోరుతున్నాను యీ సందర్భంలో ముఖ్యమంత్రిగారు తెచ్చిన తీర్మానాని బలపరుస్తూ మరొకసారి గాంధిగారి పవిత్ర స్మృతికి అంజలి ఘటిస్తున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (పత్తెపట్లి) :—అధ్యక్షా! లైము చాలా తక్కువగా ఉన్నది జనము కూడా చాలా తక్కువగా ఉన్నారు దేశంలో ప్రపంచంలో గాంధీగారి ఆచరణలు, మిగిలిన జనము ఆచరించేదికూడా ఎట్లా ఉంటుందో ఇప్పుడు ప్రతిబింబిస్తూ ఉంటుంది. గాంధీగారిని ఈరోజు తలచుకోవటున్నందుకు చాలా సంతోషము వారు పుట్టి వంద సంవత్సరాలు లెక్క ప్రకా

రము అవుతుండి. కాని 48 సంవత్సరము, జనవరి 30 వ తారీఖునే ఆయనకు వంది సంవత్సరాలు పూర్తి అవుతాయి కాని మనము ఈ వంద సంవత్సరాలు ఇంకా లెక్కలు వేసుకొని పూర్తి చేస్తున్నాము. నేను అనుకొంటాను ఇప్పుడు ఉన్నటువంటి భారతదేశపు పరిస్థితులను చూస్తే, బహుశా గాంధీగారూ మళ్ళీ మీరు మాకు ఎప్పుడు జ్ఞాపకం రాకండి, మీ చరిత్ర మాకు అక్కరలేదు మీ స్మృతులన్ని మాకు అక్కరలేదు, మీ బోధలన్నీ మీరే వెనుకకు తీసుకుపోండి. బుద్ధుడు, రాజ్యాధికారము కలిగినటువంటివాడు, సర్వ త్యాగముచేసి ప్రజలలోకి వచ్చాడు మీరు ప్రజలలోనుంచి రాజ్యం సాధించి మాకు ఇచ్చారు, మీ పని అయిపోయింది మాకు రాజ్యం వచ్చింది, అహంకారము వచ్చినది, ఆస్తి వచ్చింది, జనము ఎచ్చారు, వీరవారు చచ్చిపోయినా పరవాలేదు; మేము మాత్రము రాజ్యాంగ అహంకారముతోటి నడుపుతాము అని చెప్పదలచుకొన్నారేమో అని పిస్తుంది. అధ్యక్షా, నేను ఎక్కువగా మాట్లాడడానికి సైము లేదు కాని గాంధీ గారి ఆత్మమీద విశ్వాసము ఉన్నవారు కొందరు ఉన్నారు గనుక ఆ విధంగా అడుగుతున్నాను —"గాంధీజీ, నీయొక్క ఆశయముతోటి, ఉత్సాహముతోటి నేను 18 సంవత్సరముల ప్రాయములో రాజకీయ ఉద్యమములోకి దిగాను ఆనాటినుంచి నీవు ఇచ్చిన మైసటువంటి దారిద్ర్యాన్ని కోరమన్నావు ఇంతవరకు దానిని అమలు జరుపుతున్నాము ఇక పోరాటమున ఎక్కడైనా తప్పు చేస్తే మేమో నీవు మాత్రము, నీ ఆత్మ ఎక్కడైనా ఉంటే, నాబోటివాడిని సరిదిద్దు మని కోరుతున్నాను నీవు నీతి నిజాయితీలు కాపాడాలని చెప్పావు, ఇంతవరకు ఆవిధంగా ప్రయత్నిస్తున్నాము కాని భారతదేశంలో ఉన్నటువంటి రాజకీయా లలో చూస్తే, నీతి నిజాయితీలతోటి ఎలా చేయగలుగుతాము అనేటటువంటిది చాలా కష్టంగా ఉంటుంది కాని నీవు మాత్రము వెనుకాడకుతూ పోరాటము చేస్తున్నావు అన్నీ పోయినా, నీవైనా ఉంటూ మాకు మార్గదర్శిగా మా వెనుక ఉండి మమ్ములను దిద్దమని నేను కోరుతున్నాను," గాంధీజీని తలచు కొంటే, ఒక్కొక్కసారి ఆయన చేసినటువంటి ఉద్యమాలు ఆయన నిర్యాణం అయిన తరువాత ఏమైపోయింది "నిరాడంబరముతోటి నీవు రాజ్యము సంపాదించి పెట్టావు అన్ని ఆడంబరాల కోసం, అవస్థల కోసం, అది ప్రభుత్వములో ఉండవచ్చు, వీడిగా ఉండవచ్చు ఎట్లా వస్తుంది అని చెప్పి అతి కాంక్షతోటి అందరి ఆస్తి కాజేస్తామని ఆలోచిస్తున్నాము నీవు స్వరాజ్యం సాధించి పెట్టావు రాజ్యాధికారాన్ని అప్పచెప్పావు, జనము చచ్చి అలమటిచ్చిపోతూ ఉంటే వాళ్ళ మధ్యలో ఆహుతి అయిపోవడానికి వెళ్లి నిలబడ్డావు దానితోటి అక్కడ కాకపోతే, మరొకచోట మరొకరు నిన్ను ఆహుతిచేశారు మీ బాధ, మా బాధ తీర్చారేమో అనిపిస్తుంది నేను మనవి చేస్తున్నాను మన మిత్రులకు, ఈ దేశానికి, అన్నింటికి కూడా, గాంధీగారిని మరచిపోయేందుకు మాత్రము శతజయంతి చేయవద్దు నేను క్రింటి తడవ చెప్పాను ఇది మృత జయంతి అవుతుందో, శత జయంతి అవుతుందో అనే ధోరణిలో ఉన్నాను అని చెప్పి శతజయంతి కావాలని వాకోరిక అందుకోసం ప్రతివారు కూడా అంకితము చేస్తే అవుతుంది గాని ఉచ్చరించడంవల్ల, బొమ్మలు

వాడుకొన్నందువల్ల కాదని నేను చెప్పుచున్నాను [illegible] ఆంధ్రదేశము ఆయన రాజకీయాలలో అయనకొక్క ఆదేశాను పడిపింది ఆయనకు అండ చూపించింది వాలంటీర్స్‌కు నేర్పింది గాంధీగారిని రాజకీయ నాయకుని [illegible] మన కంట్రిబ్యూషన్ కూడా ఉంది అట్లాగే గాంధీగారు ఆంధ్ర దేశంలో ప్రజలందరిని ముస్తాబులను చేసిపారేశాడు ఖద్దరు ఉద్యమము కానివ్వండి, అస్పృశ్యతా నివారణోద్యమం కానివ్వండి, పన్నుల నిరాకరణ ఉద్యమం కానివ్వండి, జైలుకు పోయే ఉద్యమం కానివ్వండి ఎది వచ్చినప్పటికీ ఆవేశముతో ముందుకు పడ్డారు బహుశా, తుమించండి, ఆధ్యక్షా నేను ఈవిధంగా చెప్పితే, భారతదేశములో మొత్తము మీద సత్యాగ్రహముగాని, దేనిలో గాని, పెట్టని ప్రాంతము ఏదైనట్లయితే, ఆంధ్రదేశములో ఉన్నటువంటి జనము ఎక్కడా లరు, అంటే అతిశయోక్తి కాదు కాని ఒక మహా ప్రవక్తను ఎల్లకాలము ఎవరూ మరచిపోకుండా ఉండరు, నాకు తెలుసు కాని, అందాకా ముఖ్యమంత్రిగారు ఒక మాట అన్నారు, నాకు చాలా బాధ అనిపించింది ఏమంటే—ఆయన పోయి వంద సంవత్సరాలు అయిందా, ఇంకా ఎక్కువ అయిందని కూడా మనము అనుకొంటున్నామని ఆ స్థితికి మనము వచ్చాము అందువల్ల నేను మనవిచేసేది, ఆ గాంధీజీని మనకు ఆవేశము ఇవ్వమని, ఆశయము ఇవ్వమని, మేము నిజంగా ఈ జనోద్ధరణకు మాజీవితాలు అర్పించగలిగినటువంటి స్థితిలో ఉండి, ఆస్థి మీద కోరిక లేకుండాఉండే స్థితి గనుక మీరు ఇచ్చేట్లయితే అంతకంటె మాకు ఇవ్వగలిగింది లేదు ఆ విధంగా దేశానికి సేవచేయగలిగే అవకాశము ఇవ్వమని వారికి నమస్కృతులు సమర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను

(శ్రీ) జి సూర్యనారాయణ (పాయకరావుపేట) —అధ్యక్షా, చాలా సంతోషము మహాత్మగాంధీగారి శతజయంతి దినోత్సవ సందర్భంలో వారిని మళ్ళీ ఒకసారి జ్ఞాపకము చేసుకోవడానికి ముఖ్యమంత్రిగారు ఈ తీర్మానమును ప్రవేశపెట్టడము ముదావహము ఈ ప్రస్తుతపరిస్థితులలో త్యాగంచేసినటువంటి త్యాగపురుషులయొక్క ఆ త్యాగాన్ని మరిచిపోయేటటువంటి ఈ రాజ్యంలో ఉపకారం చేసినటువంటి వారిని మరుక్షణంలో మరచిపోయేటటువంటి ఈ మనుష్యత్వములో మహానీయుని ఒకసారి మననము చేసుకోవడం ఉత్తమమైనటువంటి లక్ష్యము అటువంటి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను మహాత్మ గాంధీగారి కాలంలో పుట్టినందుకు గాంధీగారి కార్యక్రమాలలో ఎంతో కొంత భాగము మనము కూడా కలిసి కృషి చేసినందుకు మొదట మనలను మనము అభినందించుకోవాలి రెండవది, సువిశాలమైనటువంటి భారతదేశము యొక్క దాస్య శృంఖలాలను త్రెంపి భారతీయులందరికి సర్వ స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని కలుగజేసినందుకు మహాత్మగాంధీగారికి మనము ధన్యవాదాలు తెలియచేయాలని ఇక మూడవది, కాని, మహాత్ముని కార్యక్రమాన్ని చేపట్టి ఆచరించి, మరి ప్రజలకు అందించలేనందుకు విచారించాలి. మరి ఎవరం కూడా గాంధీగారి ఆశయాలను ఆచరిస్తాము అని చెప్పుకోలేకపోతే మరి వాకు ఒక శంక కల్గుతున్నది ఎవరికి చేవునిమీద భక్తి వున్నది అని బహిరంగంగా చెప్పుకోవలసిన [illegible]

తమయొక్క కార్యరంగములో కార్యక్రమాలలో తాను దేవుని భక్తిపరుడని వారు తెలుసుకోనేటటువంటి విధంగా ఆచరణలో చేయాలనేటటువంటిదే గాంధీయొక్క తత్వము చెప్పుకొన్నంత మాత్రాన గాంధీగారి భక్తులు కాదు, చెప్పుకోలేపోయినంతమాత్రాన గాంధీగారి భక్తులు కాకపోరు. ఏ వేదాంతంలో నుంచి లేక మహాపురుషులువ్రాసినటువంటి గ్రంథాలలోనుంచి, అమూల్యమైనటువంటి సిద్ధాంతాన్ని ప్రతిబింబింపచేసినటువంటి ఆ గాంధీగారియొక్క సిద్ధాంతాన్ని ఏ మానవుడైతే ఆమలుజరుపుతాడో అతనిని అతడు రక్షించుకోగలుగుతాడు, ఇతరులను రక్షించగలుగుతాడు అనేటటువంటి సిద్ధాంతాన్ని గ్రహించినప్పుడే గాంధీగారియొక్క నిర్వచనము మనము పాటించగలుగుతామని అనేటటువంటి ఒక చిన్న నమ్మకము కూడా ఉన్నది ఎందుకనగా మనము రాబోయే తరమువారికి గాంధీగారిని గురించి, వారి కార్యక్రమము గురించి మనము చెప్పవలసియున్నది ఈ చిన్న పిల్లల రక్తములో గాంధీగారి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టేటటువంటి అవసరం ఉన్నది ఇప్పుడు విద్యార్థులలో రాబోయే తరము వారికి గాంధీగారి గురించి కథలను పాఠ్యపుస్తకాలలో మనము ఇస్తున్నాముగాని, దానివలన ఏమి ప్రయోజనము లేదు ఉదాహరణకు, చిన్నపిల్లలకు విషయాన్ని బోధపరచేటటువంటి అధ్యాపకులు ఏ కార్యక్రమాన్ని చేపట్టాలి, ఎట్లాగు ఉండాలని అనేటటువంటి ముందు ఉపాధ్యాయులు, ప్రబోధం చేసేటటువంటి ఉపాధ్యాయులకు అవసరం ఉపాధ్యాయుడు పూర్వము ఎలావుండేవాడు, ఆయన వేషధారణ ఎలాఉండేది? అప్పుడు ఫలానా అతను ఉపాధ్యాయుడు అని చెప్పుకోనేదానికి తావు ఉండేది కాని, ఈనాడు ఉపాధ్యాయుని చూడండి విద్యార్థి ఎవరో, ఉపాధ్యాయుడు ఎవరో అర్థం కానటువంటి వేషధారణ ఉన్నది ఇక పోతే, సోదరీమణులు అయినటువంటి ఉపాధ్యాయినిలు ఉన్నారు, వారు మరి సినిమా రంగములో ఎవరు యాక్టరో వేషములో వస్తే, మరి అక్కడ వున్నటువంటి బిడ్డలు ఆ వేషాన్ని అనుకరించక ఏమవుతారు? ఉపాధ్యాయుడు కూడా తెలివి తక్కువైనటువంటి దుర్బుద్ధితో తప్పచేస్తే, పిల్లలు దానిని అనుకరించక ఏమవుతారు? అందుచేత, ప్రతి తండ్రికూడా తమ బిడ్డలు అభివృద్ధికి రావడం కోసం తమ లోపాలను దిద్దుకొని మంచి మార్గము కోసం మంచిని చేయడం కోసం ప్రయత్నం చేయాలి. అందుచేతనే నా సంకల్పం ఏమిటంటే ప్రతి యింటిలో కూడా పెద్దలైనటువంటి వారు, గాంధీజీ సిద్ధాంతం ఏమిటి, వారి ఆశయాల సారాంశం ఏమిటి అనేటటువంటి కార్యక్రమాన్ని వారు చేపట్టినప్పుడు, తమ బిడ్డలు కూడా తమంతట తాము ఆచరింపకమానదు అట్లు కాకుండా, ఆచరణలో మనము చూపకుండా, కేవలం పాఠ్యపుస్తకాలలో చెప్పినందువల్ల ప్రయోజనంలేదు ఒక విషయము, ఆధ్యక్షా, తండ్రికి దేవునికి దండము పెడుతూ ఉంటే, ఆ బిడ్డను ఎవరు ప్రభోధించారు దండము పెట్టమని, కాని తండ్రి చేసింది చూచి ఎవరికి తెలియకుండగనే ప్రక్కనవచ్చి దేవునికి దండము పెడతాడు అట్లాగే ప్రతి యింటిలో కూడా తల్లితండ్రులు ఎవరికి కారు సాహసోపేతముగా ఒక ఆదర్శప్రాయమైన కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు, బిడ్డలు కూడా ఆ కార్యక్రమాన్నే అనుసరించి, ఆ విధంగా ఆ కుటుంబము ఆచంద్రార్కముగా వర్ధిల్లడానికి ముఖ్యమైనటువంటి సోపానము అవుతుంది. అది మాత్రము మనము ముఖ్యముగా తీసుకోవాలి.

సాధారణంగా గాంధీజీ గురించి అనేక సభలలో, అనేక రచనలలో వారికి మేము భక్తులమని, ఏవేమో చెప్పడం అదంతా శుష్కవాదము అవుతుంది కాని జనరల్ గా ఆచరణయోగ్యమైనటువంటి విషయాన్ని ప్రవేశపెట్టి రాబోయే తరము వారిని అభివృద్ధి పరచడానికి గాను, వారికి లేనిపోని చెడ్డ సలహాను వారిలో ప్రవేశించకుండా రేపు రాబోయే వారిని బాగుచేయడానికి తగిన కృషి, ప్రతి మనిషి ఆచరించినప్పుడు మాత్రమే గాంధీగారి నిర్ణయాలను ఆచరించినవాళ్లు కాగలము అని చెప్పుతూ, ఆ విధంగా నేను ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నారు.

జై హింద్

శ్రీ డి నరసింహం (ఉదయగిరి) — అధ్యక్షా! గాంధీజీ శిష్యులమని, వారి సహచర్యులమని చెప్పుకొనే భాగ్యానికి నేను నోచుకోలేదు. కాని వారు జన్మించిన పవిత్రమైన భారతదేశంలో నేను ఒక పౌరుడుగా జన్మించటం భాగ్యమని అనుకొంటున్నాను కొంతమంది ఇతర దేశాలకు వెళ్ళిన నా మిత్రులు భారతదేశమంటే గాంధీగారి దేశమని అంటారని చెప్పారు గాంధీగారికిముందు ఇండియాదేశమనేది ఒకటి ఉన్నదనేది ఇతర దేశాలు తెలుసుకొనే పద్ధతి లేక పోయింది, అని అక్కడ ప్రజలు అనుకొంటున్నారని నా మిత్రులు చెప్పారు. మీరు ఏ దేశం నుండి వచ్చారని అన్నప్పుడు ఇండియా నుండి వచ్చామంటే కొంత మంది సాధారణమైన రైతులకు కూలీలకు అర్థం కాలేదట గాంధీగారి దేశం నుండి వచ్చామని అన్నప్పుడు వారికి అర్థమై వీరిని మర్యాద చేసేవారట గాంధీ గారు అటువంటి మహాపవిత్రమైన లోకోత్తర మహాపురుషుడు వారు యీ భారతదేశంలో జన్మించటంచేత— వారియొక్క భాషలో, వారియొక్క నీడల్లో, వారియొక్క కారుణ్యపూరితమైన భావాలను, సిద్ధాంతాలను మనం చెప్పుకొని యీ దేశంలోనే కాకుండా, యీనాడు ఇతర దేశాలలో కూడ కృతి కల్పించుకొంటున్నాము అంటే అది వారియొక్క చలువ, వారియొక్క ఔదార్యం, వారియొక్క ప్రేమ స్వరూపాలే అన్నది మనం మర్చిపోకూడదు, గాంధీగారి సిద్ధాంతాలు గురించి మనం చెప్పుకొంటున్నాము. అయితే మనం గుండెపై చెయ్యి వేసుకొని, ఆత్మపరిశీలన చేసుకొని— మనం గాంధీగారి సిద్ధాంతాలను ఆచరిస్తున్నామా, లేక వాటిని సమాధి చేసినామా అన్నది ఆలోచిస్తే స్పష్టంగా సమాధి చేసినామని చెప్పుకోవలసివస్తుంది. మనం ఇక్కడ సభలో ఇంతవరకు ప్రభుత్వప్రతిపాదనలను బలపరిచే అవకాశం మాకు లేకపోయినప్పటికి, ఇవాళ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన యీ తీర్మానాన్ని బలపర్చి నా కర్తవ్యాన్ని నేను నిర్వహించుకోవాలనే అభిప్రాయానికి వచ్చాను గాంధీ గారు చెప్పిన సిద్ధాంతాలను, లక్ష్యాలను మనం ఎలా మర్చిపోగలిగాము అన్నది పరిశీలించుకోవాల్సిఉంటుంది ఈనాడు అస్పృశ్యత పోయిందా? హరిజనవాడలను హరిజనవాడలుగానే ఉంచినందువల్ల అస్పృశ్యత పోతుందా? గాంధీగారి సిద్ధాంతాలను మనం ఆచరించినవారం అవుతామా? అన్నది ఆలోచన చేయవలసిన అవసరం ఉంది- హరిజనులనేకాదు, ఇతర కులాలలో ఉన్న గర్భదరిద్రులను, హీనస్థితిలో మగ్గిపోతున్న వేదలను— అందరిని కలిపి సాంప్రదాయకంగా అణగ

గ్రామాలుగా ఏర్పాటు చేస్తే- యీ గాంధీ శతజయంతి ఉత్సవాలను నిజంగా సార్థకంగా ఎట్లా అవుతుంది? గాంధీజీ జయంతి ఉత్సవ సందర్భంగా వారిని స్మరించుకోవడం ఎట్లాగైతే సరిపోతుందో, అసలు దేవరకొండ ఉన్నదో, లేదో ప్రజలు ఓటింగులతో మలమలమాడి చస్తున్నారో, ఆ ప్రాంతాలకు వెళ్ళి ఎలా గాంధీజీ శతజయంతి ఉత్సవాలను జ్ఞప్తికి తెస్తే అక్కడ ప్రజలకు ఎట్లా లభ్ధి కార్యక్రమాలు చేస్తే గాంధీగారు యీనాడు దేశంలో లేకపోయినా, వారి సిద్ధాంతాలను సజీవంగా మనం ఆరాధిస్తున్నామని చెప్పుకోవటానికి అవకాశం ఉంటుంది. అది లేనప్పుడు- గాంధీగారితోబాటు యీ దేశం కూడా చీవించి ఉన్నదని చెప్పుకొనే అవకాశం మనం కోల్పోతామేమోనని నేను భయపడుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. జి. సుబ్బరామిరెడ్డి (శ్రీకాళహస్తి) — అధ్యక్షా! గాంధీజీ శతజయంతి ఉత్సవ సందర్భంగా గాంధీజీకి జోహార్లు అర్పిస్తూ, వారిని సంస్మరించుకునే అవకాశం మాకు కల్పించినందుకు మీకు కృతజ్ఞులము. వారు ఎంత కష్టపడి మనకు దేశానికి స్వరాజ్యం సంపాదించిపెట్టినారో మనమిత్రులు చెప్పినారు. గాంధీజీ సాధారణమైనటువంటి మానవుడు కాదు. ఆయన ఒక అవతార పురుషుడు. భగవంతునికంటె ఎక్కువ అయినవాడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కూడ ధర్మసంరక్షణ కోసం ఎంతోమందిని చంపినారు. మన గాంధీమహాత్ముడు ఒక మనిషిని కూడ చంపకుండా, నెత్తురు బొట్టు లేకుండా, ఒక అణా ఖర్చులేకుండా మనకు ఇంత పెద్ద రాజ్యాన్ని సంపాదించి పెట్టారంటే మనకు స్వాతంత్ర్యాన్ని సంపాదించిపెట్టారంటే— వారిలో ఎంత గొప్పతనం ఉన్నదో నేను ప్రత్యేకంగా మనవి చేయవలసిన అవసరం లేదు. ఆయన అజాతశత్రువు. వారు బ్రిటిష్‌వారి దగ్గర నుండి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిపెట్టినప్పటికీ, బ్రిటిష్‌వారుకూడ వారిని శత్రువుగా భావించలేదు. మిత్రులుగా భావించారు అంటే- గాంధీజీ వద్ద ఎటువంటి గుణం ఉన్నదో నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. వారు కలలు కన్నదానిని మనం ఆచరిస్తేతప్ప వారి ఆత్మకు వేరే శాంతి, మోక్షం కలుగదని నేను మనవిచేస్తున్నాను. నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పినారు. మంత్రులు 1400 సంపాదిస్తున్నారని, ఎం ఎల్ ఏలు 400లు సంపాదిస్తున్నారని, మన జవాన్లు 100 రూపాయలు సంపాదిస్తున్నారని, ఇటువంటి వ్యత్యాసం ఉన్నదిగాని అందరూ కూడ బలుస్తూనే ఉన్నారని చెప్పినారు. గాంధీశతజయంతి ఉత్సవ సందర్భంగా- మన రాష్ట్రం సోషలిజమ్ కోసం ప్రయత్నం చేసి అందరిని పూర్తిగా సమానంగా చేయకపోయినా, కొంచెం ఇంచుమించుగా అందరికి సరిసమానంగా ఉండేటట్లుగా యోచన చేసి ఏదైనా ప్రయత్నం చేసి మన దేశంలో మన రాష్ట్రం ముందంజవేస్తే చాలా మంచిదని నేను భావిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

شری محمد کمال الدین احمد (جگاؤں) - مسٹر اسپیکر سر - یہ کتنی بدقسمتی کی بات ہے کہ گاندھی جی کی شاندی کے سال میں ملک میں تشدد اور ہنگامے ہو رہے ہیں احمد آباد میں مذہب کی بنیاد پر یا علاقائی بنیاد پر جو تشدد اور ہنگامے ہوئے ہیں وہ سوائے بدقسمتی کے اور کچھ نہیں ہے - یہ کتنی افسوس کی بات ہے کہ گاندھی جی کی تعلیمات کو نظر انداز کر تشدد اور ہنگاموں کے ذریعہ اپنے مقاصد حاصل کرنے کی کوشش کر رہے ہیں - مجھے کل ایک دوست سے یہ سن کر بہت افسوس ہوا وہ کہہ رہے تھے آندھرا میں تلنگانہ بننے کے ساتھ ہی وہاں کی بنیاد پر ریاستوں کی تشکیل ہوئی وہ بے معنی ہے - میں کہونگا کہ تشدد کے ذریعہ ہم کوئی مقصد حاصل نہیں کرسکتے - میں سمجھتا ہوں کہ گاندھی جی کی تعلیمات کو اپنے سامنے رکھکر ہم بھائی چارہ گی کا پرچار کریں تو ٹھیک ہوگا - وہاں کی بنیاد پر - یا مذہب کی بنیاد پر یا علاقائی بنیاد پر اگر ہم نفرت کا پرچار کریں تو، وہ مناسب نہیں ہوگا - مجھے پوری توقع ہے کہ وہ لوگ کامیاب نہیں ہونگے - تشدد کے ذریعہ جمہوریت کے اصولوں کو ختم کرنے کی کوشش کریں تو کبھی بھی کامیاب نہیں ہونگے - خواہ ریاست کی تقسیم کے لئے کسی طریقہ کی سیاسی غرض حاصل کرنے کے لئے یا کسی کو چیف منسٹری سے نکالنے کے لئے تشدد سے کام لینگے تو وہ مقصد حاصل نہیں ہوگا - ہم آج گاندھی جی کی صد سالہ سالگرہ منا رہے ہیں اس لئے ان کی تعلیمات کو سامنے رکھکر مسائل کو حل کرنے کی کوشش کریں تو مناسب ہوگا - [illegible]

(శ్రీ రాములు — అధ్యక్షా, ఈ రోజు గాంధిగారి శత జయంతి ఉత్సవ సందర్భంలో ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను ఈ శత జయంతి సందర్భంలో వారిని స్మరణకు తెచ్చుకొని దేశంలో ఉండే జాతిని ఉత్తేజపరచేటటువంటి పరిస్థితి ఉండేటట్లయితే నిజంగా మనం ధన్యులం గాంధీ గారిని గురించి మేము చదువుకొన్నాము, విన్నాము. యింకా అనేక గ్రంథాలు వారిని గురించి తెలుసుకొన్నాము. వారితోపాటు స్వాతంత్ర్యం సంగ్రామంలో పాల్గొనే మహద్భాగ్యం పెద్ద నాయకులకే కలిగింది వారు స్థాపించి పెట్టిన నటువంటి స్వరాజ్యాన్ని సురాజ్యం చేసుకుంటూ దేశాన్ని రామరాజ్యంగా చేసి పరిపాలించుకొనే పరిస్థితి యిప్పుడు మన నాయకుల మీద ఉన్నది. భగవంతుడు అనేవాడు ఒకడు ఉన్నాడు వాడి యొక్క పద్ధతులలోనే ఆయన పుట్టాడు అని అనుకొనేటప్పుడు మనమందరము కలిసి సహజీవనం చేయగలము అంతేగాని భగవంతుని పేరుతో మనం ఒకరిని ఒకరు చంపుకుంటూ సమాజంలో భయంకర పరిస్థితిని వారికి అనుగుణ్యంగా త్రిప్పుకొని పరిహాసానాలను పొందేటటువంటిది కాకుండా భగవంతుడు అనేవాడు అందరిని కలిపే దానికి పుట్టాడు అనియున్నప్పుడు రాజకీయాలలో ప్రవేశించిన వ్యక్తి అయినా గాని సేవ చేయాలి స్వార్థం కోసం రాజకీయాలలో ప్రవేశించి, గాంధిగారు జాతిని ఉత్తేజపరచి మనకు తెచ్చిపెట్టిన స్వరాజ్యాన్ని కల్మషం చేయకుండా పరిపాలించి [illegible]

ఆత్మశుద్ధిగా ఈ సెంటినరీ సందర్భంలో ఆలోచించుకొని వారికి జోహారు లర్పిస్తే తప్పకుండా దేశం గాని మన సమాజం గాని ఉజ్జీవపడుతుందని, మనం అ దరం అట్లా చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను

श्री गड्डन्ना (मदहोल) —अध्यक्ष महोदय। यह साल हमारे लिए बहुत ही आनन्द मनाने का है। हम इस साल गान्धीजी के जनम का सौ साला उत्सव मनारहे हैं। हमें उनको याद करना है और उनके बताए हुए उसूलो पर चलना है। हम उन के विचारो और सिद्धान्तो को मानते हैं लेकिन मुझ अफसोस के साथ कहना पडता है कि हम उनके बताए हुए रास्ते पर नही चलते। दुनया मे कई लोग पैदा होते है। और मरते हैं लेकिन हम कुछ व्यक्तियो को क्यो याद रखते है। गाधीजी में कई अच्छाइया थी, उन्होने कई अच्छ काम किए और सेवा करते हुए भी वे महान् व्यक्ति थे। उनकी सेवाओ को हम नही भुला सकते। वे निष्काम कर्मयोगी थें, अच्छे विचार रखते थ। कौमल हृदयवान थ। हमेशा गरीबी और हरिजनो की माला जपते रहते थें, उन्हे ऊचा उठान की कोशिश करते रहते थें। यही कारण है कि आज हर एक आदमी उन का नाम लेता है। और उनका नाम लेना है फर्ज भी समझता हू। लेकिन मैं इस के साथ साथ यह भी समझता हू कि उन का नाम जिस तरह लेते है या लेन की कोशिश करते है जैसे आदमी मरते वक्त भगवान को याद करता है इस लिए खास तौर पर हम शिवाजी लोग भी महात्माजो का नाम लेते है खैर लेन दीजिए कोओी बात नही लेकिन उन्होन हम को जो सबक दिया रास्ता बताया उस पर वह खुद चलकर बताए लेकिन अफसोस है कि हम उस पर ५ फीसद या कम से कम दो फीसद भी अमल करनें की कोशिश नही करते। फिर हम किस तरह से महत्माजी का नाम लेने का अधिकार रखते हैं। मुझे इस का बहुत दुःख है। हमे चाहिए कि उन के बताए हुए रास्ते पर कुछ न कुछ चलने की कोशिश करे। उन्हों ने हम को गरीबी को मिटाने और दुखियो का दु ख दूर करने का जो खाब दिया हम उस को पूरा करने की कोशिश करें तब ही हम उनकी आत्मा को शाति पहुचा सकते हैं। हम उनके बताए हुए रास्ते पर चलकर उनकी आत्मा को शाति पहुचा सकते है। हम उस महान व्यक्ति को कभी नही भुला सकते। उन का आशिर्वाद सारे भारत देश के लिए और पृथ्वी के लिए है। इतना कहते हुए मैं अपने विचारो को समाप्त करता हू। जय हिन्द।

Mrs M. Godfrey (Nominated Anglo Indian) —Sir, I rise to support the resolution moved by the Leader of the House I must say that we Indians are proud to have a leader like Mahatma Gandhiji We must realise that he was not a spiritual incarnation, but yet he lived like a spiritual being And we Indians should be proud to walk in his foot-steps I do not think we can carry the name of 'Indian' if we do not practise his teachings , he led us to freedom and made this a great nation We are proud, no doubt that Gandhiji is the father of our nation But do we realise the struggle, the torture and torment that went into this struggle for freedom We all respect Gandhiji I think if we can just follow in his foot-steps we will be doing more service to him than we have done to any one else Gandhiji wanted us to live as one united family But, in this centenary year, when we are celebrating his hundredth birthday, India is torn by civil strife, one fighting against the other, a family fighting against itself I would request all those who are followers of Mahatmaji should take up his slogan and really fight for the unity and practise love for all that he preached

(శ్రీ ఎన్ రామవరెడ్డి (నక్రెకల్) -అధ్యక్షా, గాంధి జయంతి సందర్భంతో గాంధిగారి సిద్ధాంతాలతో మేము ఏకీభవించకున్నా వారిని ఒక చారిత్రక పురుషుడుగా జాతీయోద్యమ నాయకుడుగా గౌరవిస్తామని మనవి చేస్తున్నాను.

చిత్తం శివుని మీద మనస్సు చెప్పుల మీద వున్నట్లు వున్నది వారిని స్మరించుకోవడం అట్లా కాకుండా గాంధిగారు ఏమి చెప్పినాడు అని అస్తమాం ఉపన్యాసం యిచ్చేదానికన్న కనీసం వారు చెప్పినది ఒకటో రెండో ఆచరించి చూపడం అనేది చేస్తే ఏంతో కొంత ఉపయోగపడేది గాని అట్లాంటిదేమీ లేక పోగా ఎవరికి వారే అన్నట్లుగా యున్నది ఒక కథ జ్ఞాపకం వస్తున్నది

ఒక పండితుడు తన శిష్యునితీసుకుని ఒక పల్లికి వెళ్లాడట అక్కడ వారిద్దరికి భోజనంపెట్టి చెరొక పావలా సంభావన యిచ్చారట దానికి పండితునికి కోపంవచ్చింది కోపంవచ్చి అన్నాడట—'ఆత్మస్తుతి పరనింద, ద్రవ్యాపేక్ష లేని నాకూ పావలాయే, ఆ వెధవకి పావలాయేనా!' అని అట్లా వున్నది ఆవద్ధితిలోనే మన వ్యవహారం వున్నది అట్లా కాకుండా, గాంధీ గారు చేసిన బోధల్లో కొంతభాగమైనా ఆచరించి చూపిస్తే న్యాయం జరుగుతుంది అలాంటి ఎనుతైనా చేయమని మిత్రులకు మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ —గౌరవ సభ్యులారా, మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా గాంధీశతజయంతి ఉత్సవాలు జరుపుకునే ఈ సందర్భంలో —ఆఖరులోజున —మహాత్ముని స్మరించుకుంటూ, వారికి శ్రద్ధా జలి ఘటించడం, వారిపట్ల మనకున్న భక్తి గౌరవాలను ప్రకటించు కోవడమే గాక మన ధర్మం కూడా మనం నిర్వర్తించిన వారమవుతున్నామని నేను అనుకుంటున్నాను చాలా మంది గౌరవసభ్యులు, వారిఉపన్యాసాలలో, గాంధీజీయొక్క జీవిత విశేషాలను గురించి, వారి ఆశయాలను గురించి చాలా సుదీర్ఘంగా చెప్పారు కాని యీ నాడు దేశంలో జరుగుతున్నటువంటి హత్యాకాండగాని, ఇతర దుస్సంఘటనలు గాని చూస్తుంటే — వాటిలోటివారికి 'యీ జాతికి యీ దేశానికి ఒక భవిష్యత్తు వుందా?' అని నిస్పృహ నిరాశ కలుగుతూ వుంటుంది Recent trends in the public life of our country have been very disquieting, disturbing and highly distressing People who ought to show the way and set an example to younger generation are themselves responsible for disunity and disorder in the country I would only appeal to every body to rise from the mire of private interests to the contemplation of virtue and put all our shoulders for the removal of all the evils which is sticking on to our society Let us strive and sacrifice, if necessary, for the fullfilment of all the great ideals for which Gandhiji dedicated his life, for it is the only way of perpetuating his memory and bringing solace and peace to his soul. Natural justice, truth and non-violence are the basic foundations of international peace and harmony With the discovery of nuclear weapons, it looks as though humanity is on the verge of a catastrophe There can be no stable peace in the world unless mankind accepts these cardinal principles upon which alone civilization can rest and for which Gandhi dedicated his life and practised by precept నేను ఎక్కువఉపన్యసించాను గాంధీజీలోపుండే విశిష్టత,విశేషం ప్రత్యేకంగా చెప్ప వలసిన ఆవసరంలేదు ఆయన పొరపాట్లు చేశాడు చేసిన పొరపాట్లను ఆయన ఒప్పుకుంటూ వచ్చాడు. 'I have committed Himalayan blunders అన్నాడు,

కాని మనం పొరపాట్లు చేసినప్పుడు—పొరపాటు అని ఒప్పుకోకుండా, గొప్ప ఎనంగా సమర్థించుకుంటాము, అదే మనలోవున్న వీక్‌నెస్ చాలా మంచి ఉప న్యాసాలు చేశారు చాలా చక్కని ఉపన్యాసాలు చేశారు మంచి భాషలో ఉపన్యాసాలు చేశారు వారినందరినీ కూడా నేను హృదయపూర్వకంగా అభి నందిస్తున్నాను, కాని, అంతంచే—యీ జీవితములో గాంధీజీయొక్క సిద్ధాం తాలను కొంచెమైనా మీరుఆచరించి, ఈదేశాన్ని పుద్ధరించడానికి మీరంతరూ కృషి చేయవలసిందని మనవి చేసుకుంటూ—వారి గౌరవార్థం రెండు నిమిషాల సేపు మీరందరూ నిలబడి యీ తీర్మానాన్ని ఆమోదించవలసినదిగా కోరు తున్నాను.

Mr Speaker,—The question is.'

"మహాత్ముడు, శాంతిదూత, భారతీయ స్వాతంత్ర్య సమరనేత, కర్మ వీరుడు, రాజనీతి మర్మజ్ఞుడు, త్రికరణ సాధకుడు, మనోబలశాలి పూర్ణ పురు షుడు అయిన

జాతి పిత పూజ్య బాపూజీకి

శతశ్రయంత్యుత్సవ శుభ సమయంలో ఆంధ్రప్రదేశ్ విధానసభ నమ్రత భావంతో జోహారులర్పిస్తున్నది

తమ, ప్రేమ, ఇంద్రియనిగ్రహ అనేసాధనాలలో శత్రువులను మిత్రులుగా దుండగులను సజ్జనులుగా, అజ్ఞానులను విజ్ఞులుగా, మట్టిముద్దలను మహాపీరులుమార్చి, ఏకత్వసాధనకు అనేకత్వాన్ని రూపుమాపడం కాక అనేకత్వంలోనే ఏకత్వాన్ని నిహితపరచి చూపిన బుద్ధభగవానుడు, క్రీస్తు మున్నగువారి పరంపరకు చెందిన మహాత్ముడు శ్రీ బాపూజీ.

అధికారాన్ని తృణీకరించి, సర్వదా దరిద్రనారాయణులమధ్య చరించుచు నవఖాలీ మొదలగు కల్లోలిత ప్రాంతాలలో పాదయాత్రల ద్వారా పర్యటించి, వికలమనస్కులైన జనానీకానికి మనశ్శాంతి, సాంత్వన కలిగించి, యుగయుగాల భారతీయ సంస్కృతికి ప్రతిరూపమై ప్రపంచానికి లోసినప్పులలో విశ్వమానవ ప్రేమను వెదజల్లిన శాంతిదూత శ్రీ బాపూజీ

